అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :56 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 19 -అక్టోబర్- 2025

## బెంగళూరు రోడ్లపై కిరణ్ మజుందార్ షా పోస్టు.. స్పందించిన డీకే శివకుమార్



- ★మజుందార్ షా రహదారులను అభివృద్ధి చేయాలనుకుంటే సహకరిస్తామన్న డీకే
- ★ఆమె అడిగితే గుంతలు పూడ్చేందుకు నిధులు కేటాయిస్తామని వ్యాఖ్య
- ★బెంగళూరు నగర అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిందని వెల్లడి

## డోస్ పెంచిన ట్రంప్.. 9వ యుద్ధాన్ని ఆపడానికి రెడీ..

- ❖పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల మధ్య యుద్ధం ఆపటం తనకు చాలా సులువైన పని అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు.
- ❖ఇప్పటి వరకు తాను 8 దేశాల మధ్య యుద్ధం ఆపానని, ఆ రెండు దేశాల మధ్య యుద్ధం తొమ్మిదవది అవుతుందని వెల్లడించారు.



ఢిల్లి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డోస్ పెంచారు. దేశాల మధ్య యుద్ధాలు ఆపటంలో తనకు తానే సాటి అని నొక్కి వక్కాణిస్తున్నారు. యుద్ధాలు ఆపటం అంటే తనకు మహా ఇష్టం అని అంటున్నారు. పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్ దేశాల మధ్య యుద్ధం ఆపటం తనకు చాలా సులభమని చెబుతున్నారు. శుక్రవారం వైట్ హౌస్‌లో జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ.. 'నేను ఇప్పటి వరకు ఎనిమిది యుద్ధాలను ఆపాను. మిగతా..2లో

## సరైన సమయంలో జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తాం

- ❖ లద్దాఖ్ ప్రజల డిమాండ్లకు మంచి పరిష్కారం కూడా లభిస్తుంది
- ❖ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి
- ❖ "ఆర్టికల్? 370 రద్దు తరువాత, ఉగ్రవాద ప్రభావిత జమ్మూకశ్మీర్ మంచి మలుపు తీసుకుంది.



ఢిల్లి : జమ్మూకశ్మీర్‌కు తగిన సమయంలో రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. లద్ధాఖ్? కేంద్రపాలిత ప్రాంత ప్రజలు లేవనెత్తిన డిమాండ్లకు మంచి పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. పట్నాలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడిన అమిత్? షా, జమ్మూకశ్మీర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. "ఆర్టికల్? 370 రద్దు తరువాత, ఉగ్రవాద ప్రభావిత జమ్మూకశ్మీర్ మంచి మలుపు తీసుకుంది. గత తొమ్మిది నెలల్లో ఒక్క స్థానిక వ్యక్తి కూడా ఉగ్రవాద గ్రూప్?లో చేరలేదు. 1990ల నుంచి వేర్పాటువాదం చెలరేగుతూ ఉన్న జమ్మూకశ్మీర్?లో చూసిన గుణాత్మక మార్పు ఇది.

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్త టీచర్స్ ఫెడరేషన్ ఏర్పాటు..



- ●టీచర్ల కోసం కవిత కొత్త సంఘం
- ●ఉపాధ్యాయులకు తక్షణమే పీఆర్సీ అమలు చేయాలన్న కవిత
- ●రిటైర్డ్ ఉద్యోగులకు ప్రయోజనాలకు ప్రయోజనాలు అందకపోవడంపై ఆగ్రహం

## సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు..

### అధికారులకు సీఎం వంత్ హెచ్చరిక

- ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అలసత్వాన్ని సహించేది లేదన్నారు.
- ఎవరికివారు సొంత నిర్ణయాలు తీసుకొని ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని,
- ప్రభుత్వం తరపున తీసుకోవాల్సిన చర్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని సీఎంవో అధికారులను ఆదేశించారు.
- ఏయే పథకాల్లో రాష్ట్ర వాటా చెల్లిస్తే, కేంద్రం నుంచి నిధులు రావాల్సి ఉందో, వాటికి ముందుగా ప్రాధాన్యమివ్వాలని సూచించారు.



హైదరాబాద్: : ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను అమలు చేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని విభాగాల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగ అధిపతులను హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తయినప్పటికీ కొందరు మిగతా..2లో

## కష్టాల్లో పద్మశ్రీ మొగులయ్య.. ఆదుకుంటానన్న కేటీఆర్



- ★బీఆర్ఎస్ నేత కేటీఆర్‌ను కలిసిన పద్మశ్రీ దర్శనం మొగులయ్య
- ★కంటి చూపు సమస్య.. వైద్యానికి కేటీఆర్ పూర్తి భరోసా
- ★హయత్‌నగర్ ఇంటి స్థలం వివాదంపై రంగారెడ్డి కలెక్టర్‌కు ఫోన్

## పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉంది

లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను సందర్శించిన కేంద్రమంత్రి

ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనన్న రాజ్‌నాథ్ సింగ్

భారత్ క్షిపణి సామర్థ్యాల నుంచి పాక్ తప్పించుకోలేదని వ్యాఖ్య

పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ క్షిపణి పరిధిలోనే ఉందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ట్రైలర్ మాత్రమేనని ఆయన హెచ్చరించారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. అక్కడ తొలి విడత బ్రహ్మోస్ క్షిపణులు ఉత్పత్తి పూర్తయింది. వాటిని కేంద్ర ప్రభుత్వం సైన్యానికి అప్పగించింది. ఉత్తర ప్రదేశ్ రక్షణ పరిశ్రమ కారిడార్‌కు ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని రాజ్‌నాథ్ అన్నారు. మిగతా..2లో




## అమర్నాథ్ గారూ... ఆవేశం వద్దు, గుడ్డే ముద్దు

మంత్రి లోకేశ్ పై అమర్‌నాథ్ వ్యాఖ్యలకు టీడీపీ గట్టి కౌంటర్

ప్రతిదీ జగన్ పెట్టిన గుడ్డే అంటే పగిలిపోతుందని గోరంట్ల హెచ్చరిక

తాను మాట్లాడితే లోకేశ్ ఉరేసుకుంటారని అమర్‌నాథ్ సంచలన వ్యాఖ్యలు

గూగుల్ డేటా సెంటర్‌పై ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మాటల యుద్ధం మరింత ముదురుతోంది. వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ను ఉద్దేశించి చేసిన తీవ్ర వ్యాఖ్యలపై టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఘాటుగా స్పందించారు. "పదే పదే జగన్ పెట్టిన గుడ్డే అంటే గుడ్డు పగిలిపోతుంది" అంటూ అమర్‌నాథ్‌కు ఆయన గట్టి హెచ్చరిక జారీ చేశారు. లోకేశ్ గారు చెప్పినట్టు... మీకు, జగన్‌కు సబ్జెక్ట్ తెలియదు, మిగతా..2లో



## ప్రజల కోసమే రూ. 8 వేల కోట్ల నష్టం భరిస్తున్నాం



- ●రెండేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి నీరు అందిస్తామన్న నారాయణ
- ●సూపర్ జీఎస్టీ వల్ల రాష్ట్రానికి రూ. 8 వేల కోట్ల నష్టం వస్తోందన్న వెల్లడి
- ●గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో అభివృద్ధి ఆగిపోయిందని విమర్శ

అమరావతి : రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో రాబోయే రెండేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీటిని అందిస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక ప్రకటన చేశారు. పట్టణ ప్రాంతాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీలు, రహదారుల నిర్మాణానికి తమ కూటమి ప్రభుత్వం మిగతా..2లో

## తల్లిదండ్రులను పట్టించుకోకపోతే ఉద్యోగుల వేతనంలో కోత విధించి, వారి ఖాతాలో వేస్తాం: రేవంత్ రెడ్డి హెచ్చరిక

శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్య

తల్లిదండ్రులను పట్టించుకోకపోతే 15 శాతం వరకు కోత విధిస్తామని వెల్లడి

తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత అన్న ముఖ్యమంత్రి




తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగుల వేతనంలో 10 నుంచి 15 శాతం కోత విధించి ఆ మొత్తాన్ని వారి తల్లిదండ్రుల ఖాతా జమ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత అని అన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉంటారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే, ఉద్యోగుల జీతం వారి ఖాతాలో జమ అయిన వెంటనే, కొంత మొత్తాన్ని వారి తల్లిదండ్రుల ఖాతాలో వేసేలా చట్టం తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. శ్రీకాంతాచారి, వేణుగోపాల్ రెడ్డి, ఈషాన్ రెడ్డి, యాదయ్య లాంటి యువ విద్యార్థులు తమ ప్రాణాలను అర్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. వేలాదిమంది విద్యార్థులు విశ్వవిద్యాలయాల్లో ఉంటూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని చెప్పారు. కానీ నాటి రాజకీయ పార్టీల నాయకులు నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదాన్ని, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకుని పదేళ్లు రాష్ట్రంలో మిగతా..2లో

## ఆస్ట్రేలియా పర్యటనకు మంత్రి లోకేష్..



- ●ఆస్ట్రేలియాలో మంత్రి లోకేశ్ పర్యటించనున్నారు.
- ●ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాలని
- ●లోకేశ్‌కు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ప్రత్యేక ఆహ్వాన లేఖను పంపిన విషయం తెలిసిందే.

విజేత

ఆదివారం- 19 -అక్టోబర్- 2025

## మొదటి పేజి తరువాయి

## తల్లిదండ్రులను పట్టించుకోకపోతే ఉద్యోగుల వేతనంలో కోత విధించి, వారి ఖాతాలో వేస్తాం: రేవంత్ రెడ్డి హెచ్చరిక

అధికారాన్ని చెలాయించారని అన్నారు. నిరుద్యోగ సమస్యను పట్టించుకోలేదని ఆరోపించారు. గత పాలనలో వారి కుటుంబ సభ్యులు, బంధు వర్గాన్ని శ్రీమంతులుగా చేయడం కోసమే పదేళ్లు పరిపాలన సాగిందని అన్నారు. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం కూలేశ్వరం అయి ఉండేది కాదని అన్నారు. లక్ష కోట్ల రూపాయలతో కట్టిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరగలేదని అన్నారు. తన ఫామ్ హౌస్‌లో ఎకరా పంటపై రూ. 1 కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన చెప్పారని అన్నారు. ఎకరాకు కోటి ఆదాయం వచ్చే విద్యను, యువత, ప్రజలకు ఎందుకు నేర్పించలేదని ప్రశ్నించారు.

## ఆస్ట్రేలియా పర్యటనకు మంత్రి లోకేష్..

అమరావతి, అక్టోబర్ 18: ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఈనెల 19 నుంచి 24 వరకు ఆరు రోజులపాటు ఆస్ట్రేలియాలో లోకేష్ పర్యటిస్తారు. ఈ మేరకు మంత్రి ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం చేయనున్నారు మంత్రి. సీఐఐ పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్ షోలకు మంత్రి లోకేష్ హాజరుకానున్నారు. కాగా.. ఏపీకి భారీ పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా మంత్రి లోకేష్ ఇప్పటికే వివిధ దేశాల్లో పర్యటించిన విషయం తెలిసిందే. ఆయా పర్యటనలు విజయవంతమై అనేక కీలక పెట్టుబడులను రాష్ట్రానికి తీసువచ్చారు. తాజాగా ఇప్పుడు ఆస్ట్రేలియాలో మంత్రి లోకేష్ పర్యటించనున్నారు. రేపటి (ఆదివారం) నుంచే ఈ పర్యటన కొనసాగనుంది. ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాలని లోకేష్‌కు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ప్రత్యేక ఆహ్వాన లేఖను పంపిన విషయం తెలిసిందే. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో మంత్రి లోకేష్ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం ఈ మేరకు ఎస్‌వీపీలో భాగస్వామ్యం కావాలని ఆహ్వాన లేఖలో పేర్కొంది. ఈ క్రమంలో రేపటి నుంచి ఈనెల 24 వరకు ఆ దేశానికి వెళ్లి మంత్రి లోకేష్ పర్యటించనున్నారు. మరోవైపు విశాఖ వేదికగా వచ్చే నెల (నవంబర్) 14, 15 తేదీల్లో సీఐఐ సదస్సు జరుగనుంది. ఈ సదస్సులో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సిడ్నీ, మెల్‌బోర్న్‌లలో మంత్రి లోకేష్ రోడ్ షోలను నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

## ప్రజల కోసమే రూ. 8 వేల కోట్ల నష్టం భరిస్తున్నాం

అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. న్యూ ఆర్టీసీ కాలనీలో స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావుతో కలిసి మంత్రి నారాయణ 'స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర వాటాను చెల్లించకపోవడం వల్లే అనేక అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయాయని ఆయన విమర్శించారు. స్వచ్ఛ ఆంధ్ర సాధన కోసం ప్రతి నెలా ఒక ప్రత్యేక థీమ్‌తో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గాలి కాలుష్యం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా 70 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాయు కాలుష్యం వల్ల ప్రజలు శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని, దీనిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా రవాణాను ప్రోత్సహించడం, మొక్కలు నాటడం, సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. 'సూపర్ జీఎస్టీ' విధానంలో భాగంగా, సోలార్ విద్యుత్‌పై జీఎస్టీని భారీగా తగ్గించామని మంత్రి వివరించారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ఖజానాకు ఏటా రూ. 8 వేల కోట్ల నష్టం వాటిల్లుతున్నా, కేవలం ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే ఈ భారాన్ని మోస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్' అవగాహన ర్యాలీని కూడా ఆయన ప్రారంభించారు.

## బెంగళూరు రోడ్లపై కిరణ్ మజుందార్ షా పోస్టు..
## స్పందించిన డీకే శివకుమార్

బెంగళూరు నగర రోడ్లపై ఇటీవల వ్యాఖ్యలు చేసిన బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షాకు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కౌంటర్ ఇచ్చారు. మజుందార్ షా రహదారులను అభివృద్ధి చేయాలనుకుంటే తాము సహకరిస్తామని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఆమె వచ్చి అడిగితే రహదారుల మీద ఉన్న గుంతలను పూడ్చేందుకు నిధులు కూడా కేటాయిస్తామని చెప్పారు. బెంగళూరు నగర అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిందని వెల్లడించారు. గత కొంతకాలంగా బెంగళూరు రహదారుల పరిస్థితిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఇటీవల బయోకాన్ పార్కుకు వచ్చిన ఒక విదేశీ విజిటర్ బెంగళూరు నగరంలోని రోడ్లపై చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బందిపడ్డానని మజుందార్ షా అన్నారు. ఈ పోస్టు సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. బెంగళూరు రోడ్లపై బ్లాక్‌బక్ కంపెనీ సీఈవో రాజేశ్ యాబాజీ కూడా గతంలో ఒక పోస్టు పెట్టారు. పారిశ్రామికవేత్తల వరుస పోస్టుల నేపథ్యంలో కాంగ్రెస్ నేత స్పందించారు.

## డోస్ పెంచిన ట్రంప్.. 9వ యుద్ధాన్ని ఆపడానికి రెడీ..

పాకిస్తాన్ - అఫ్ఘనిస్తాన్ దేశాల మధ్య యుద్ధాన్ని ఆపాలని నేను అనుకుంటే అది నాకు చాలా సులభం. ఓ వైపు నాకు దేశాన్ని నడపాల్సిన బాధ్యత ఉంది. కానీ, నాకు యుద్ధాలు ఆపటం అంటే భలే ఇష్టం. రువాండా, కాంగో యుద్ధం కావచ్చు.. ఇండియా, పాకిస్తాన్ యుద్ధం కావచ్చు. నేను యుద్ధాన్ని ఆపిన ప్రతీ సారి 'మీరు ఇంకో యుద్ధాన్ని ఆపారంటే నోబెల్ బహుమతి వస్తుంది' అని అంటూ ఉన్నారు. కానీ, నాకు మాత్రం నోబెల్ రావటం లేదు. నేను మనుషుల ప్రాణాలు కాపాడటం కోసం యుద్ధాలు ఆపుతున్నాను. పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్ యుద్ధం మాత్రం తొమ్మిదవది అవుతుంది. యుద్ధం ఆపిన అధ్యక్షుడు ఇప్పటి వరకు ఎవ్వరూ లేరు. జార్జ్ బుష్ ఓ యుద్ధం చేశారు. కానీ, నేను మిలియన్ల మంది జనాల ప్రాణాలు కాపాడాను' అని అన్నారు. ఇండియా, పాకిస్తాన్ యుద్ధం గురించి కేవలం వైట్‌హౌస్‌లో మాత్రమే కాదు.. ఎక్కడికెళ్లినా తప్పకుండా చెబుతున్నారు. ఇండియా మాత్రం ట్రంప్ వ్యాఖ్యల్ని మొదటి నుంచి ఖండిస్తూనే వస్తోంది. ట్రంప్ కారణంగా యుద్ధం ఆపలేదని చెబుతోంది.

## పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉంది

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ వద్ద ఉన్న అత్యాధునిక క్షిపణి సామర్థ్యాల నుంచి పాకిస్థాన్ తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ దుస్సాహసానికి ఒడిగడితే ఊహించని రీతిలో ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు.

## అమర్నాథ్ గారూ... ఆవేశం వద్దు, గుడ్డే ముద్దు

అసలు విషయం తెలియకుండా ఆవేశపడొద్దు... గుడ్డే ముద్దు అని హితవు పలికారు.

### అసలేం జరిగిందంటే...

అంతకుముందు, ఏపీకి గూగుల్ రాక నేపథ్యంలో... టీడీపీ, వైసీపీ మధ్య మాటల యుద్ధం మొదలైంది. శుక్రవారం మీడియాతో మాట్లాడిన గుడివాడ అమర్‌నాథ్, మంత్రి లోకేశ్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "లోకేశ్ నన్ను గుడ్డు అంటే, నేను పప్పు అంటాను. దీనివల్ల ప్రజలకు ప్రయోజనం ఏంటి?" అని ప్రశ్నించారు. తాను వెటకారంగా మాట్లాడటం మొదలుపెడితే లోకేశ్ ఉరేసుకోవాల్సి వస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. లోకేశ్ ను "ట్రోలింగ్‌లో జాతిపిత" అని అభివర్ణించిన అమర్‌నాథ్, ఆయనకు వర్ధంతికి, జయంతికి కూడా తేడా తెలియదని ఎద్దేవా చేశారు.

### గూగుల్ డేటా సెంటర్‌పై ప్రశ్నల వర్షం

విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో 1.8 లక్షల ఉద్యోగాలు వస్తాయంటూ కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని అమర్‌నాథ్ తప్పుపట్టారు. ఈ విషయాన్ని గూగుల్ సంస్థతోనే చెప్పించాలని, లేదంటే అధికారికంగా ఒక ప్రెస్ నోట్ విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ అది నిజమని తేలితే తామే ప్రభుత్వానికి సన్మానం చేస్తామని అన్నారు. కొన్ని పత్రికల కథనాల ప్రకారం డేటా సెంటర్ వల్ల కేవలం 200 మందికే ఉద్యోగాలు వస్తాయని, దీనికి అవసరమైన నీరు, విద్యుత్, పర్యావరణ అనుమతులపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. తాను కష్టపడి, జగన్ ఆశీస్సులతో ఈ స్థాయికి వచ్చానని, డబ్బులు కట్టి చదువుకోలేదని అమర్‌నాథ్ వ్యాఖ్యానించారు.

## పవన్ కల్యాణ్ కృషితో గడువు పొడిగించిన కేంద్ర ప్రభుత్వం

రాష్ట్రవ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ పనులు వేగం పుంజుకున్నాయి. "ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు.. ప్రతి గ్రామానికి రక్షిత నీటి భద్రత" లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకువెళ్తోంది. ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో జల్ జీవన్ పనులు వేగవంతానికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నాయి. ప్రతి గ్రామీణ కుటుంబానికీ కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించడం ద్వారా ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించే విధంగా ప్రణాళికలు అమలు చేస్తున్నారు.

నకిలీ లిక్కర్ కేసులో పెను సంచలనం.. జోగి రమేశ్, ఏ1 జనార్దన్ రావు ఫొటోలు వైరల్

సిబ్బంది సామర్థ్యాల పెంపు

నీటి నాణ్యత.. శుద్ధి.. సరఫరాలకు ప్రాధాన్యత ఇస్తూ మునుపెన్నడూ లేని విధంగా క్షేత్ర స్థాయిలో చిన్న ఉద్యోగి నుంచి రాష్ట్ర స్థాయిలోని ఉన్నత స్థాయి ఇంజినీర్ వరకు... గ్రామీణ రక్షిత తాగునీటి సరఫరా విభాగం సిబ్బందిలో అంతర్గత సామర్థ్యాలు పెంచేలా శిక్షణ ఇస్తున్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను దెబ్బ తీస్తే... పవన్ కల్యాణ్ కృషి, ప్రణాళికు జల్ జీవన్ మిషన్ కు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది. గత ప్రభుత్వ ధోరణితో కారణంగా నిధులు మురిగిపోయే పరిస్థితి తలెత్తగా.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభ్యర్థనలతో కేంద్రం జల్ జీవన్ మిషన్ పథకం

# తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్త టీచర్స్ ఫెడరేషన్ ఏర్పాటు..

## మొదటి పేజి తరువాయి



హైదరాబాద్: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏల చెల్లింపు నుంచి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ వరకు పలు కీలక డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్తగా ఆవిర్భవించిన 'తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్ ప్రారంభోత్సవం ఈ వ్యాఖ్యలకు వేదికైంది. శనివారం బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో పలువురు ఉపాధ్యాయులతో కలిసి కవిత ఈ కొత్త ఫెడరేషన్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు తక్షణమే పీఆర్సీని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీచర్లకు ఇప్పటికీ హెల్త్ కార్డులు ఇవ్వకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లుగా రిటైర్డ్ ఉద్యోగులకు ప్రయోజనాలు అందకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు రెండు నెలలుగా జీతాలు నిలిచిపోయాయని, దీపావళి లోపు వాటిని చెల్లించాలని కవిత ప్రభుత్వాన్ని కోరారు. సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని పాటిస్తూ, కేజీబీవీ టీచర్ల జీతాలను పెంచాలని సూచించారు. అదేవిధంగా, గురుకుల టీచర్లపై హాస్టల్ డ్యూటీల భారం వేయకుండా, ప్రత్యేకంగా వార్డెన్లు, కేర్‌టేకర్లను నియమించాలని అన్నారు. న్యూ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని తిరిగి తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు. ఒలింపిక్ పతకాల గురించి మాట్లాడే ముందు, పాఠశాలల్లో కనీసం పీఈటీ టీచర్లు లేరన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని కవిత చురక అంటించారు. పీఈటీలు లేకుండా క్రీడల్లో పతకాలు ఎలా సాధ్యమని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీచర్లు కీలక పాత్ర పోషించారని, కోటి బతుకమ్మ జాతరను విజయవంతం చేశారని గుర్తుచేశారు. తెలంగాణ భావజాల వ్యాప్తిలో ప్రొఫెసర్ జయశంకర్ అందరికీ గురువని, ఆయనే తనకు అత్యంత ఇష్టమైన ఉపాధ్యాయుడని పేర్కొన్నారు. పాత సంఘాలతో కలిసి టీజేటీఎఫ్ ఉపాధ్యాయుల హక్కుల కోసం పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు.

# సరైన సమయంలో జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తాం

## మొదటి పేజి తరువాయి

గతంలో పాకిస్థాన్? మన సరిహద్దుల్లోకి వారి ఉగ్రవాదులను పంపాల్సిన అవసరం లేదని భావించేది. పాక్ మన పిల్లల చేతుల్లో ఆయుధాలు ఉంచి, మనకే వ్యతిరేకంగా పనిచేసేలా చేసేది. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. జమ్మూకశ్మీర్ ప్రజలు తాము భారతదేశం మొత్తానికి చెందిన వారమని, దేశం మొత్తం తమదని భావిస్తున్నారు. ఇప్పుడు జమ్మూకశ్మీర్‌లో ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడింది. ఇప్పటికే పంచాయితీ, మున్సిపల్, శాసనసభ ఎన్నికలు కూడా జరిగాయి. రాజ్యసభ ఎన్నికలు కూడా కొంతకాలం తరువాత జరుగుతాయి."

**- అమిత్ షా, కేంద్ర హోంశాఖ మంత్రి**

ప్రమాణ స్వీకారం చేసి ఏడాది గడిచినా రాష్ట్ర హోదా పునరుద్ధరించకపోవడంపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై కూడా అమిత్ షా స్పందించారు. "అతను (ఒమర్? అబ్దుల్లా) రాజకీయపరమైన ఒత్తిడి వల్ల అలా చెబుతుండవచ్చు. కానీ జమ్మూకశ్మీర్?కు రాష్ట్ర హోదా తగిన సమయంలో పునరుద్ధరించబడుతుంది. అది కూడా అతనితో చర్చల తర్వాతనే జరుగుతుంది" అని అమిత్ షా స్పష్టం చేశారు.

### కాస్త ఓపికగా ఉండండి!

మరోవైపు లద్దాక్‌లో ఇటీవల జరిగిన ఆందోళనల గురించి అమిత్? షా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం "లేహ్, కార్గిల్? కమిటీలతో చర్చలు" జరుపుతోందని అన్నారు. "ప్రజలు కాస్త ఓపికగా ఉండాలని మేము కోరుతున్నాం. వారి న్యాయమైన డిమాండ్లు అన్నింటికీ మంచి పరిష్కారం లభిస్తుంది" అని పేర్కొన్నారు. లద్దాక్? రాజకీయ, పౌర సమాజాలకు ప్రాతినిధ్యం వహించే లేహ్? అపెక్స్ బాడీ, కార్గిల్? డెమొక్రటిక్? అలయన్స్? సంయుక్త నాయకత్వాన్ని ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

### వాంగ్? చుక్ పరిస్థితి ఏమిటి?

కొందరు నిరసనకారులు లేహ్?లోని బీజేపీ కార్యాలయాన్ని తగలబెట్టడం, కొన్ని ఇతర ప్రభుత్వ భవనాలను ధ్వంసం చేయడం లాంటి పనులు చేశారు. వారిని సోనమ్? వాంగ్?చుక్ రెచ్చగొట్టారని పేర్కొంటూ పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. దీని గురించి కేంద్ర హోంమంత్రిని ప్రశ్నించగా, "ప్రజల డిమాండ్ల గురించి నేను మాట్లాడగలను. కానీ వ్యక్తి గురించి మాట్లాడలేను. వాంగ్?చుక్? కేసు ప్రస్తుతం కోర్టు ముందు ఉంది. ఆధారాల ఆధారంగా న్యాయస్థానం తగిన నిర్ణయం తీసుకుంటుంది" అని అన్నారు.

### మావోయిస్టులను అంతం చేస్తాం!

"గిరిజన ప్రాంతాలను బలవంతంగా అభివృద్ధికి దూరం చేయడం పాపం" అని అల్ట్రా-వామపక్ష భావజాలాన్ని అమిత్?షా దుయ్యబట్టారు. ప్రభుత్వం మావోయిస్టు తిరుగుబాటును కచ్చితంగా అణచివేస్తుందని స్పష్టం చేశారు. "ప్రధాని మోదీ అధికారంలో ఉన్న 11 ఏళ్లలో మేము కనీసం 600 మావోయిస్టు శిబిరాలను కూల్చేశాం. వాటి ఆర్థిక వనరులను నాశనం చేశాం. వారికి ఆయుధాలు చేరకుండా చేశాం. 2026 డిసెంబర్? 31 నాటికి మావోయిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టేస్తాం" అని అమిత్?షా పేర్కొన్నారు.



### త్వరలోనే రాష్ట్ర హోదా వస్తుందని ఆశిస్తున్నా: ఒమర్ అబ్దుల్లా

జమ్మూకశ్మీర్?కు రాష్ట్ర హోదా తప్పక వస్తుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆశాభావం వ్యక్తం చేశారు. "పార్లమెంట్?లో మూడు దశలు ఉన్నాయని చెప్పారు. డీలిమిటేషన్?, ఎన్నికలు, రాష్ట్ర హోదా. మొదటి రెండు పూర్తి అయ్యాయి. ఇక మూడోది కూడా జరుగుతుందని ఆశిస్తున్నాం. అయితే రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసం బీజేపీతో పొత్తు పెట్టుకోం. ఎందుకంటే ఇతరులు చేసిన తప్పులను నేను పునరావృతం చేయాలని అనుకోవడం లేదు" అని ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు.

# సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు..
# అధికారులకు సీఎం వంత్ హెచ్చరిక

## మొదటి పేజి తరువాయి

అధికారుల పనితీరులో మార్పు లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అలసత్వం వీడాలని అన్నారు. ఎవరికివారు సొంత నిర్ణయాలు తీసుకొని ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని, అన్ని విభాగాల సమన్వయంతో ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ముందుగా ప్రాధాన్యమివ్వాలని అన్నారు.

### రిజర్వేషన్లకు మేము అడ్డుపడ్డామా..? బీసీ రిజర్వేషన్లపై వీ.హెచ్ భావోద్వేగం



శనివారం ఉదయం సీఎం నివాసంలో సీఎంవో కార్యదర్శులు, సీఎస్ రామకృష్ణారావుతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే విషయంలో అధికారులు మరింత చురుగ్గా పని చేయాలని చెప్పారు. అన్ని విభాగాల కార్యదర్శుల నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలని సీఎస్‌ను ఆదేశించారు. ప్రభుత్వం తరపున తీసుకోవాల్సిన చర్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని సీఎంవో అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా ఫైలు ఆగిపోవడానికి, పనులు ఆగిపోవడానికి వీల్లేదని హెచ్చరించారు. కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రావాల్సిన నిధులను రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలని అన్ని శాఖల కార్యదర్శులను ఆదేశించారు. ఏయే పథకాల్లో రాష్ట్ర వాటా చెల్లిస్తే, కేంద్రం నుంచి నిధులు రావాల్సి ఉందో, వాటికి ముందుగా ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఇకపై సీఎస్‌తో పాటు సీఎంవో అధికారులు తమ పరిధిలోని విభాగాలపై ప్రతి వారం తనకు నివేదికలు అందించాలని, తానే స్వయంగా వాటిపై సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు.

### 'బీసీ రిజర్వేషన్లు అమలు కావాలంటే అదొక్కటే మార్గం'.. కవిత కీలక వ్యాఖ్యలు

ఏసీ గదుల్లో కూర్చొని పని చేయకుండా, పైరవీలతో సమయం గడుపుతున్న అధికారులను ఉద్దేశించి సీఎం రేవంత్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. గతంలో కూడా అధికారులు ఏసీ గదుల నుంచి బయటకు రావడం లేదు. ఫీల్డ్ విజిట్‌లు చేయాలని పదే పదే చెప్పినా పట్టించుకోవడం లేదు. ఇలా ఉంటే ప్రజలకు సేవ ఎలా చేస్తారు? అంటూ సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఇకపై కంఫర్ట్ జోన్లలో ఉండే అధికారులకు కాకుండా, పనితీరు ఆధారంగా పోస్టింగ్‌లు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు.

# కష్టాల్లో పద్మశ్రీ మొగులయ్య.. ఆదుకుంటానన్న కేటీఆర్

## మొదటి పేజి తరువాయి



హైదరాబాద్: పద్మశ్రీ పురస్కార గ్రహీత, ప్రముఖ కిన్నెర వాద్య కళాకారుడు దర్శనం మొగులయ్యకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. ఆరోగ్యం, ఇంటి స్థలం సమస్యలతో ఇబ్బంది పడుతున్న మొగులయ్యకు అన్ని విధాలా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈరోజు కేటీఆర్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన మొగులయ్య, తన కష్టాలను చెప్పుకున్నారు. ఈ సందర్భంగా మొగులయ్య యోగక్షేమాలను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. కొంతకాలంగా తన కంటిచూపు మందగించిందని, చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్నానని మొగులయ్య చెప్పడంతో కేటీఆర్ వెంటనే స్పందించారు. హైదరాబాద్‌లోని ప్రఖ్యాత ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్యం అందించే బాధ్యతను తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అనంతరం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం తనకు హయత్‌నగర్ మండలంలో కేటాయించిన 600 గజాల స్థలం విషయంలో కొందరు వ్యక్తులు సృష్టిస్తున్న ఇబ్బందులను మొగులయ్య కేటీఆర్‌కు వివరించారు. వారు కోర్టు కేసులతో వేధిస్తున్నారని, తాను నిర్మించుకున్న చిన్న గదిని సైతం కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తక్షణమే స్పందించిన కేటీఆర్, అక్కడికక్కడే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. మొగులయ్యకు కేటాయించిన భూమి విషయంలో న్యాయం చేయాలని, ఆయనకు, ఆయన కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలని సూచించారు. న్యాయపరమైన కేసులను ఎదుర్కొనేందుకు కూడా పార్టీ తరపున సహాయం అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఒకప్పుడు అడవుల్లో కిన్నెర వాయించుకునే తనను గుర్తించి, ప్రపంచానికి పరిచయం చేసింది నాటి ముఖ్యమంత్రి కేసీఆరే అని మొగులయ్య గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ అందించిన ప్రోత్సాహం వల్లే తనకు పద్మశ్రీ పురస్కారం దక్కిందని, ఆయన చేసిన మేలును ఎప్పటికీ మరువలేనని కృతజ్ఞతలు తెలిపారు.

# యుద్ధ పిపాసులకే నోబెల్!

వెనిజులాకు చెందిన మరియా కొరినా మచాడోకు ఈ ఏడాది నోబెల్ శాంతి పురస్కారం ఇవ్వడం ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా గ్లోబల్ సౌత్ (వర్ధమాన, పేద) దేశాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. లాటిన్ అమెరికాలో చాలామంది ఆమెను శాంతికి ప్రతీకగా కాకబీ సంఘర్షణ, అస్థిరత, సంక్లిష్టమైన గ్లోబల్ రాజకీయాలకు ప్రతినిధిగా చూస్తున్నారు. నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడటాన్ని శాంతిని నెలకొల్పడంగా నోబెల్ కమిటీ పొరబడి ఆమెకు అత్యున్నత పురస్కారాన్ని ఇచ్చింది. ఒకప్పుడు జరిగిన ఇలాంటి పొరపాట్లే గతంలో నోబెల్ శాంతి పురస్కారం ప్రతిష్టను దెబ్బతీశాయి. వెనిజులాలో జరిగిన అత్యంత హింసాత్మక నిరసనల్లో ఒకటైన గ్వారింబాతో మచాడో రాజకీయ ప్రస్థానం ముడిపడి ఉన్నది. 2017లో జరిగిన ఈ అల్లర్లలో అనేక ప్రభుత్వ భవనాలు దగ్ధమయ్యాయి. పలువురు క్యూబా వైద్యులపై దాడులు జరిగాయి. స్థానికులు ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ జీవించారు. ఒర్లాండో ఫిగ్వేరా అనే ఆఫ్రో-వెనిజులన్ యువకుడిని నిరసనకారులు అత్యంత దారుణంగా చంపారు. ఇది ప్రజాస్వామ్య పోరాటం కానే కాదు, ప్రతిఘటన పేరిట జరిగిన హింసాత్మక ఉద్యమం. దేశభక్తి పేరిట మచాడో, ఆమె అనుచరులు ఈ ఘటనను సమర్థించారు. ఇది ఆమె రాజకీయ దృక్పథానికి తార్కాణం. హింసను స్వేచ్ఛగా మలచడం మచాడో రాజకీయ తత్వానికి మూలం. చర్చలు, శాంతికి బదులుగా ఆమె హింసను ప్రోత్సహించారు. సామాజిక, జాతీయ స్వాతంత్ర్యం బలహీనపడటాన్ని మరుగునపడేసే స్వేచ్ఛ బల ప్రదర్శన ఇది. మచాడోకు నోబెల్ శాంతి పురస్కారం ఎందుకిచ్చారనేది ప్రపంచ రాజకీయాలను పరిశీలిస్తే చాలా స్పష్టంగా తెలుస్తుంది. వెనిజులాపై ట్రంప్ సర్కార్ విధించిన కఠిన ఆంక్షలను గతంలో ఆమె సమర్థించారు. ఆ ఆంక్షల మూలంగా వెనిజులాలో చాలామంది పేదలు తీవ్ర అవస్థలు పడ్డారు. దవాఖానలలో మందుల కొరత ఏర్పడింది. వలసవాదులను నిర్బంధించిన, లాటిన్ అమెరికా ప్రజల జీవితాలను దుర్భరం చేసిన వ్యక్తికి ఆమె మద్దతిచ్చారు. తద్వారా స్వేచ్ఛ పేరుతో అణచివేతను న్యాయబద్ధం చేసిన శక్తికి అండగా నిలబడ్డారు. మచాడోకు నోబెల్ కమిటీ బహుమతి ఇవ్వడమంటే.. దేశాల స్వతంత్రతను చిన్నచూపు చూడటం, బలప్రయోగంతో నియంత్రించడాన్ని శాంతి అని భావించే ఆలోచనలను అంగీకరించడమే. ఇలా చేయడం నోబెల్ కమిటీకి కొత్త కాదు. హెన్రీ కిసింజర్ మొదలుకొని బరాక్ ఒబామా వరకు యుద్ధం, ఆంక్షలు, విధ్వంసంతో సంబంధమున్న నేతలకే నోబెల్ శాంతి బహుమతి దక్కింది. వాస్తవంగా శాంతి కోసం పాటుపడిన వారికి కాకుండా శాంతి గురించి ప్రసంగాలు చేసి పురస్కారం పొందినవారి జాబితాలో ఇప్పుడు మచాడో కూడా చేరిపోయారు. శాంతి కోసం ఇతరులు నిజంగా చేసిన ప్రయత్నాల కంటే వీరి ప్రసంగాలనే శాంతికి కృషిగా చూస్తున్నారు. నోబెల్ శాంతి పురస్కారం ఇకపై శాంతి కోసం కృషిచేసిన వారిని గౌరవించేది ఎంతమాత్రం కాదు. తమ విధానాలను సమర్థించే, తమకు అనుకూలంగా వ్యవహరించే వారిని పాశ్చాత్య దేశాలు గౌరవించుకునే వేదికగా అది మారిపోయింది. శిథిలాల కింద చిక్కుకున్న పిల్లలను రక్షించిన పాలస్తీనా వైద్యులు, అమెరికాలో బహిష్కరణకు గురైన తమ పిల్లల కోసం పోరాడుతున్న వెనిజులా తల్లులు, తమ భూముల కోసం పోరాటం చేస్తున్న గిరిజన మహిళలు తదితర నిజమైన శాంతియోధులకు అన్యాయం జరిగింది. వాస్తవానికి శాంతి కోసం పోరాడుతున్నది వీరు. కానీ, నోబెల్ కమిటీ మాత్రం వీరిని విస్మరిస్తున్నది. శాంతి అనేది ఆడంబర వేదికలపై పురుడుపోసుకోదు. శాంతి అంటే సమావేశాల్లో ప్రసంగం కాదు. అన్యాయపు రాజ్య శక్తికి వ్యతిరేకంగా నిలబడే సాధారణ పౌరుల నుంచి శాంతి పుడుతుంది. పేదరికంలోకి నెట్టడాన్ని ధిక్కరించే కార్మికులు, భూకబ్జాలకు వ్యతిరేకంగా పోరాడే రైతులు, దిగ్బంధం,

# బంద్ కు సంపూర్ణ మద్దతు-శెట్టి రంగారావు





**అక్షర విజేత ఖమ్మం టౌన్ :** బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమ్మెదించాలని అఖిల పక్షాలు మరియు కుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన బంద్ లో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేసిన కాంగ్రెస్ శ్రేణులు మరియు మున్నూరు కాపు పటేల్స్. ఈ సందర్భంగా పాత బస్టాండ్ సెంటర్ లో జరిగిన అఖిల పక్షాల ఆధ్వర్యంలో జరిగిన సభలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు మాట్లాడుతూ -కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని తీర్మానం చేస్తే ఆ బిల్లును వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఈ రోజు జరిగిన బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియచేసిన వివిధ రాజకీయ పార్టీల వారికి మరియు అన్ని కుల సంఘాల వారికి ధన్యవాదాలు తెలియచేసారు.. ఈ బంద్ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు పుచ్చకాయలు వీరభద్రం, వై విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, కొత్తా సీతారాములు, రాపర్తి శరత్,సి హెచ్ విప్లవ్ కుమార్, యల్లంపల్లి వెంకట్రావు,భాగం అజిత, నాగుల్ మీరా,వంజాకు లక్ష్మీ నారాయణ, వెంకన్న బాబు, జి శ్రీదేవి, చెరుకూరి పూర్ణ ,జివివిఎల్ నరసింహారావు, సత్యాల మధు, కాసిన్ని శ్రీనివాసరావు, కోనేటి నారాయణ, మెరుగు వెంకట్, మరియు బండారు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

## టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 50 వేల మెజారిటీతో గెలవడం ఖాయమని తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. పార్టీ విజయాన్ని లక్ష్యంగా పెట్టుకొని రేపటి నుంచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్లను సంప్రదించి ఓట్లను అభ్యర్థించనున్నట్టు ఆయన వెల్లడించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వందశాతం అమలు చేస్తామని రమేష్ హామీ ఇచ్చారు. ప్రజలకు సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ బండి రమేష్ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, బీసీ బంధు పథకానికి పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం నినాదాలు చేశారు.

# దశ దిన కర్మకు హాజరై నివాళులర్పించిన పరికపల్లి శీను



**అక్షర విజేత ఖమ్మం:-** చింతకాని మండలం నాగిలిగుండ గ్రామానికి చెందిన పంది నాగేశ్వరావు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు వారి దశదిన కర్మకు హాజరై చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను. ఈ కార్యక్రమంలో భగవాన్ అర్జున్ కిరణ్ రామారావు వెంకట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బి సి రిజర్వేషన్లను అడ్డుకున్నది బీజేపీనే

## బిసి జేఏసీ తలపెట్టిన బంద్ లో పాల్గోన్న మద్ధులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధ్ బాబు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.






**అక్షర విజేత ఎదులాపురం మున్సిపాలిటీ :** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ నందు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో తెలంగాణ బంద్ నిర్వహించారు..ఈ బంద్ లో మద్ధులపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ బైరు హరినాధ్ బాబు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అనే అంశానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు.. బీసీ బిల్లును అడ్డుకునే వాళ్ళు కూడా బందులో పాల్గొంటున్నారని విమర్శించారు.. బిజెపి ఎన్ని మాటలు చెప్పినా బీసీల హృదయాల్లో చోటు సంపాదించుకోలేదన్నారు..బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన బిల్లును బిజెపి అడ్డుకుంటుందని,పార్లమెంట్ లో బిల్లు పెట్టకుండా ఆ పార్టీ జాప్యం చేస్తుందని ఆరోపించారు.. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం చట్టాన్ని చేసి కేంద్రానికి పంపితే పార్లమెంట్ లో బిల్లు చేయకుండా బిజెపి వ్యవహరించిన తీరుతో రిజర్వేషన్ల అమలులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు..కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమే రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకుంటుందని అన్నారు.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వానికి,పార్టీకి చిత్తశుద్ధి ఉందన్నారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు తమ్మినేని. నవీన్, అంబటి. సుబ్బా రావు, కందుకూరు వెంకట నారాయణ, బానోత్ కిషోర్,అశోక్ నాయక్,రంజిత్ నాయక్, మారెమ్మ తల్లి గుడి చైర్మన్ వీర రెడ్డి,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు,మద్ధులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,స్థానిక మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలి



**అక్షర విజేత కృష్ణ :** బీసీలకు స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్ల కోసం నెల 18న తలపెట్టిన రాష్ట్ర బందు విజయవంతం జరిగింది అని అఖిలపక్ష నాయకుల బంధు సంపూర్ణంగా విజయవంతమైంది అని బీసీలకు ఎవరు ఇచ్చే భిక్షం కాదు రాజ్యాంగంలో కల్పించిన హక్కులో భాగంగా జనాభా దామాషా ప్రకారం. 42 రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 9 షెడ్యూల్లో చేర్చాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బీసీలకు రిజర్వేషన్లు అమలయ్య వరకు అఖిలపక్ష నాయకులతో కలిసి ఉద్యమిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమం లో అఖిలపాక్షం నాయకులు పాల్గొన్నారు

# రోగుల పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలి






## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించిన 2025 సంవత్సరపు వైట్ కోట్ సెర్మనిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:-** వైద్య వృత్తి పవిత్రమైనదని, రోగుల పట్ల సేవా భావాన్ని వైద్యులు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో శనివారం నిర్వహించిన 2025 సంవత్సరపు వైట్ కోట్ సెర్మనిలో పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

వైద్య కళాశాలలో సీటు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. 3 సంవత్సరాల క్రితం వైద్య కళాశాలను ఖమ్మం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు వైద్యుల పట్ల అపార నమ్మకంతో తమ రోగాలకు చికిత్స చేయించుకునేందుకు వస్తారని, ప్రతి ఒక్కరూ వైద్యులను దైవ స్వరూపంగా చూస్తారని కలెక్టర్ తెలిపారు. ఇటీవల కాలంలో తమ కుటుంబంలోని ఒక సభ్యులకు కీలకమైన సర్జరీ నిమ్స్ ఆసుపత్రిలో విజయవంతంగా జరిగిందని, వైద్యులు లేకుండా మనకు ప్రియమైన వారి ప్రాణాలు కాపాడటం కష్టం అవుతుందని అన్నారు వైద్య వృత్తి ఎన్నుకున్న విద్యార్థులు అకాడమిక్స్ లో పట్టు సాధించడంతో పాటు మానవ శ్రేయస్సు కోసం ప్రయత్నించాలని, మన దగ్గర వచ్చే రోగులకు పేద, ధనిక భేదం లేకుండా వారికి చికిత్స అందించాలని అన్నారు. కోయంబత్తూర్ కు చెందిన అరవింద్ అనే ఆప్తమాలజిస్ట్ తన కెరీయర్ లో వేల మందికి చికిత్స అందించి కంటి చూపు కాపాడారని, అదే విధంగా ఇక్కడ ఉన్న వైద్యులు కూడా సేవా భావంతో ఉండాలని అన్నారు. వైద్య కోర్సులో ప్రాక్టికల్ పరిజ్ఞానం కోసం క్షేత్రస్థాయిలో పి.హెచ్.సి. లలో పని చేస్తున్నప్పుడు మన దగ్గరికి రోగులు వస్తున్నారని దృక్పథంతో పని చేయాలని అన్నారు. విద్యార్థులు రీసెర్చ్ పై దృష్టి సారించాలని, ఫీల్డ్ విజిట్ లో మనకు స్థానికంగా అధికంగా కనిపించే వ్యాధులు, దానికి గల కారణాలను పరిశీలించి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఆలోచనలు సైతం చేయాలని కలెక్టర్ సూచించారు. అతుల్ ఘవాండే అనే రచయిత రాసిన "చెక్ లిస్ట్ మేనిఫెస్టో "అనే పుస్తకం విద్యార్థులు చదవాలని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్న ఒత్తిడిని తట్టుకుంటూ మన విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు చెక్ లిస్ట్ ఎలా తయారు చేసుకోవాలి వంటి అంశాలు క్షుణ్ణంగా ఆ పుస్తకంలో పొందుపర్చారని అన్నారు. ప్రజలకు మన పట్ల ఉన్న నమ్మకాన్ని ఎప్పుడూ నిలబెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. వైద్యులు నైతిక విలువలను తప్పనిసరిగా పాటించాలని, రోగులు మనతో చెప్పే అంశాలను అనవసరంగా ఇతరులకు తెలియజేయరాదని అన్నారు. మనం చేస్తున్న వృత్తి పట్ల మనకు సంపూర్ణ పట్టు సాధిస్తే మనకు వృత్తి పట్ల అభిరుచి పెరుగుతుందని అన్నారు. వైద్యులు ఎప్పటి కప్పుడు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు. 5 సంవత్సరాల ఎంబిబిఎస్ కోర్సు సమయంలో చదువు పట్ల శ్రద్ధ పెట్టాలని, తల్లిదండ్రుల ఆశలను పిల్లలు నెరవేర్చాలని, ప్రతి ఒక్కరూ మంచి వైద్యులుగా ఎదిగి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు. రాబోయే సోమవారం వెలుగులు నింపే దీపావళి పండుగను మనం జరుపు కుంటామని, అనారోగ్యం అనే చీకటితో నిండిన మనిషి జీవితంలో దీపావళి పండుగ లాగా వైద్యులు కూడా వెలుగులు నింపుతారని కలెక్టర్ పేర్కొన్నారు. వైద్యులు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ పెట్టాలని, ఒత్తిడి తగ్గించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులకు కలెక్టర్ వైట్ కోట్లు అందజేశారు. విద్యార్థులచే వైద్య వృత్తి నిబద్ధతతో నిర్వర్తిస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. శంకర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, డా. రాజేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్ లు డా. సరిత, డా. సృజన, డా. వేణు, డా. కిరణ్ కుమార్, డా. రాంప్రసాద్, వైద్య కళాశాల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# హిమోఫిలియా బారిన పడ్డా బాధితులకు ఎలాంటి ఆందోళన వద్దు






## వైద్య శిబిరంలో సీనియర్ వైద్యులు డాక్టర్ నందకుమార్

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** హిమోఫిలియా బారిన పడ్డా బాధితులకు ఎలాంటి ఆందోళనచెందవలసిన అవసరంలేదని అన్ని వ్యాధుల మాదిరిగానే హిమోఫిలియా అని ప్రముఖ దంత వైద్య నిపుణులు సీనియర్ వైద్యులు డాక్టర్ నందకుమార్, వైద్యులు, వక్తలు పేర్కొన్నారు. హిమోఫిలియా బారిన పడ్డామని ఎలాంటి ఆందోళన చెందకుండా మనో ధైర్యంగా ముందుకు సాగినప్పుడే ఎంతటి వ్యాధినైనా అధిగమించి జీవితంలో రాణించవచ్చని సూచించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో హిమోఫిలియా చాప్టర్ -8 డిస్ట్రిబ్యూషన్, ఫ్యాక్టర్ ఎస్సే టెస్ట్, సెల్ఫ్ ఇన్ఫ్యూజన్ ఆఫ్ కాన్సన్ట్రేట్స్ శిబిరానికి హిమోఫిలియా సొసైటీ నిజామాబాద్ చాప్టర్, ఇంటాస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ కే నందకుమార్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ మనోజ్ సాయి, డాక్టర్ ఇందు గైనకాలజిస్ట్, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, హిమోఫిలియా నిజామాబాద్ చాప్టర్ అధ్యక్షులు విజయానందరావు, సూర్య హెల్త్ ఆర్గనైజేషన్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాజేంద్ర కుమార్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిమోఫిలియా అనేది డయాబెటిస్, ఇతర దీర్ఘకాలిక వ్యాధుల మాదిరిగానే హిమోఫిలియా ఒక వ్యాధి అన్నారు. ఈ వ్యాధి పట్ల ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. హిమోఫిలియా అనేది ఒక రాజవంశపు వ్యాధిగా గుర్తించడం జరిగిందన్నారు. అయితే ఈ వ్యాధి పుట్టుకతో రావడం వంశపార్యంపరంగా రావచ్చులేదా వంశంలో లేనప్పటికీ రూపాంతరం చెందడం వల్ల కూడా రావచ్చు. ఈ వ్యాధి బారిన పడ్డామని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని సూచించారు. చాలావరకు చాలామంది దీర్ఘకాలిక వ్యాధులైన డయాబెటిస్ బిపి, క్యాన్సర్ అలాంటి వ్యాధుల బారిన పడ్డప్పటికీ వాటిని అధిగమించడం అతి కష్టం కానీ హిమోఫిలియాను తట్టుకొని అధిగమించడం కేవలం జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా సాధ్యమవుతుందని సూచించారు. హిమోఫిలియా సొసైటీ అధ్యక్షులు విజయానందరావు ప్రస్తుతం 78 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ కొన్ని ఏళ్ళ క్రితం హిమోఫిలియా భారిన పడ్డప్పటికీ మనోధైర్యంతో ముందుకు సాగి హిమోఫిలియా వ్యాధిగ్రస్తులు భయాందోళన చెందకుండా వారిలో మనోస్థైర్యం నింపే దిశగా కృషి చేయడం సంతోషకరమన్నారు. అలాగే దివ్యాంగుల ఉన్నతి కోసం స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి కార్యదర్శి సిద్దయ్యలు స్నేహ సొసైటీని స్వచ్ఛందంగా నెలకొల్పి కొన్నేళ్లుగా ఎంతోమంది దివ్యాంగుల ఉన్నతి కోసం కృషి చేస్తున్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే. వారి బాగోగులతోపాటు ప్రభుత్వం నుండి వారికి రావలసిన హక్కుల కోసం ఎంతో కృషి చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. మరీ ముఖ్యంగా హిమోఫిలియా వ్యాధి వల్ల పిల్లలు పెద్దలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా పాలన యంత్రాంగం మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సంక్షేమం, అభ్యున్నతి కోసం కృషి చేయడం వారి సేవా తాత్పర్యానికి నిదర్శనం అన్నారు. హిమోఫిలియా వ్యాధి బారిన పడ్డప్పటికీ పిల్లలు పెద్దలు ఎక్కువగా ఆటలు ఆడడం దెబ్బలు తగిలించుకోవడం వల్ల మాత్రమే ఎక్కువ ఇబ్బంది ఎదురుకోవాల్సి వస్తుందని తెలిపారు. దెబ్బలు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కీళ్లు కండరాళ్లు దెబ్బతినకుండా ఉండడంతో పాటు అంగవైకల్యం బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 1500మంది హిమోఫిలియా వ్యక్తులు ఉండవచ్చని అధికారుల అంచనా అయినప్పటికీ ఈ వ్యాధిగ్రస్తులు ఉన్నవారు హిమోఫిలియా సొసైటీలో వారి పేర్లు నమోదు చేసుకోకపోవడం బాధాకరమన్నారు. ఎందుకంటే స్నేహ సొసైటీ, ఇంటాస్ ఫౌండేషన్ లాంటి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు అందరికీ చేరే విధంగా కృషి చేస్తున్న నమోదు చేసుకొని వారికి అందకపోవడం బాధ కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. హిమోపిలియా వ్యాధిగ్రస్తులకు సైతం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయంతో పాటు పెన్షన్ ఇతరత్రా వసతులు పరికరాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం హిమోఫిలియా చాప్టర్ 8కు సంబంధించిన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో హిమోఫిలియా సొసైటీ నిజామాబాద్ చాప్టర్ అధ్యక్షులు దాసరి విజయ ఆనందరావు, ఇంటస్ ఫౌండేషన్ రిప్రెజెంటేటివ్ కరుణాకర్, ఎజాజ్, గంగారం తదితరులు పాల్గొన్నారు.

# మిల్లుల వద్ద వెంటదివెంట ధాన్యం అన్ లోడింగ్ జరగాలి

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన




**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** కొనుగోలు కేంద్రాల నుండి పంపించిన ధాన్యం నిల్వలను రైస్ మిల్లుల వద్ద వెంటదివెంట అన్ లోడింగ్ చేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ధాన్యం దిగుమతి చేసుకున్న వెంటనే ట్రక్ షీట్లు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బోధన్ డివిజన్ లోని రుద్రూర్, పోతంగల్ మండల కేంద్రాలతో పాటు కోటగిరి మండలం కొత్తపల్లిలో ఐ.కె.పీ, సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి సందర్శించారు. కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి, రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. నిర్దేశిత పరిమాణం కంటే ఎక్కువ ధాన్యం తూకం వేయకూడదని, ధాన్యం లోడింగ్, రవాణా కోసం రైతులు ఎవరికి కూడా డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని, రైతులను నష్టపరిచే చర్యలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. తరుగు, కోతలను అమలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ప్రతి ధాన్యం బస్తాను తప్పనిసరిగా కాంటా చేయాలని, ఆ తరువాతనే మిల్లులకు తరలించాలని అన్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా ఎక్కువ సంఖ్యలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, సరిపడా గన్నీ బ్యాగులను కేటాయించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా కొనసాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే నిర్దేశిత ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని అన్నారు. రైస్ మిల్లుల నుండి ట్రక్ షీట్లు తెప్పించుకుని వేగంగా ట్యాబ్ ఎంట్రీలు చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని సూచించారు. వివిధ కారణాల వల్ల క్రాప్ బుకింగ్ జాబితాలో పేర్లు లేని రైతులు వాస్తవంగా పంట సాగు చేసినట్లయితే, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసుకుని అలాంటి రైతులకు ధృవీకరణ పత్రం అందించాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, ఎక్కడైనా అవకతవకలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, స్థానిక అధికారులు, కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

# నేడు కేశంపేట పాత తండాకు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాక

## బిజెపి పార్టీలో పలువురు జాయిన్ కార్యక్రమానికి ఆయన హాజరు



**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని కేశంపేట పాత తండా గ్రామపంచాయతీలో భారతీయ జనతా పార్టీ లో పలువురు కార్యకర్తలు జైనింగ్ అవుతున్నారని ఈ కార్యక్రమానికి అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హాజరవుతున్నట్లు బిజెపి నాయకులు తిరుపతి నాయక్ తెలిపారు

# రేవల్లిలో ప్రశాంతంగా బీసీ బంద్



**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి :** రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు రేవల్లి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్గీయ నాయకులు పాల్గొనగా.. బీఆర్ఎస్ నాయకులు ఎవ్వరూ ఇందులో పాల్గొనలేదు. బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నిరసన వ్యక్తం చేస్తూ.. పలు వ్యాపార సముదాయాలు, విద్యా సంస్థలను మూసివేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ లక్ష్మిదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాడల పర్వతాలు, దాసు బాలస్వామి, సురేష్ గౌడ్, నాగిరెడ్డి, బంగారు శ్రీను, కేశవ్ యాదవ్ పాల్గొన్నారు.

# బిజెపి ద్వంద వైఖరి విడ్డూరం



**మోడీ బీసీ రిజర్వేషన్లపై స్పందించకపోతే**

**ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు.**

**ఎమ్మెల్యే మేఘారెడ్డి.**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ రాష్ట్రంలో ఓ లాగా కేంద్రంలో మరో లాగా వ్యవహరించడం తగదని రాష్ట్రంలో ఉన్న బిజెపి నాయకులు 42 శాతం బీసీ రిజర్వేషన్కు మద్దతు తెలుపుతూ కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ 42 శాతం రిజర్వేషన్లు అడ్డుకోవడం డబల్ ఇంజన్ సర్కార్ దొంద వైఖరి ఇట్టే అర్థమవుతుందని ఇప్పటికైనా ఈ ద్వంద వైఖరిని విడనాడి 42శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదింప చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి డిమాండ్ చేశారు తెలంగాణలో బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించడంతో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో చేపట్టిన బంధు కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారూ ఈ సందర్భంగా వారు. వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి భారీ బైక్ ర్యాలీ చేపట్టారు.క్యాంపు కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా యూకో బ్యాంక్ చౌరస్తా గాంధీ చౌక్, డాక్టర్ బాలకష్టయ్య చౌరస్తా, శంకర్ గంజ్, ఇందిరా వివేకానంద చౌరస్తా పాలిటెక్నిక్ కొత్త బస్టాండ్ పొట్టి శ్రీరాములు చౌరస్తా రామాలయం పరుగు ర్యాలీని కొనసాగించి ఆర్టీసీ డిపో మీదుగా రాజీవ్ చౌరస్తా కు చేరుకున్నారుఈ సందర్భంగా రాజీవ్ చౌరస్తాలో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు.రాజ్యాంగ సవరణతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్దేశంతో ఆనాడు రాహుల్ గాంధీ కన్యాకుమారి టూ కాశ్మీర్ వరకు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని ఆయన అన్నారు.అన్ని కులాలు అన్ని మతాలకు న్యాయం జరిగేలా న్యాయబద్ధంగా రాజ్యాంగం కల్పించిన హక్కులతో తెలంగాణలో ఇంటింటా సర్వే నిర్వహించిన బీసీ సర్వే ఆధారంగా 56% జనాభా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్దేశంతో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో క్యాబినెట్ ఆమోదం పొంది గవర్నర్, రాష్ట్రపతి ఆమోదాలకు పంపించారని తెలిపారు.అయితే ఇక్కడ రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన గవర్నర్ , రాష్ట్రపతి అధికార పార్టీకి మద్దతుగా నిలిచి 42 శాతం రిజర్వేషన్ బీసీ బిల్లును పెండింగ్లో పెట్టి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.రాజ్యాంగ సవరణ తోనే నేడు నరేంద్ర మోడీ బీసీ ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారన్న విషయం మరవడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. 56% జనాభా ఉన్న బీసీ బిల్లుకు 42 శాతం రిజర్వేషన్తో అన్ని రాజకీయ పార్టీల మద్దతు తెలిపాయని నరేంద్ర మోడీ బీసీ రిజర్వేషన్లపై స్పందించకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదని ఆయన హెచ్చరించారుకార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్, పట్టణ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ డివిజన్ లో బంద్ ప్రశాంతం



షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. లక్ష్మీనారాయణ

పోలీసు శాఖకు ప్రజా సహకారం ఎనలేనిది

శాంతి భద్రతల పరిరక్షణకు ఎల్లప్పుడూ పోలీసులు సిద్ధమే

**షాద్ నగర్ మీడియాతో ఏసిపి లక్ష్మీనారాయణ**

**అక్షరవిజేత,షాద్నగర్ :** బీసీ బంద్ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో పాటు డివిజన్ వ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా జరిగిందని ఇప్పటివరకు ఎలాంటి అలజడులు లేకుండా బంద్ కొనసాగుతుందని షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎస్ లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. శనివారం బిసి బంద్ నేపథ్యంలో ఆయన స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ లో స్థానిక సీఐ విజయ్ కుమార్ తో సమావేశం అయ్యారు. కార్యాలయంలో బంద్ ప్రభావం బందోబస్తు శాంతిభద్రతల అంశంపై సిబ్బందిని ఎప్పటికప్పుడు వాకబు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోఏసిపి లక్ష్మీనారాయణను మీడియా కలుసుకొని మాట్లాడగా ఆయన బంద్ విషయాలను వివరించారు. డివిజన్ వ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి అలజడులు లేవని ప్రశాంతంగా బంద్ కొనసాగుతోందని తెలిపారు. షాద్ నగర్ లో కూడా బంద్ ప్రశాంతంగా జరిగిందని నియోజకవర్గ వ్యాప్తంగా బంద్ కోసం పోలీసు శాఖకు ప్రజలు, పార్టీలకు అతీతంగా సహకరించారని ఈ సందర్భంగా తెలిపారు.

**శాంతిభద్రతలకు ఎప్పుడూ సిద్ధమే**

శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ ఎల్లవేళల సిద్ధంగా ఉంటుందని ఏసిపి లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా మీడియాతో అన్నారు. ప్రజలు ట్రాఫిక్ రూల్స్ తూచా తప్పకుండా పాటించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ఎట్టి పరిస్థితుల్లో చేయవద్దని ప్రజల ప్రాణాలు చాలా ముఖ్యమని తెలియజేశారు. అనుమానిత వ్యక్తులు ఎక్కడైనా కనిపిస్తే పోలీసు శాఖను సంప్రదించాలని ఏసిపి సూచించారు. డ్రగ్స్ మాదకద్రవ్యాలకు యువత బలి కావద్దని వాటి బారిన పడకూడదని సూచించారు. ఎల్లప్పుడూ ఈ విషయాలను జాగ్రత్తగా గుర్తుంచుకోవాలని పోలీసు శాఖకు అన్నివేళల ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏసిపి వెంట పట్టణ సిఐ విజయ్ కుమార్ ఉన్నారు.

# వెంకటాపురంలో విజయవంతంగా బీసీ బంద్

**సంపూర్ణ బంద్ కు బిజెపి, బి ఆర్ ఎస్. సిపిఐ, మద్దతు**

**సహకరించిన వ్యాపార వాణిజ్య సంస్థలు**

**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు :** వాడ బలిజ సేవా సంఘం మరియు కాపు సంఘం ,పెరిక సంఘం, మరియు బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ ఎత్తున వెంకటాపురం మండల కేంద్రంలో శివాలయం దగ్గర నుండి కనకదుర్గమ్మ గుడి వరకు ర్యాలిగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసనలు తెలియజేస్తూ అంబేద్కర్ సెంటర్లో వెంకటాపురం. టు భద్రాచలం ప్రధాన రహదారిపై బైఠాయించి సుమారు మూడు గంటల పాటు నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు. పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42% శాతం రిజర్వేషన్ల కొరకు రాష్ట్రవ్యాప్త బీసీ బంద్ కు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి పిలుపుమేరకు వెంకటాపురం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీలు నిరసనలు తెలియజేయడం జరిగింది. 52 శాతం ఉన్నటువంటి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించలేకపోతున్న ప్రభుత్వ పాలకులకు మా హక్కులు మాకు కల్పించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% అసెంబ్లీ తీర్మానం చేసినప్పటికీ అన్ని ఉన్న అల్లుని నోట్లో శని ఉన్నట్లు కొంతమంది అగ్రకుల నాయకులు కోర్టుకు వెళ్లడం వల్ల హైకోర్టు ఈ యొక్క రిజర్వేషన్ను కొట్టి వేయడం జరిగింది. దాని దృష్టిలో ఉంచుకొని సుప్రీంకోర్టుకు వెళ్లిన ప్పటికీ సుప్రీంకోర్టు కూడా కొట్టివేసి పాత పద్ధతిలోనే ఎలక్షన్ కు వెళ్లాలని జీవో ఇవ్వడం బీసీ సంఘాలకు ఎంతో తీరని అన్యాయం జరుగుతుందని బీసీ సంఘాలు మీకున్నటువంటి హక్కులను అడగడం లేదు మాకు రావాల్సిన వాటా మాకు ఇవ్వాలని కోరుతున్నాము తప్ప మీదే మేము అడుక్కోవడం లేదు మాకు రావలసింది మాకు ఇవ్వాల్సిందే లేనియెడల దశలవారి ఉద్యమాలు ఉధృతం చేసి మరోసారి తెలంగాణ ఉద్యమం ఎలా జరిగిందో అంతకన్నా 10 రెట్ల ఎక్కువ ఉద్యమాలు చేయడానికి బీసీ సంఘాలు ముఖ్యంగా వాడ బలిజ సంఘం వెనకాడబోమని తెలియజేశారు. ఈ బంద్ కు సహకరించి మద్దతు తెలిపినటువంటి బిజెపి పార్టీ కాంగ్రెస్ పార్టీ మరియు బిఆర్ఎస్ పార్టీ సీపీఐ పార్టీ నాయకులకు మరియు ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ఈ యొక్క బంద్ శాంతియుతంగా ప్రశాంతంగా జరుగుటకు పోలీస్ ప్రొటెక్షన్ ఇచ్చి సహకరించిన ఎస్సై కొప్పుల తిరుపతిరావు కి మరియు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయకుమార్,జిల్లా కౌన్సిల్ నెంబర్ బొల్లె సునీల్,మండలం ఉపాధ్యక్షులు తోట సతీష్,మండల సెక్రెటరీ కోకిల శ్రీను, తుమ్మ సర్వేష్ వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జున రావు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గగ్గూరి రమేష్, ఉపాధ్యక్షులు దర్ర రవి,



యువ నాయకులు కొక్కిరి ముత్యాలరావు, బానారి సమ్మయ్య, కాపు సంఘ నాయకులు కళాధర్, రావు గార్లపాటి రవి, జక్కుల శ్యాము, వెంకటేశ్వర్లు బోల్లె సారయ్య, సువ్వ వెంకటేశ్వర్లు, కొప్పుల వినోద్, నాగేశ్వరరావు, దినేష్, సాయి, జయరాం, పాండురాజు, నరసింహారావు, పోతురాజు, తదితరులు పాల్గొన్నారు

# షాద్ నగర్ బిజెపి కార్యకర్త ప్రశాంత్ ను గెంటివేసిన ఆందోళనకారులు

**షాద్ నగర్ ఎమ్మెల్యే సమక్షంలో ప్రశాంత్ వివాదాస్పద వ్యాఖ్యలు**

**మైకు లాక్కుని బయటికి పంపిన నేతలు**

**బంద్ లో ప్రశాంత్ పై కొందరు "చేయి" చేసుకున్న ఘటన**

**అక్షర విజేత షాద్నగర్ :** షాద్ నగర్ బిజెపి కార్యకర్త ప్రశాంత్ బంద్ కార్యక్రమంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో ఆందోళనకారులు అతన్ని కొట్టి గెంటివేశారు. 42% రిజర్వేషన్ ఎవరిని అడిగి ఇచ్చారు అసలు ఆందోళన ఎందుకు చేస్తున్నారు ఈ ఆందోళనకు కారణం ఏమిటని బంద్ లో పాల్గొని మాట్లాడడంతో కాంగ్రెస్ సిపిఎం సిపిఐ బిసి సేన బీసీ జేఏసీ ఇతర విద్యార్థి సంఘాలు అతన్ని వారించాయి. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్ నగర్ బస్ డిపో ముందు బైఠాయించి నిరసన తెలియజేస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున ఆందోళనకారులు హాజరయ్యారు. పార్టీలకు అతీతంగా అందరూ కార్యక్రమాన్ని కొనసాగిస్తుండగా డిపో ముందు వక్తలు మాట్లాడుతున్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మైకు తీసుకొని మాట్లాడుతున్న సమయంలో ప్రశాంత్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అసలు ఈ బంద్ ఎవరి కోసం చేస్తున్నారు హైకోర్టుపైన సుప్రీంకోర్టు పైన లేక కాంగ్రెస్ ప్రభుత్వం పైన లేకపోతే ఇతర పార్టీలపైన చేస్తున్నారా ఈ ఆందోళనకు బందుకు అసలు ఏమిటి సంబంధమని నిలదీశారు. బీసీలను కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ ఇతర అన్ని పార్టీలు మోసం చేశాయని ఎవరు అతిథులు కాదని మాట్లాడారు. బిసి రిజర్వేషన్లు అడ్డుకుంటున్నది ఎవరు కోర్టులో కేసు వేసిన మాధవరెడ్డి పైన మీరు బంద్ చేస్తున్నారా లేక రేవంత్ రెడ్డి కోసం బంద్ చేస్తున్నారా అని నిలదీయడంతో అక్కడ ఉన్న ఆందోళనకారులు బిసి వర్గాలు ఒక్కసారిగా పైకి లేచి ప్రశాంత్ వద్ద మైకు లాక్కున్నారు. ఇదేం పద్ధతి మాట్లాడే తరీఖా లేదా అని పలువురు వారించారు. వారించిన అలాగే మాట్లాడుతుండగా కొంతమంది కార్యకర్తలు వెనుక నుండి ప్రశాంత్ పై చేయి చేసుకున్నారు. అక్కడినుండి ప్రశాంత్ ను బలవంతంగా గెంటివేస్తుండగా పోలీసులు రంగ ప్రవేశం చేసి అతనిపై దాడి జరగకుండా బయటికి పంపించేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్



నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బీసీ ద్రోహి అంటూ ప్రశాంత్ ను అక్కడి నుండి పంపించేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ నాయకుడు రఘునాయక్ మాట్లాడుతూ కొంతమంది బిసి ద్రోహులు ఆందోళన ముసుగులో వచ్చి ధర్నాలు పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఇలాంటి వారి చేష్టలను విశ్వసించబోమని అన్నారు. ప్రశాంత్ మాత్రం తన ప్రసంగాన్ని సమర్థించుకున్నారు. పోలీసులు మాత్రం ప్రశాంత్ ను అక్కడ ఉండకూడదని పంపిచేశారు..

# కామారెడ్డి డిసిసి అధ్యక్ష పదవికి 30 మంది దరఖాస్తులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కామారెడ్డి డిసిసి అధ్యక్ష పదవికి 30 మంది దరఖాస్తులు అందాయి. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎన్నిక కోసం కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్ బాన్సువాడ, నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం అనంతరం కామారెడ్డి పట్టణ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జిల్లా వివిధ సెల్స్ అధ్యక్షులతో దరఖాస్తులు పెట్టుకున్న 30 మందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏఐసిసి అబ్జర్వర్ రాజ్ పాల్ కరోల డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్ పాల్గొన్నారు. ఏఐసిసి అబ్జర్వర్ రాజ్ పాల్ కరోల మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో మండల అధ్యక్షులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు కుల సంఘాలు విద్యార్థి సంఘాలు సివిల్ సొసైటీస్ తో ప్రత్యేకంగా మాట్లాడడం జరిగింది జిల్లా మొత్తంలో 30 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ప్రతి ఒక్కరితో ప్రత్యేకంగా మాట్లాడడం జరిగింది. అందరి సూచనలు స్వీకరించడం జరిగింది. తాము స్వీకరించిన దరఖాస్తులు వారి అభిప్రాయాలను ఎఐసిసికి ప్రత్యక్షంగాను, ఆన్లైన్లోనూ అందిస్తున్నామని, సంఘటన్ సృజన్ అభియాన్ దేశవ్యాప్త కార్యక్రమమని, ఇది పార్టీని పటిష్టం చేయడానికి పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించి వారికి పదవులు ఇవ్వడానికి దేశవ్యాప్తంగా యువత, మహిళలు, అణగారిన వర్గాల గొంతుక వినిపించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజల కోసం పోరాడుతుంది అని చెప్పారు. పార్టీ సిద్ధాంతం కులం, మతం సంబంధం లేకుండా సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అందరినీ కలుపుకుని పోతుందని ఆయన చెప్పారు. యువకులు, విద్యావంతులు సైద్ధాంతిక నిబద్ధత కలిగిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటాం, తమ పర్యటనలు పూర్తయిన తర్వాత, నెల రోజుల లోపు నియామకాలను ఖరారు చేయడానికి రాష్ట్ర నాయకత్వానికి నివేదికలు సమర్పించబడతాయని వారు పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి,**

**తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,**

**తాజా మాజీ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం**

**మండల బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్**



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన లెంకలి రాజమల్లు ప్రమాదవశాత్తు ములుగు వద్ద రోడ్డు ప్రమాదంలో శుక్రవారం మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతి తెలిపి మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి,తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,తాజా మాజీ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,మండల బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్,మ్యకల శ్రీనివాస్,జుట్టు సుధాకర్,చెక్కలి రాములు,మహేష్,దుర్గేష్, కనకయ్య,కిష్టయ్యలతో కలిసి అందజేశారు.

# రోడ్డు పనులు ప్రారంభం

**ఎమ్మెల్యే చొరవతో 16 లక్షల నిధులు మంజూరు.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల మండలం దాద్ పల్లి గ్రామంలో 16 లక్షల రూపాయలుతో రోడ్డు పనులు ప్రారంభించారు. గ్రామంలోని బస్ స్టాప్ నుండి వెంకటేశ్వర తండా వెళ్లే రోడ్డు వరకు ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చొరవతో ఈ నిధులు కోరిన వెంటనే మంజూరు అయ్యాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలకూర్ల శేఖర్ గౌడ్, వెంకటరమణలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, మాజీ వార్డు మెంబర్ రాజు నాయక్, శేఖర్, జంగయ్య, జాటోతు రాజు, ఐలయ్య, రాజు, శ్రీశైలం, హీర్యా నాయక్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండలంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ బంద్ విజయవంతం



**అక్షరవిజేత,తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలో శనివారం బీసీ జేఏసీ ఛైర్మెన్ ఎరుకల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ ల తెలంగాణ బంద్ విజయవంతం అయిందని బీసీ జేఏసీ ఛైర్మెన్ ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు బీసీల కు 42 శాతం రిజర్వేషన్ సాధనకు మద్దతుగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో “తెలంగాణ బంద్” ను విజయవంతం చేసేందుకు కలిసి వచ్చిన వివిధ రాజకీయ పార్టీల నాయకులకు మరియు ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులకు, కృతజ్ఞతలు తెలిపారు బీసీ బంద్ తో ప్రభుత్వ కార్యాలయాలు,విద్యా సంస్థలు, వ్యాపార,వాణిజ్య సంస్థలు స్తంభించి పోయాయి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బంద్ కు సహకరించి విజయవంతం చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్,బీఆర్ఎస్, సిపిఎం,సిపిఐ,టీ ఆర్ ర్పీ నాయకులు,కుల సంఘాలు,ప్రజా సంఘాల నాయకులు,దానావత్ శంకర్ నాయక్, పోతరాజు జహంగీర్, సిలువేరు దుర్గయ్య,కోడూరి కొమురయ్య,భూక్యా సంతోష్ నాయక్,దేవరుప్పల ఐలయ్య మల్లేష్,కొక్కొండ లింగయ్య, ధనావత్ మోహన్ బాబు,వల్లేపు రమేష్,దాన బోయిన నరేష్,రామగోని వెంకటేష్ గౌడ్, గుంటి పల్లి సత్తయ్య, బూషి మహేష్, మోత్కుపల్లి రఘు,రవి, సోన్నాయిల రఘు,తూటి వెంకటేష్,పల్లెపాటి చంద్ర హాస్,పాముల రాజు గౌడ్,కొక్కొండ నర్సింహులు,గూగులోత్ దూప్ సింగ్ నాయక్,ఎండి యాకూబ్,పనగట్ల లక్ష్మణ్ గౌడ్,నాగాయపల్లి శివ రాములు, గుండె బోయిన బాల మల్లు యాదవ్, గంధం నాగరాజు, బోయిని బిక్షపతి,మల్లేష్,శ్రీకాంత్,యాదగిరి,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేట్ బీసీ బంద్ విజయవంతం

**రాజ్యాంగబద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించాలి**

**నేషనల్ బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విగ్రం రాజన్ గౌడ్**



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** మేమంతా మాకెంత అనే నినాదం తో బి సి కుల సంఘాలు గళం విప్పి తమ హక్కుల కోసం పోరాటాన్ని ప్రారంభించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బీసీ సంఘాల పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర బంద్ సందర్భంగా పెద్ద శంకరంపేట మండలం బంద్ విజయవంతం అయింది.. ఈ సందర్భంగా నేషనల్ బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విగ్రం రాజన్ గౌడ్ వివిధ పార్టీల బీసీ సంఘం జే ఏ సి నాయకులు జంగం శ్రీనివాస్, రాయిని మధుసూదన్, బండల శ్రావణ్ కుమార్, ఆధ్వర్యంలో విద్యాసంస్థలు ప్రవేట్ దుకాణాలు మూసి వేయించి బీసీ బందును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నేషనల్ బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విగ్రం రాజన్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాజ్యాంగబద్ధంగా కల్పించాలని డిమాండ్ చేశారు.. జనాభాలో అగ్రభాగాలు ఉన్న బీసీలకు ఎన్నో ఏళ్లుగా అన్యాయం జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి బీసీలకు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు 42 శాతం రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పేట తహసిల్దారుకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి, కాంగ్రెస్ ,బిఆర్ఎస్, వివిధ బి సి కుల సంఘాల నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# బిసి లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందే

**పోరెడ్డి శ్రీనివాస్.**

**బిసిలకు చట్టపరంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిజెపి మండల అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్ అన్నారు.**

**బిసి రిజర్వేషన్ సాధనకై బిసి సంఘాలు తలపెట్టిన రాష్ట్ర బంద్ పిలుపుమేరకు,**



**అక్షర విజేత: అదిలాబాద్ జిల్లా బ్యూరో :** అదిలాబాద్ జిల్లా బజార్ హాత్నూర్ మండలము లోని, బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బిసి బిల్లుకు చట్టబద్ధత లేదని తెలిసి, కోర్టుకు వెళితే ఎన్నికలు రద్దవుతాయని తెలిసి, బిసిలను అవమానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లిందని, తీరా హైకోర్టు, సుప్రీంకోర్టు లో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు రావడంతో పార్టీ పరంగా రిజర్వేషన్ ఇస్తామని వింతగా మాట్లాడటం, విడ్డూరంగా ఉందన్నారు. బిసి బిల్లుపై పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని, బిజెపి 42 శాతం రిజర్వేషన్ కు సంపూర్ణ మద్దతును తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు కొత్త శంకర్, నానం రమణ, అల్క గణేష్, మడవి కళ్యాణ్, లక్కం శంకర్, పడిపెల్లి గంగయ్య, చాహకటి మహేష్,ప్రసన్న రావు బిసి పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.


# బిసి జెఎసి చేపట్టిన 'బంద్ ఫర్ జస్టిస్' రాష్ట్ర బంద్ కు కాంగ్రెస్ సీపీఐ సిపిఎం బిఆర్ఎస్ బిజెపి, బిసి మరియు ప్రజా సంఘాల మద్దతు

**హైదరాబాద్ బీజాపూర్ హైవే దిగ్బంధం**

**చేవెళ్ల మండల కేంద్రంలో లో బంద్ విజయవంతం**

**బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలి**

**సీపీఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి**



**అక్షర విజేత,చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపాలిటీలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి మట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కేసీఆర్ వైపే

మాగంటి సునీత:పై కాంగ్రెస్, బిజెపిలు యుద్ధం చేయడం అవసరమా?

ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎమ్మెల్యే అభ్యర్థి మరణిస్తే ఏకగ్రీవం చేయడం ఆనవాయితీ

మోమిన్ పెట్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు అబ్దుల్ సమ్మద్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని మోమిన్ పేట్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు అబ్దుల్ సమ్మద్ అన్నారు. శనివారం మోమిన్ పెట్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు అబ్దుల్ సమ్మద్ విలేకరులతో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారని అన్నారు. మాగంటి గోపీనాథ్ చేసిన సేవలు ప్రజల్లో ఎప్పటికీ మరువలేరని కొనియాడారు.



ప్రస్తుత ఉప ఎన్నికల్లో మాగంటి సున్నితను భారీ మెజార్టీతో గెలిపించడానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విరక్తి చెందారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు. ప్రస్తుత ఉప ఎన్నికల్లో మాగంటి సునీత పై కాంగ్రెస్, బిజెపిలు ఉన్న మంత్రుల చే ప్రచారం చేయించడం అవసరమా అని ప్రశ్నించారు. భర్త చనిపోయిన బాధలో ఉన్న మాగంటి సునీతకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ఎట్టకేలకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా మొమిన్ పేట్ మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులం అందరం కలిసి మాగంటి సునీత గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. ఏది ఏమైనా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయ ఢంకా మోగించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మృతి వల్ల ఏర్పడిన ఉప ఎన్నికల్లో ఆ పార్టీ తరఫున ఆయన భార్యకు సానుభూతి ఓట్లు ఎక్కువగా వచ్చే అవకాశాలు మెండుగా ఉన్న సమయంలో కాంగ్రెస్ బిజెపి పార్టీలు కలిసి యుద్ధం అవసరమా అని ప్రశ్నించారు. గతంలో ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఏకగ్రీవం చేసే సంప్రదాయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఏదేమైనా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

దేవాలయ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**అక్షర విజేత షాద్నగర్ :** షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పట్టణంలోని సాయి బాలాజీ వెంచర్ కు చెందిన వెంకటేశ్వర్లు అనే భక్తుడు 25 కేజీల బియ్యం మరియు వేయి రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారికి దేవాలయ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దేవాలయ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, ఎంసాని నర్సింలు, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, యాదగిరి, రఘునందన్ రెడ్డి, క్యాసెట్ శ్రీనివాస్, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, జగన్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు....

## యం.ఆర్. ఓ కి వినతి పత్రం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అక్షర విజేత:** బోథ్ ప్రతినిధి. ఆదిలాబాద్ జిల్లా బజార్ హాత్నూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక మండల ఎంఆర్ఓ కీ వినతి పత్రమును అందజేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభా ప్రస్తుతం 56% ఉంది అయినా వారికి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ కేవలం 27% మాత్రమే, కావున అత్యధిక జనాభా కలిగిన బీసీలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, ఉద్యోగ, విద్యాపరంగా చాలా నష్టం జరుగుతున్నది కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ ను పెంచుతూ, గవర్నర్ కు మరియు కేంద్ర ప్రభుత్వానికి, లేఖ పంపిన దాని పై,ఎలాంటి చర్య తీసుకోవడం లేదు.అని దరఖాస్తులో తెలిపారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జల్కే పాండు రంగ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య,మెస్రం జంగుబపు,కీర్తి రమణ,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాలా కన్న మహాదానం అన్నదానం

అన్నదాత సుఖీభవ మంచిరేవుల అశోక్ దంపతులను ఆశీర్వదించిన వేద పండితులు



**అక్షర విజేత షాద్నగర్ :** షాద్ నగర్ మున్సిపాలిటీ 7 వ వార్డు కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు, కాలనీవాసుల గుండెచప్పుడు, ఎల్లవేళలా సేవగుణం లో ముందుండే అభినవ నాయకుడు రాబోయే కాలం లో రాజకీయం లో కీలక పాత్ర ను పోషించె రాజకీయ చతురుడు మంచిరేవుల అశోక్ అనురాధ దంపతుల ముద్దుల కుమారుడు మంచిరేవుల జశ్వంత్ జన్మదినం సందర్భంగా షాద్ నగర్ లయన్స్ క్లబ్ ఆఫ్ స్టార్ అధ్యర్యంలో కిషన్ నగర్ రోడ్ లో గల వేదాశ్రమం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు బర్త్డే బాయ్ జశ్వంత్ ను దీర్ఘయుశ్ మాన్ భవ అంటూ ఆశీస్సులు అందజేశారు.ఈ అన్నదాన కార్యక్రమం లో నారాయణ, రమేష్, రాంచందర్, రంగయ్య సెట్, వంశీకృష్ణ, గిరిబాబు, రోమియో రమేష్, జగన్, ప్రవీణ్, మహేందర్, కార్తీక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల డిమాండ్



**అక్షర విజేత ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలములోని బిసి లకు 42% రిజర్వేషన్ అమలు కావాలని సంపూర్ణ రాష్ట్ర బంద్ కు పిలుపు ఇచ్చిన సందర్భంగా, బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కానిందే రాజారాం మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే తప్పకుండా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కేంద్రంలోని గవర్నర్ దగ్గర కూడా అమలు కాలేదు. మరియు పార్లమెంటులో కూడా ఆమోదం కాలేదు. అయినా కాంగ్రెస్ పార్టీ మేము 42% బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తున్నాము, అని చెప్పటం చాలా హాస్యాస్పదం ఉంది. ఓటు ద్వారా ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కానిందే రాజా రామ్, భూమన్న, భాస్కర్ రెడ్డి, సుభాష్, జ్ఞానేశ్వర్, మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ కులాలకు 42% రిజర్వేషన్ కల్పించాలంటూ బంద్‌కు బీఆర్ఎస్ మద్దతు

బోయిన్‌పల్లి అంబేద్కర్ చౌరస్తాలో నిరసన



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** బీసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కులాలకు 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం రాష్ట్రవ్యాప్తంగా బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించింది. కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఓల్డ్ బోయిన్‌పల్లి 119వ డివిజన్%ఎ%కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ అస్మత్‌పేట్ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. అక్కడ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీసీ రిజర్వేషన్ల అమలుకు మద్దతుగా నినాదాలు చేస్తూ బంద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, బీసీల హక్కులను కాపాడటం, వారికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వడం ప్రతి పార్టీ బాధ్యత, 42% రిజర్వేషన్ కోసం బీసీ సంఘాలు చేస్తున్న పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్ భాయ్, జనరల్ సెక్రటరీ హరినాథ్, మక్కాల సత్యనారాయణ, కర్రే జంగయ్య, మట్టి శ్రీను, నాగేష్ ముదిరాజు, రాజు గౌడ్, కుమ్మరి బాలరాజు, మహిళా అధ్యక్షురాలు లలిత, గడ్డం నర్సింగరావు, బుర్రి యాదగిరి, గణేష్, పిట్ల రాజు, ఖదీర్ భాయ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మరియు హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్ పోచయ్య, బాలరాజు, మహిళా నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవారి సన్నిధిలో పూజలు



**అక్షర విజేత ఎర్రుపాలెం :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.వేద పండితులు,ప్రధాన అర్చకులు స్వామివారికి ప్రాతఃకాల అర్చనలు,సర్వాంగ అభిషేకాలు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు.స్వామివారు అమ్మవార్లను ప్రత్యేక పల్లకిలో మేళ తాళాలతో ఊరేగించి గిరి ప్రదర్శన గావించి నిత్య కళ్యాణం జరిపించారు. మహిళా భక్తులు పొంగళ్ళు పొంగించి స్వామివారికి నివేదించారు. దైవదర్శనానికి వచ్చిన భక్తులకు అన్నపూర్ణ సత్రంలో అన్నదానం గావించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల శ్రీరామచంద్రమూర్తి,ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ, మురళీమోహన్ శర్మ, అర్చకులు,భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సకల పార్టీల బంద్ సంపూర్ణం

పార్టీలు సంఘాలకు అతీతంగా సంపూర్ణ మద్దతు



**అక్షర విజేత ఎర్రుపాలెం :** బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు, పార్టీలకు అతీతంగా శనివారం ఎర్రుపాలెం మండల కేంద్రం రింగు కూడలిలో బందులో పాల్గొన్నారు. బీసీలు, వివిధ సంఘాల సంపూర్ణ మద్దతుతో రిజర్వేషన్లు అంశాన్ని 9వ షెడ్యూల్ చేర్చి చట్ట సవరణ చేయాలనే ప్రధాన డిమాండ్తో అనేక రాజకీయ పార్టీల సంఘీభావంతో బందును విజయవంతం చేశారని అఖిలపక్ష నాయకులు తెలిపారు. ఈ బందుకు వివిధ రాజకీయ నాయకులు, కాంగ్రెస్, సిపిఎం, టిఆర్ఎస్, బిజెపి, ఎంఆర్పిఎస్ ,వర్తక సంఘాలు,వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు సంపూర్ణ మద్దతు తెలిపాయి.ముందస్తు చర్యల్లో భాగంగా స్థానిక ఎస్సై రమేష్ కుమార్ తమ బృందంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటన జరగకుండా తగు జాగ్రత్తలు చేపట్టారు

## బీసీలను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వం కూలిపోవాల్సిందే

బీజేపీ నేత ఏనుగుల తిరుపతి వ్యాఖ్యలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ, జూబ్లీ బస్ స్టేషన్ వద్ద జరుగుతున్న బీసీ ధర్నాకు ఓల్డ్ బోయినపల్లి డివిజన్ నుండి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో బీజేపీ బీసీ నాయకులు, కార్యకర్తలు భారీగా బయలుదేరారు. బోయినపల్లి ప్రాంతంలోని పార్టీ కార్యాలయం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో నాయకులు నినాదాలతో మార్మోగించారు. "బీసీలకు న్యాయం చేయాలి", "42% రిజర్వేషన్ మా హక్కు" అంటూ నినాదాలు చేస్తూ జూబ్లీ బస్ స్టేషన్ వైపు ఊరేగారు.ఈ సందర్భంగా ఏనుగుల తిరుపతి మాట్లాడుతూ బీసీలను రాజకీయంగా దూరం పెట్టే కుట్రలు చాలాకాలంగా కొనసాగుతున్నాయి, బీసీ వర్గాల కోసం నిజమైన పోరాటం చేయగల శక్తి భారతీయ జనతా పార్టీకే ఉంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఇంచార్జ్ కాంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, సత్యమూర్తి, శేఖర్, రమేష్, అశోక్, నర్సింగరావు, శ్యామ్ సుందర్, అనిల్, రాజు, మల్లేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సీఎం ఇచ్చే ధైర్యం రేవంత్‌కి లేదా?

ఈటెల రాజేందర్ ప్రశ్న







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** బీసీ రిజర్వేషన్ల కోసం జూబ్లీ బస్ స్టేషన్ వద్ద జరిగిన భారీ ధర్నాలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ ఎంపీ ఈటెల రాజేందర్ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీసీ రిజర్వేషన్లు అమలు కాదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో చెప్పారు. అన్నీ తెలిసి కూడా బీసీలను మోసం చేస్తున్నారని ఈటెల ఆరోపించారు. తమిళనాడును ఉదాహరణగా చూపుతూ ఆయన అన్నారు. అక్కడ పెరియార్ ఉద్యమం తర్వాత 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో బీసీల ఆర్థిక, సామాజిక, విద్య రంగాలపై సమగ్ర సర్వే చేసి, ఆ రిపోర్ట్ ఆధారంగా 9వ షెడ్యూల్‌లో రిజర్వేషన్లు చేర్చారు. అదే విధంగా తెలంగాణలో కూడా చేయాలనీ అన్నారు. అలాగే గతంలో కేసీఆర్ ప్రభుత్వం బీసీ కమిషన్ వేసినా నిజాయితీ లేకపోవడం వల్ల ఫలితం రాలేదని మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా పేరుకే కమిషన్ వేసింది. లెక్కలు తీశారు కానీ అవన్నీ తప్పుల తడక. 52 శాతం ఉండగా 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారని ఈటెల విమర్శించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్, బీజేపీ నాయకులు బి. ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బూట్ల పంపిణీ






**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ తండా-2 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ ఆధ్వర్యంలో బూట్లు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. పాఠశాలకు హాజరైన చిన్నారులు కొత్త బూట్లు అందుకున్న ఆనందంలో మునిగిపోయారు.సామాజిక సేవా కార్యక్రమాల భాగంగా ఈ గ్రూప్ గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి, పాదరక్షలు అందజేస్తూ వస్తోంది.బూట్లు అందజేసిన సైక్లిస్ట్ గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చిన్నచిన్న సహాయాలు కూడా విద్యపై ఆసక్తిని పెంచుతాయని, భవిష్యత్తులో మరిన్ని పాఠశాలల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ ప్రొఫెషనల్ భీమసింగ్, అడ్వైసర్ ప్రవీణ్ గాడిలా, సైక్లిస్ట్ గ్రూప్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి పట్లోళ్ల రఘువీరా రెడ్డికే కేటాయించాలి

25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తి రఘువీరారెడ్డి

కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ఆదుకున్న నాయకుడు

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని సమర్థవంతంగా నిర్వహించే సత్తా ఉన్న నాయకుడు

మార్కెట్ కమిటీ తాజా మాజీ వైస్ చైర్మన్ అశోక్ ముదిరాజ్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని పట్లోళ్ల రఘువీరా రెడ్డికే కేటాయించాలని మార్కెట్ కమిటీ తాజా మాజీ వైస్ చైర్మన్ అశోక్ ముదిరాజ్ అన్నారు. శనివారం మార్కెట్ కమిటీ తాజా మాజీ వైస్ చైర్మన్ అశోక్ ముదిరాజ్ విలేకరులతో మాట్లాడుతూ, సుమారు 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కష్ట కాలంలో పార్టీని విడవకుండా ఆదుకున్న నాయకుడని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని ఆఫర్లు వచ్చినా పార్టీ మారని మహోన్నత వ్యక్తి అని అన్నారు. ధరూర్ మండలంలో రఘువీరా రెడ్డి వల్లనే కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఎక్కువగా ఉందని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు కోసం కృషి చేసిన పట్లోళ్ల రఘువీరా రెడ్డికి వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని అన్నారు.

## ఆయిల్ పామ్ లక్ష్య సాధనలో నిర్లక్ష్యానికి తావిస్తే చర్యలు తప్పవు

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ సాగు జరిగేలా అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 3500 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యం కాగా, ఈ దిశగా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు, ఆయిల్ పామ్ నర్సరీని నిర్వహిస్తున్న ప్రీ-యునిక్ కంపెనీ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతిపై క్లస్టర్ల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్న క్లస్టర్ల అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడంలో విఫలమవుతున్న అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఒప్పందానికి అనుగుణంగా కృషి చేయని పక్షంలో ప్రైవేట్ కంపెనీపై కూడా చర్యలు తీసుకునే అంశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని, ఎంతో లాభదాయకమైన ఈ పంట సాగును చేపట్టి రైతులు ఆర్థిక అభ్యున్నతి సాధించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని పదేపదే సూచిస్తున్నప్పటికీ ఎందుకు పురోగతి సాధించలేకపోతున్నారని నిలదీశారు. ఈ పంట వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు సరైన విధంగా అవగాహన కల్పిస్తూ క్షేత్రస్థాయిలో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే, లక్ష్యానికి మించి ఆయిల్ పామ్ సాగు జరుగుతుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రస్తుత సమయం ఎంతో అనుకూలమని సూచించారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, మద్దతు ధర, సుదీర్ఘ కాలం పాటు ఏటేటా సమకూరే రాబడి తదితర అంశాలను అర్థమయ్యే రీతిలో వివరిస్తూ, ఆదర్శ రైతులు ఈ పంటను సాగు చేసేందుకు ముందుకు వచ్చేలా చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ఆయిల్ పామ్ సాగు లక్ష్య సాధన కోసం అవసరమైన తోడ్పాటును అందించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జె.గోవిందు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, ప్రీ యూనిక్ కంపెనీ ప్రతినిధులు, ఆయా క్లస్టర్ల ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సీసీఎస్ పోలీసులపై కత్తితో పాత నేరస్తుడి దాడి






కానిస్టేబుల్ మృతి . . . ఇద్దరు ఎస్సైలకు గాయాలు

పరారీలో హంతకుడు షేక్ రియాజ్

హంతకుడిపై రూ.50 వేల రివార్డు ప్రకటించిన పోలీసు శాఖ

అధికార లాంచనాలతో కానిస్టేబుల్ ప్రమోద్ అంత్యక్రియలు

అంత్యక్రియలకు హాజరైన ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, సీపీ సాయిచైతన్య





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలో దారుణం జరిగింది. పరారీలో ఉన్న మహమ్మదీయ నగర్ కాలనీకి చెందిన పాత నేరస్తుడు రియాజ్ అరబ్ ను?సీసీఎస్ పోలీసులు పట్టుకుని స్టేషన్ కు తరలిస్తుండగా పోలీసులపై ఎదురు తిరిగి తన వద్ద ఉన్న కత్తితో పొడిచి గాయపరిచాడు. ఈ దాడిలో గాయపడ్డ సీసీఎస్ కానిస్టేబుల్ ను పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. ఈ ఘటనలో సీసీఎస్ ఎస్ఐకి కూడా గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి.. నగరంలోని మహమ్మదీయ నగర్ కాలనీకి చెందిన రియాజ్ పలు దొంగతనాల కేసులో పాతనేరస్తుడు. ఇటీవల కాలంలో అతడు పరారీలో ఉన్నాడు. నగరంలోని సీసీఎస్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న విఠల్, భీంరావుతో పాటు సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ (43)లు పాత నేరస్తుడు రియాజ్ ను శుక్రవారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు. రియజ్ ను సీసీఎస్ స్టేషన్ కు తరలించేందుకు ప్రమోద్ బైక్ నడుపుతుండగా నేరస్థుడు వెనుక కూర్చోన్నాడు. వినాయక్ నగర్ ప్రాంతంలో రియాజ్ తన వద్ద ఉన్న కత్తితో ప్రమోద్ ను పలు మార్లు పొడిచాడు.. అతన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించిన ఎస్ఐ లు విఠల్, భీంరావులపై దాడి చేసి పరారయ్యాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ ప్రమోద్ ను అదే రోడ్ లో వెళ్తున్న మోపాల్ ఎస్ఐ సుస్మిత తన వాహనంలో జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ మృతి చెందాడు. సీసీఎస్ ఎస్ఐ విఠల్, భీంరావుల ఆరోగ్య పరిస్థతి నిలకడగానే ఉంది. ఇటీవల బదిలీలో సీసీఎస్ కానిస్టేబల్ ప్రమోద్ ట్రాఫిక్ నుంచి సీసీఎస్ కు బదిలీపై వచ్చినట్లు సమాచారం. అతని సోదరుడు కూడా పోలీస్ శాఖలో పని చేస్తున్నారు. నేరస్తుడి దాడిలో సీసీఎస్ కానిస్టేబుల్ మృతి చెందడంతో పోలీస్ శాఖ అప్రమత్తం అయింది. పరారీలో ఉన్న నిందితుడు రియాజ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

**నిజామాబాద్ జిల్లా ప్రజలకు మానవత్వం లేదు : నిజామాబాద్ సీపీ సాయి చైతన్య**

నిజామాబాద్ జిల్లా ప్రజలకు మానవత్వం లేదని సీపీ సాయి చైతన్య సంచలన వ్యాఖ్యలు చేశారు. కానిస్టేబుల్ ప్రమోద్ హత్య దురదృష్టకరమన్నారు. శనివారం నిజామాబాద్ మెడికల్ కాలేజీ వద్ద సీపీ మీడియాతో మాట్లాడారు. నడిరోడ్డుపై ఘటన జరుగుతుంటే ప్రజలెవరు అడ్డుకోలేదని, గాయపడ్డ పోలీసును షిఫ్ట్ చేసేందుకు ఎవరు ముందుకు రాలేదని విమర్శించారు.హత్య జరుగుతుండగా కాపాడాల్సిన ప్రజలు మొబైల్ ఫోన్లలో వీడియోలు తీశారని, అక్కడున్న వారికీ మానవత్వం లేదని, ఈవిషయం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని వ్యాఖ్యనించారు. హంతకుడు రియాజ్ కోసం బృందాలు గాలిస్తున్నాయన్నారు. సీసీఎస్ పోలీసుల వద్ద ఆయుధాలు ఉన్నాయన్నారు.

**అధికార లాంఛనాలతో కానిస్టేబుల్ అంత్యక్రియలు**

అధికార లాంఛనాల మధ్య హత్యకు గురైన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ అంత్యక్రియలు శనివారం నిర్వహించారు. ఐజీ చంద్రశేఖర్రెడ్డి, సీపీ సాయిచైతన్య మృతుడికి నివాళులర్పించారు. రౌడీషీటర్ రియాజ్ను స్టేషన్ తరలిస్తున్న క్రమంలో నగరంలోని వినాయక్నగర్లో కానిస్టేబుల్పై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో కానిస్టేబుల్ ప్రమోద్ మృతి చెందాడు.పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందం పోలీస్ శాఖ లాంఛనాలతో అంతిమయాత్రను నిర్వహించారు. నగరంలోని కంఠేశ్వర్లోని న్యూ బ్యాంక్ కాలనీలో ఉన్న ప్రమోద్ స్వగృహానికి ఇన్స్పెక్టర్ జనరల్ చంద్రశేఖర్ రెడ్డి చేరుకొని నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. అనంతరం అధికారిక లాంఛనాల మధ్య ప్రమోద్ అంత్యక్రియలు నిర్వహించారు. అడిషనల్ డీసీపీ బస్వారెడ్డితో పాటు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఏసీపీలు, నగర సర్కిల్ ఇన్స్పెక్టర్లు , ఎస్సైలు, పోలీస్ వెల్ఫేర్ సంఘం ప్రతినిధులు, భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు.

**సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించిన ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ లో గల నడి రోడ్డుపై ఒక నేరస్తుడి చేతిలో హత్యకు గురైన సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ భౌతిక కాయానికి ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి నివాళులు అర్పించారు. కుటుంబాన్ని కంఠేశ్వర్ బ్యాంకు కాలనీలోని ఆయన నివాసం వద్ద ఐజీపీ మీడియాతో మాట్లాడుతూ సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య దురదృష్టకరమన్నారు.ఈ ఘటన తమను తీవ్రంగా కలిసి వేసిందన్నారు. సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి అన్ని విధాలుగా పోలీస్ శాఖ నుండి ఆదుకుంటామని నేరస్తుడు అయిన రియాజ్ మహారాష్ట్ర సరిహద్దుల్లోకి పరి పోయాడని సమాచారం మేరకు పోలీసులు 9 బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు అతి త్వరలో నేరస్తుని పట్టుకుంటామన్నారు.

**సీసీఎస్ కానిస్టేబుల్ హత్యపై డిజిపి సీరియస్**

నిజామాబాద్ సిసిఎస్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నప్రమోద్ ను హత్య చేసిన సంఘటనపై రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి సీరియస్ అయ్యారు. సిన్సియర్ గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ప్రమోద్ మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. వాహనాల దొంగతనాలను, చైన్ స్నాచింగ్ నేరాలను చేస్తున్న నిందితుడు షేక్ రియాద్ ఆచూకీ సమాచారం లభించిన వెంటనే పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తీసుకొస్తున్న కానిస్టేబుల్ ప్రమోద్ ను కత్తితో పొడిచి హత్య చేసి పరారైన నిందితున్ని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ను ఆదేశించారు. మల్టీ జోన్ బి1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డిని సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించాలని, వారికి అవసరమైన సహాయం చేయాలన్నారు. లభించిన ఆధారాలను బట్టి గాలింపు చేపట్టాలని, నిందితుడిని వెంటనే పట్టుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు కొనసాగుతుందని డిజిపి తెలియజేశారు.

# కార్యకర్తల అభిప్రాయం మేరకే కాంగ్రెస్ నాయకుల నియామకం

ఏఐసీసీ అబ్బర్వర్ డా. అంజలి నింబాల్కర్..

**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం ఉప్పల్ మున్సిపల్ పరిధిలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షుడు నియామకం కోసం కార్యకర్తల అభిప్రాయం మేరకే పార్టీ నాయకుల నియామకం జరుగుతుందని ఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్ పేర్కొన్నారు. పార్టీ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్గాంధీల ఆలోచన మేరకు ప్రజాస్వామ్య బద్ధంగా నాయకత్వ నియామకం జరుగుతుందన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడి నియామకం కోసం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జీ మందుముల పరమేశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఉప్పల్లోని శ్రీరస్తు ఫంక్షన్హాల్లో జరిగిన సమావేశానికి ఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్ విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బూత్ స్థాయి నుంచి పై వరకు అందరి అభిప్రాయాలకు తీసుకున్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ ,చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్శివమణి ,డివిజన్అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,ఎస్ సి సెల్,ఓ బి సి సెల్ నాయకులు ఉప్పల్ నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు

# శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధి వరకు మహా పాదయాత్ర

శ్రీనివాసులుజి

గురుస్వామి పలుగుట్ట



**అక్షర విజేత చేవెళ్ల :** చేవెళ్ల మండలం పల్గుట్ట గ్రామ అయ్యప్ప స్వాములు ధర్మశాస్త్ర శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధి వరకు మహా పాదయాత్రగా శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో పలుగుట్ట ఆంజనేయస్వామి దేవస్థానం నుండి శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధి వరకు మహా పాదయాత్రగా మల్గారి శ్రీనివాస్ రెడ్డి కేశపల్లి శ్రీనివాస్ రెడ్డి జైన రామ్ రెడ్డి నరసింహారెడ్డి తదితర స్వాములు బయలుదేరడం జరిగింది ఈ పాదయాత్ర బృందం శనివారం వనపర్తి జిల్లా శ్రీ కౌండిన్య గోత్ర బాచుపల్లి ఆంజనేయ స్వామి దేవస్థానం చేరుకోవడం జరిగింది ఈ సందర్భంగా చేవెళ్ల మండలం కేసారం గ్రామానికి చెందినటువంటి కృష్ణ పాదయాత్ర చేస్తూ వస్తున్న అయ్యప్ప స్వాములకు బిక్షా కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈసందర్భంగా గురుస్వామి శ్రీనివాస్ మాట్లాడుతూ కృష్ణ స్వామికి ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మల్గారి శ్రీనివాస్ రెడ్డి కేశపల్లి శ్రీనివాస్ రెడ్డి జైన రామ్ రెడ్డి నరసింహారెడ్డి తదితర స్వాములు అయ్యప్ప స్వామి వేడుకున్నారు

# బీసీలకు 42 శాంతం రిజర్వేషన్ సాధనకై బిసి, జేఏసీ బంద్ విజయవంతం




**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల నియోజకవర్గం లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి గోటూరి చరణ్ గౌడ్ శనివారం తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చిన బీసీ సంఘాలకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్ సంఘం ల తో పాటు వందలాదిమంది బీసీ సంఘాల, వామపక్ష పార్టీలు, విద్యార్థి సంఘాలు, లతోపాటు మొయినాబాద్ మున్సిపల్ ఉన్నటువంటి విద్యాసంస్థలన్నీ కూడా బంద్ చేయించారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బీసీ సంఘం బంధు చేవెళ్ల,మొయినాబాద్ మున్సిపల్ లలో సంపూర్ణంగా నిర్వహిస్తున్నామని. వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం చేసుకొని బీసీలకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఇటీవల నేరేడుచర్ల రాంపురంలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు, దుస్తులు, బియ్యం,నిత్యావసర సరుకులు పంపిణీ

దుర్గం ప్రభాకర్ కరుణ




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** స్థానిక నేరేడుచర్ల మండల కేంద్రం లోని రాంపురంలో ఇటీవల కాలంలో ప్రమాద వశత్తు కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో శ్రీరాముల వెంకటేశ్వర్లు నాగమ్మ (బుడబురకాల) వాళ్ళ ఇల్లు లోపల వస్తువులు, దుస్తులు, మొత్తం కాలి బూడిదై దాదాపు అందదు ఒకటి యాభై లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందనీ,ఈ సందర్భంగా రాపోల్ నవీన్ మాట్లాడుతూ వీళ్ళు నిరుపేద కుటుంబం వారి యొక్క స్థితి గతులు చూసి హృదయం కలిచివేశిందని పేద కుటుంబం రెక్కడితేనే డొక్కాడుద్దని, చాలా విచారం వ్యక్తం చేశారు.ఆ రోజు శ్రీరాముల వెంకటేశ్వర్లు పాపను సూర్యాపేట హాస్టల్ లో చేర్పించడానికి వెళ్లగా భార్య శ్రీరాముల నాగమ్మ కూలిపనులకు వెళ్లిందని, వారికి నలుగురు సంతానం ఇద్దరు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు పెద్ద పాప శ్రావణి (20),గోపి (18) సంధ్య (14) చిన్న బాబు అశోక్ (10) కాగా చిన్న బాబు బజారులో పిల్లలతో ఆడుకుంటున్నారు అనీ, దేవుని వలన ఎవరికీ ప్రాణ హాని జరుగలేదని అన్నారు.ఈవిషయం తెలుసుకున్న బేతెస్థ పౌండషన్ చైర్మన్ దుర్గం కరుణ శ్రీ ప్రభాకర్ దుప్పట్లు, దుస్తులు, బియ్యం,కిరాణా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో రాపోల్ నవీన్, మాతంగి పీటర్, బుడిగే నాగరాజు, పోలకట్ల ధర్మయ్య, తక్కెళ్ళ నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# దండారి ఉత్సవాల్లో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్




**అక్షరవిజేత,బోథ్ :** అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని యాపాల్ గూడ మరియు రోల్ మామడ గ్రామంలో నిర్వహించిన, దండారి ఉత్సవాల్లో, ముఖ్య అతిథిగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పాల్గొనీ, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ కి గ్రామస్తులు సంప్రదాయ బద్ధంగా ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన దండారి బృందాలతో గుస్సాడి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్, దేవరి, మహాజన్ మరియు గ్రామస్తులు మహిళలు, గుస్సాడిలు మరియు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, కుమారి పాక్స్ చైర్మన్ మందుల రమేష్, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్, బోథ్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు బద్దం పోత రెడ్డి, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, బోథ్ ఆత్మ డైరెక్టర్ మునీర్ అహ్మద్, సాబ్లే అందు సింగ్, నాయకులు మురళి గౌడ్, యండి సద్దాం, జితేందర్ సోలంకి, మండల యువజన అధ్యక్షుడు సోసయ్య హీరా సింగ్,సోలంకి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వల్ల నిండు గర్భిణీ మృతి

ఎలాంటి పరీక్షలు చేయకుండా ఇంజక్షన్ ఇవ్వడంలో వికటించింది.

మానస మృతితో గ్రామంలో విషాద ఛాయలు.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంతో నిండు గర్భిణీ మృతి చెందిన సంఘటన మంచాలలో చోటుచేసుకుంది. లింగంపల్లి గ్రామానికి చెందిన పంతంగి మనసా భర్త మధు 7 నెలల గర్భవతి శుక్రవారం సుమారు 10:30 గంటల సమయంలో మంచాల మండలలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి ఐరన్ ఇంజక్షన్ కోసం వెళ్ళింది. అక్కడున్న డాక్టర్, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఆమెకు ఎలాంటి బీపీ, హెల్త్ కండిషన్ చెక్ చేయకుండా ఇంజక్షన్ ఇవ్వడంతో ఇంజక్షన్ వికటించింది. దీనితో ఆమెను ఇబ్రహీంపట్నం ఆసుపత్రికి తీసుకువెళ్లారు, పరిస్థితి విషమించడంతో అక్కడనుండి ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం తుదిశ్వాస విడిచింది. విషయం తెలుసుకున్న బంధుమిత్రులు, లింగంపల్లి గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆస్పత్రి వద్ద నిరసన తెలియజేస్తూ ధర్నా నిర్వహించారు.

# బీసీ జేఏసీ బంద్ సంపూర్ణం

మద్దతు తెలిపిన అన్ని పార్టీల నాయకులు




**అక్షర విజేత: చిగురుమామిడి:** స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా కూడా బీసీలు రాజకీయంగా, విద్యాపరంగా,ఉపాధి పరంగా, అభివృద్ధి పరంగా, హక్కుల పరంగా వెనుకబడి ఉన్నారు అలాంటి బీసీలకు రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ ను వెంటనే అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం చిగురుమామిడి మండల కమిటీ ఆధ్వర్యంలో బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల బీసీ కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలలు, వాణిజ్య సముదాయాలు, బ్యాంకులు, పెట్రోల్ బంకులు బందు చేయించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్,చిగురుమామిడి మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి, జిల్లా కార్యదర్శి చేల్పూరి విష్ణుమాచారి, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు మార్క రాజ్ కుమార్, మండల యూత్ అధ్యక్షులు గుడిసే మల్లికార్జున్, కార్యదర్శి గంగుల లింగం, ఆయా గ్రామాల అధ్యక్షులు సిరవేణి సంపత్, పెసరి శ్రీనివాస్,కందుకూరి శ్రీనివాస్,బరిగెల సదానందం,కూన తిరుపతి, గందె సాయి కృష్ణ,సుధగోని రాజు,బింగి రాజశేఖర్, శ్రీరాముల రాజు, దంచునోజు చంద్రశేఖర్, పెసర మొగిలి,ముసాపూరి సంపత్ బీసీ నాయకులు పెసరి శ్రీనివాస్, పైడిపల్లి ఆంజనేయులు, బొమ్మగాని కృష్ణ, చిట్టంపల్లి మహేందర్, నాంపల్లి సురేష్, కంది రమేష్, శ్రీమూర్తి శ్రీనివాస్, బొల్లబత్తిని శ్రీకాంత్, గైని తిరుపతి, కక్కర్ల వెంకటేశ్వర్లు, నునుగొప్పల కళ్యాణ్ వీరితో పాటు వివిధ పార్టీల నాయకులు కూడా బీసీ బంద్ కు మద్దతు తెలిపి బంద్ లో పాల్గొన్నారు

# బిసి రిజర్వేషన్ బిల్లు రాజ్యాంగ సవరణకై తెలంగాణ రాష్ట్ర బంద్

బిసి రిజర్వేషన్ బిల్లు అమలు కొరకు రాజ్యాంగ సవరణ కై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేయాలి

సీపీఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకురాలు వై గీత.



**అక్షర విజేత చేవెళ్ల :** రాష్ట్ర గవర్నర్ కానీ అటు కేంద్ర ప్రభుత్వం కానీ పట్టించుకోకపోవడం వల్ల నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లుగా బీసీ ప్రజానీకం పరిస్థితి ఉన్నదని సీపీఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకురాలు వై గీత.అన్నారు జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు వివిధ రాజకీయ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలు గానే కొనసాగుతున్నారు కానీ రాజ్యాధికారం వైపు ప్రయాణించడం లేదు. రిజర్వేషన్ల అమలుతో నైనా బీసీలు అభివృద్ధి చెందే అవకాశం ఉన్నప్పటికీ అధికారంలో ఉన్న పాలకవర్గ పార్టీలు అందుకు కృషి చేయడం లేదు. బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కై రాజ్యాంగ సవరణ చేసి తమ సామాజిక బాధ్యతను నిరూపించుకోవాలన్నారు


# కార్యకర్తల అభిప్రాయం మేరకే కాంగ్రెస్ నాయకుల నియామకం

ఏఐసీసీ అబ్బర్వర్ డా. అంజలి నింబాల్కర్..

**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం ఉప్పల్ మున్సిపల్ పరిధిలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షుడు నియామకం కోసం కార్యకర్తల అభిప్రాయం మేరకే పార్టీ నాయకుల నియామకం జరుగుతుందని ఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్ పేర్కొన్నారు. పార్టీ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్గాంధీల ఆలోచన మేరకు ప్రజాస్వామ్య బద్ధంగా నాయకత్వ నియామకం జరుగుతుందన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడి నియామకం కోసం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జీ మందుముల పరమేశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఉప్పల్లోని శ్రీరస్తు ఫంక్షన్హాల్లో జరిగిన సమావేశానికి ఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్ విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బూత్ స్థాయి నుంచి పై వరకు అందరి అభిప్రాయాలకు తీసుకున్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ ,చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్శివమణి ,డివిజన్అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,ఎస్ సి సెల్,ఓ బి సి సెల్ నాయకులు ఉప్పల్ నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు





## కుర్చీ గుర్తుకు ఓటు వేసి విద్యావంతులను ఎన్నుకోవాలి

మంచి కోసం మార్పు ఎంతో అవసరం

భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆదివారం జరిగే పద్మశాలి సంఘం ఎన్నికల్లో అధ్యక్ష పదవిలో నిలబడ్డ విశ్రాంత ఉపాధ్యాయులు సమాజ సేవకులు బోలిబత్తుల దేవదాసు కి కుర్చీ చిత్రాని అవాలతో అద్భుతంగా చిత్రించి శనివారం సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో కుర్చీ చిత్రాన్ని ఆవిష్కరించి అందజేశారు. శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్పు అనేది ఉండాలన్నారు. గజ్వేల్ పట్టణానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయులు బోలిబత్తుల దేవదాసు సేవలు సమాజానికి, యువతకు అవసరం అన్నారు. కుర్చీ గుర్తుకు ఓటు వేసి మంచి విద్యా వంతులు అయినటువంటి బోలిబత్తుల దేవదాసు వారి బృందాన్ని ఎన్నుకోవాలని ఈ సందర్భంగా యువతి, యువకులకు, విద్యా వంతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## గిరిజన తండాలో మంచినీటి సమస్యను పరిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు!

ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని లచ్చిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని శివయ్య గూడెం తండాలో మంచినీటి సమస్యతో మహిళలు బాధపడుతున్నారని శివయ్య గూడెం తండా గిరిజనులు మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్ దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామపంచాయతీలో నిధుల కొరత ఉందని, ఏ విధంగానైనా మంచినీటి సమస్యను పరిష్కరించగలరని విజ్ఞప్తి చేశారు. గిరిజనుల కోరిక మేరకు తన సొంత నిధుల నుండి 10000 వేల రూపాయలు ఖర్చు చేసి మోటార్ ను బాగు చేయించడంతోపాటు కొత్త సాటర్ను గిరిజనులకు ఇప్పించారు. ఈ సందర్భంగా వారు గిరిజనులు చాలా సంతోషించారు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పరి ఆంజనేయులు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడం నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు మరింత ఎక్కువగా సేవ చేసే అవకాశం కల్పించాలని గ్రామపంచాయతీ ప్రజలకు ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.

## కానిస్టేబుల్ ప్రమోద్ మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ లో నిన్నటి రోజు రౌడీషీటర్ చేతిలో హత్యకు గురైన సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైతే రౌడీ మూకలు ఈ హత్య వెనుక ఉన్నాయో వారిని వెంటనే శిక్షించాలని జిల్లా సీపీని ఆదేశించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం పట్ల సానుభూతి తెలియజేస్తూనే దానికి కారకులైన వారిని శిక్షించాలని ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేస్తూ వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు.



## బీసీ బంద్ కు మద్దతుగా జర్నలిస్టుల ర్యాలీ






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ బీసీ జేఏసీ చేపట్టిన రాష్ట్ర బంద్ కు నిజామాబాద్ జర్నలిస్టులు మద్దతు తెలిపారు. శనివారం తెలంగాణ రాష్ట్ర బంద్ కు జర్నలిస్టులు సంఘీభావం తెలుపుతూ నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రెస్ క్లబ్ నుంచి ప్రారంభమైన జర్నలిస్టుల ర్యాలీ ధర్నాచౌక్ వరకు సాగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అంతడ్పుల రామకృష్ణ, బైర శేఖర్ లు మాట్లాడుతూ బీసీల జనాభా దామాషా ప్రకారం వారికి దక్కాల్సిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనన్నారు. తెలంగాణలో ప్రభుత్వం బీసీల కులగణన చేసి అశాస్త్రీయంగా జీవోలు ఇవ్వడంతో వాటిని న్యాయస్థానాలు తోసిపుచ్చాయన్నారు. ప్రభుత్వాలు తలుచుకుంటే జీవోలు అమలు అనేవి సాధ్యమేనన్నారు. ఇప్పటికే చాలా జీవోలు ప్రజల అవసరాలకన్నా వారి రాజకీయ అవసరాల కోసం వచ్చాయని వాటికి లేని అడ్డంకులు బీసీ రిజర్వేషన్లకు ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు పాల్గొన్నట్లుగానే సామాజిక కోణంలో బీసీలకు జర్నలిస్టులకు మద్దు తెలుపుతున్నామన్నారు. ఈ ర్యాలీలో జర్నలిస్టులు జమలా పూర్ గణేష్, పాకాల నర్సింలు, సుభాష్ వాగ్మారే, తాళ్ళ శ్రీధర్, రాజేష్, శ్రీకాంత్, కృష్ణ, షేక్ హైమద్, టి.ప్రకాశ్ రావు, పబ్బ భూమేష్, ఆమందు ప్రవీణ్, శ్రీను, విజయ్ తదితరులున్నారు.

## వాటర్ పైపు లైన్ మరమ్మత్తు..

సుఖ ప్రయాణం,నీటి వృదాకు చేక్





**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఐదు రోజులుగా ఏడతెగకుండా నీళ్లు రోడ్డు పైకి రావడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారి, ప్రయాణకుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారడం తో స్థానిక ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు స్పందించారు .సమస్య పరిష్కారం కోసం వాటర్ వర్క్స్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. పైప్ లైన్ మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరడం తో మరమ్మత్తు పనులు చేపట్టారని ఆయన తెలిపారు. ఒక ఏసీపీ స్థాయి అధికారి మాట్లాడితే తప్పా వాటర్ వర్క్స్ అదికారులు స్పందించే పరిస్థితి లేదని తెలుస్తుంది. అధికారులు నిద్రమత్తులో ఉన్నారని స్పష్టంగా అర్థం అవుతుంది. ఇక సామాన్య ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తారా? అన్న అనుమానం తలెత్తుతుంది. హస్మాత్ పేట్ కు నీళ్లు సరఫరా చేసే వాటర్ పైపని అధికారులు తెలిపారు. రెండు రోజుల్లో పనులు పూర్తి చేసి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూస్తమన్నారు.

## బిచ్కుంద కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ పై ధర్నా, రాస్తారోకో





**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద బీసీ రిజర్వేషన్ పై ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు. బైక్ లపై ర్యాలీ నిర్వహించి, దుకాణాలను స్వచ్చందంగా బంద్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ 42% బిల్లుకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకంగా ఉందని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం బీసీలపై తమ వైఖరిని మానుకోవాలన్నారు. బీసీ బిల్లుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ కట్టుబడి ఉందన్నారు. అధిక జనాభా ఉన్న బీసీలకు రిజర్వేషన్లు వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలన్నారు. లేకపోతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలు మరింత ఉధృతంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంగాధర్, ఉపాధ్యక్షులు రవి పటేల్, పట్టణ అధ్యక్షులు సాహిల్ సెట్, మార్కెట్ డైరెక్టర్ సాయిని అశోక్, సీనియర్ నాయకులు నాగ్నాథ్, వెంకట్ రెడ్డి, అసద్ అలీ, సురేష్ గోండ, గౌస్ సెట్, మాజీ మార్కెట్ చైర్మన్ నాగ్నాథ్ పటేల్, నౌష నాయక్, బొగడ మీది సాయిలు, ఖలీల్, సాయిని బస్వరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి నాయకుల ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ పై నిరసన కార్యక్రమం




**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని జుక్కల్ చౌరస్తా వద్ద తెలంగాణ జాగృతి నాయకులు బిసి రిజర్వేషన్ కొరకు నిరసన కార్యక్రమం తెలియజేసి దుకాణాలను బందు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని పేర్కొన్నారు. అధిక జన సంఖ్య ఉన్న బీసీలకు రిజర్వేషన్ కల్పించడంపై ప్రభుత్వాలు మొండి వైగిరి మానుకోవాలన్నారు. రిజర్వేషన్ కల్పించకుంటే జాగృతి ఆధ్వర్యంలో తెలంగాణ మొత్తం రాస్తారోకోలు, ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి జుక్కల్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజశేఖర్, రాష్ట్ర నాయకులు ఉడుత వార్ సురేష్ గౌడ్, బాల్రాజ్ సార్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మణ్, ఆదిల్, రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఆకుల రాంకిషన్ సేవలు చిరస్మరణీయం

మెదక్ జిల్లా డీఈఓ రాదాకిషన్



**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండల పరిధిలోని నాగసానిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల రాంకిషన్ సేవలు చిరస్మరణీయమని మెదక్ జిల్లా డీఈఓ రాదాకిషన్ అన్నారు. రాంకిషన్ పదవీ విరమణ కార్యక్రమం నాగసానిపల్లి ఉన్నత పాఠశాలలో నజీరుద్దీన్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డీఈవో రాదాకిషన్ ప్రసంగిస్తూ నాలుగు దశాబ్దాల సుదీర్ఘమైన తన సర్వీస్ లో ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చి దిద్దారని, అనేక సామాజిక కార్యక్రమాల ద్వారా ఎన్నో అద్భుతమైన సేవలు అందించారని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,కొండల్ రెడ్డి,నీలకంఠం, పీడీ ఆనందం,డాక్టర్ చంద్రశేఖర్,మధుమోహన్ పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు,మండల ఉపాధ్యాయులు,కుటుంబ సభ్యులు,మిత్రబృందం పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్,అశోక్ కుమార్ నర్సిములు సిద్దేశ్వర్, రేఖ ముజీబ్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ లో బీసీ జేఏసీ రాష్ట్ర బంద్ విజయవంతం

బీసీ బందుకు సహకరించిన పోలీసు వ్యవస్థకు దుకాణదారులకు వాహనదారులకు ధన్యవాదాలు తెలిపిన నాయకులు..



**అక్షర విజేత, కాప్రా జవహర్ నగర్ :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ లో పిడికిలి బిగించి కలిసికట్టుగా ఏకతాటిపై వచ్చిన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బీసీ కుల పెద్దలు, బీసీకుల సంఘాలు, బీసీ బిడ్డలు,పార్టీలకు అతీతంగా బీసీ జేఏసీ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేసిన జవహర్ నగర్ బీసీ కులసంఘల నాయకులు, బీసీ బిడ్డలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, ఈ బందును విజయాంతం చేసిన వారందరికీ బిజెపి పార్టీ నుంచి ధన్యవాదాలుతెలియజేసుకుంటున్నాముఈ బందుకు సహకరించిన పోలీస్ వ్యవస్థకు,దుకాణదారులకువాహనదారులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.ఓట్లు మావిసీట్లు మావి42 శాతం బీసీల రిజర్వేషన్లు అమలు చేయాలి జ్యోతిరావు పూలే ఆశయాలు నెరవేర్చాలిబీసీల ఐక్యత వర్ధిల్లాలిరంగుల శంకర్ నేతరాష్ట్ర అధికార ప్రతినిధి బిజెపి ఓబీసీ మోర్చా.

## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సంపూర్ణ బంద్



**అక్షర విజేత,గణపురం: :** గణపురం మండలం కేంద్రంలో బీసీ జేఏసీ వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపి స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్న విద్యాసంస్థలు,పట్టణవ్యాపారవెత్తలు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ పోతర్ల మల్లికార్జున్ యాదవ్ ,మండల కన్వీనర్ బత్తిని శివ శంకర్ గౌడ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, బీసీ జేఏసీ జిల్లా యువజన నాయకులు పోశాల మహేష్ గౌడ్, మాజీ గౌడ సంఘం అధ్యక్షులు మార్క కుమార్ గౌడ్, జిల్లా యువజన నాయకులు ఓరుగంటి కృష్ణ, బీసీ సంఘం నాయకులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు చాడకిష్టస్వామి, కళాకారుల సంఘం జిల్లా నాయకులు ఇంజపెల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రత్నం రవి, డీఎస్పీ జిల్లా కార్యదర్శి కండె రవి, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్, ముదిరాజ్ యువ నాయకులు బోళ్ళ శ్రీకాంత్,రజక సంఘం జిల్లా నాయకులు నేరెళ్ల రాజు, ఏగోళం రమేష్ గౌడ్, కాంబత్తుల ప్రభాకర్, మైనార్టీ జిల్లా నాయకులు సైదు, మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య, బొడిగ సుధాకర్ గౌడ్, డీఎస్పీ మండల కన్వీనర్ కుర్రి స్వామినాథన్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతు

సంపూర్ణ మద్దతు తెలిపిన పట్టణ బీసీ న్యాయవాదులు

విధులు బహిష్కరించి నిరసన తెలిపిన న్యాయవాదులు



**అక్షర విజేత షాద్నగర్ :** తెలంగాణలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా బీసీ సంఘాలు తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో, బీసీ సంఘాలకు తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ బిజెపి బీఆర్ఎస్ పార్టీలు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతూ బంద్ కార్యక్రమంలో పాల్గొని తమ నిరసనల గళాన్ని వినిపిస్తుండడంతో, షాద్ నగర్ పట్టణంలోని కోర్టు కాంప్లెక్స్ లో కూడా బీసీ న్యాయవాదులు మరియు ఇతర న్యాయవాదులతో కలిసి విధులు బహిష్కరించి బీసీ బందుకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో న్యాయవాదుల పాత్ర, న్యాయవాదుల పోరాటం ఎంతో విశేషమైనదంటూ, అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే వరకు బీసీ న్యాయవాదులందరూ, ఇతరులందరిని కలుపుకుని ప్రభుత్వాలు దిగివచ్చి 42% రిజర్వేషన్ అమలు చేసేంతవరకు పోరాటం కొనసాగించాలని, రిజర్వేషన్లు అమలు విషయంలో అందరూ కలిసికట్టుగా ఉండాలని తెలంగాణ బంద్ కు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ చీపిరి చంద్రశేఖర్ యాదవ్, బెన్నూరి చంద్రయ్య, ఎం. శ్రీధర్ గౌడ్, సిద్దెల శ్రీనివాస్, తెలుగు మల్లయ్య, టి. శ్రీనివాస్, చెట్ల శంకర్, నరేంద్ర నాథ్, బొమ్మగళ్ల రమేష్,శ్రీకాంత్ గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు..

## బీసీల పట్ల ముసలి కన్నీరు కాకపోతే నామినేట్ పోస్టులో ఎందుకు బీసీలకు స్థానం కల్పించడం లేదు

42% రిజర్వేషన్స్ అంటూ బీసీలను మోసం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు

ఎన్నికల లబ్ధి కోసమే బిజెపి, కాంగ్రెస్ దొంగ నాటకాలు.

దొంగే, దొంగ దొంగ అని అరిసినట్టుంది వాళ్ళ వ్యవహారం.



**అక్షర విజేత షాద్నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట మండల కేంద్రంలో మరియు కొత్తపేటలో బీసీ సంఘాల బంద్ కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతిస్తూ ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు. కొత్తపేట మాజీ సర్పంచ్ కామ్లెకార్ నవీన్ కుమార్ మాట్లాడుతూ...బీసీలను మభ్య పెట్టడానికే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకమాడుతుంది, కేంద్రంలో బిజెపి పార్టీ బూటకమాడుతుందని అన్నారు. బీసీ ప్రజల ఆత్మగౌరవంతో చెలగాటం ఆడొద్దని కాంగ్రెస్ ప్రభుత్వన్నీ హెచ్చరించారు. స్థానిక ఎన్నికలతోపాటు రిజర్వేషన్లు విద్యా, ఉద్యోగాలో, కాంట్రాక్టు రంగంలో కూడా ప్రత్యేక రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని కోరారు. బీసీల పట్ల ముసలి కన్నీరు కాకపోతే నామినేట్ పోస్టులో ఎందుకు బీసీలకు స్థానం కల్పించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం జీవోలు ఇస్తుంది, కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుంది, బీసీల మీద ప్రేమ ఉన్నట్లు, ధర్నాలలో కాంగ్రెస్, బిజెపి నాయకులు,పాల్గొనడం ఏంటని, అడ్డుపడింది మీ ప్రభుత్వాలే కదా అని ఏద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుమల రెడ్డి శ్రీనివాస్, మామిడి యాదయ్య గౌడ్, జమాల్ ఖాన్, కుమార్ గౌడ్, బైకాని శేఖర్, జగన్ రెడ్డి, కృష్ణ, గణేష్ గౌడ్, సజీత్, మహేందర్ రెడ్డి, వై.సురేష్, శ్రీహరి, వెంకటయ్య, నరేష్ యాదవ్, కుంటి లక్ష్మయ్య, గోపాల్, గంజాయి దశరథ, మురళి,ధన్నడి కృష్ణ, రమేష్ యాదవ్, బ్రహ్మాచారి, విజయ్, అల్లే సంతోష్, చుక్క శ్రీను, రమేష్, కొండి రమేష్, అరుణ్, శ్రీను,భాను, అశ్రఫ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ జాక్ నాయకులు విష్ణు, మైపాల్ తదితరులు పాల్గొన్నారు...

## మేమెంతో మాకంత

బీసీలలో ఐకమత్యం రావాలి... చైతన్యం కావాలి

ముదిరాజ్ సంఘం తాలుక యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్



**అక్షర విజేత షాద్నగర్ :** షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ బీసీ బందు సంఘీభావంగా మన హక్కులు మన రాజ్యాధికార దిశగా మేమెంతో మాకంత అనే నినాదంతో బీసీల ఐక్యమత్యంతో రాబోవు కాలంలో ఒక దిక్సూచిగా బీసీలు చైతన్యం కావాలని ముదిరాజ్ సంఘం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు మంగ వెంకటేష్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు చెట్ల జంగయ్య నల్లమోని బిక్షపతి , జనరల్ సెక్రెటరీ పూజారి మల్లేష్ ముదిరాజ్, జ సెక్రెటరీ రమేష్, గౌరవ సభ్యులు పిట్టల అంజయ్య యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్ యువత ఉపాధ్యక్షులు మంగ అశోక్ ముదిరాజ్ , కూతల వేణుగోపాల్, కోశాధికారి కొండ యాదయ్య, లీగల్ అడ్వైజర్ గుంటి శంకర్ చెక్కల శ్రీనివాస్ మూర్తి, శ్రీశైలం మన పట్టి ప్రదీప్ కుమార్,అజయ్ కార్తీక్, మరియు, బీసీ నాయకులు ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నాగారంలో స్వచ్ఛందంగా బంధు ప్రకటించిన జై నాయి బ్రాహ్మణ సహకార సంఘం

42%శాతం రిజర్వేషన్ సాధన కోసం అద్యక్షులు బాలకిషన్, కార్యదర్శి తుకారాం ఆధ్వర్యంలో కార్యక్రమం..




**అక్షర విజేత, కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ బీసీలకు 42%శాతం రిజర్వేషన్ కల్పించాలని నాగారం మున్సిపాలిటీ లో నీ జై నాయి బ్రాహ్మణ సహకార సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి బాలకిషన్ (బాలు) నాయి ,ప్రధాన కార్యదర్శి మోతే తుకారాం నాయి అద్వర్యం లో నాయి బ్రాహ్మణలు స్వచ్ఛందంగా షాపులు ముసి మద్దతు తెలపడం జరిగింది. సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి బాలకిషన్ (బాలు) నాయి మాట్లాడుతు.. బి సి లను తరతర లుగా అగ్రా కుల వర్గాలు మోసం చేస్తూ వస్తున్నాయి.రాజకీయ,ఉద్యోగ రంగాలలో బీసీ లకు రావాల్సిన వాటాను రాకుండా అడ్డుకుంటున్నాయి. మనకు స్వతంత్రం వచ్చి దాదాపు 80 సంవత్సరాలు కావొస్తోంది. అయినా ఇంకా అగ్రా వర్ణాల చేతిలో కీలు బొమ్మలమయ్యమాని , ఇకనైనా మేల్కొని 42% రిజర్వేషన్ నూ సాధించుకొనుటకు మన జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్. కృష్ణయ్య పిలుపు తో రాష్ట్ర బందు కార్యక్రమంలో మా నాయి బ్రాహ్మణ సహకార సంఘం వంతుగా సంఘం మొత్తం స్వచ్ఛందంగా షాపులు ముసి నిరసన తెలిపాము అని నాగారం మున్సిపాలిటీ నాయి బ్రాహ్మణ సహకార సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి బాలకిషన్ (బాలు) నాయి తెలిపారు.

## తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు శివంపేట మండలంలో బీసీ బంద్!

సంపూర్ణ మద్దతుతెలిపిన నాయకులు!!





**అక్షర విజేత, శివంపేట :** సోంపేట మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు పిసి బందును విజయవంతం చేశారు. అందులో భాగంగా శివంపేట మండల కేంద్రంలో నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారిపై ధర్నాను నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంపూర్ణ మద్దతు తెలిపారు. అంతకుముందు బీసీ బంద్ కు సహకరించవలసిందిగా దుకాణదారులను వ్యాపారస్తులను కోరడంతో తమ తమ దుకాణాలను మూసివేసి బీసీబందుకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల తాజామాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మెదక్ జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులుమన్సూర్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, శివంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజి పేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, గ్రామ తెరాస అధ్యక్షులు ముద్దగల లక్ష్మీ నరసయ్య ముదిరాజ్, మరియు మండలంలోని వివిధ గ్రామాల తెరాస నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బందు లో పాల్గొన్న సాగర సంగం సభ్యులు

**42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోతే ఎన్నికలకు వెళ్ళవద్దు..**

**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని బిసి హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బిసి బంద్‌కు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో సగర సంఘం భారీ మద్దతు తెలిపింది. నాగారం, ఈసీఐఎల్, కుషాయిగూడ డిపో, నేరేడ్మెట్ ప్రధాన కూడలుల వద్ద శనివారం ఉదయం నుంచే సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరి బంద్ విజయవంతం చేశారు. సగర సంఘం నాయకులు చేతబట్టిన ప్లకార్డులు, నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది.ఈ సందర్భంగా సగర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొరక్క సత్యం సాగర్ మాట్లాడుతూ,"రాష్ట్రంలోని బిసి వర్గాలు చాలా కాలంగా 42 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నాయి. ప్రభుత్వం ఈ డిమాండ్‌ను నిర్లక్ష్యం చేస్తూ ఎన్నికలకు వెళ్లాలని ప్రయత్నిస్తే మేము ఊరుకోము. బిసి రిజర్వేషన్లను అమలు చేయకపోతే ఎన్నికలను అడ్డుకుంటాం" అని హెచ్చరించారు."బిసి వర్గాలు ఈ రాష్ట్ర నిర్మాణంలో, అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయి. అయితే వారిని అధికారంలో భాగస్వామ్యం చేయడంలో ఎప్పుడూ వెనుకబడి ఉన్నారు. ఇకపై తగిన గౌరవం రాకుండా మేము మౌనంగా ఉండము" అని స్పష్టం చేశారు.జిల్లా నాయకుల సమగ్ర భాగస్వామ్యంతో కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి. నరసింహ సాగర, అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నాగారం అధ్యక్షులు క్యాసాని రాజు సగర, ప్రధాన కార్యదర్శి చెన్నయ్య సగర, మల్కాజ్గిరి నగర సంఘం అధ్యక్షులు కృష్ణ సగర, చందు సగర, సురేష్ సగర, భరత్ నగర్ సగర సంఘం నాయకులు ఈ. అంజనేయులు సగర, ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి సగర, ఉపాధ్యక్షులు బాలరాజ్ సగర, లక్ష్మణ్ సగర, నాగారం సగర సంఘం నాయకులు శేఖర్ సగర, రాము సగర, వెంకటేష్ సగర తదితరులు పాల్గొన్నారు.అందరూ బిసి రిజర్వేషన్ల అమలుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ నినాదాలు చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శాంతియుతంగా బంద్‌ను నిర్వహించారు.ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని నిర్ణయం సమావేశం ముగిసిన అనంతరం, సగర సంఘం నాయకులు భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. బిసి రిజర్వేషన్ల అమలు ప్రభుత్వం త్వరగా స్పందించకపోతే, జిల్లా కేంద్రాల్లో ధర్నాలు,కలెక్టరేట్ ముట్టడులు, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.సగర సంఘం నాయకులు అన్ని బిసి సంఘాలను ఐక్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.



## మండలంలో బీసీ రిజర్వేషన్ బంద్ ప్రశాంతం

**బిసిలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు బీసీ ప్రజల హక్కు**





**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నంబావి మండల కేంద్రంలోని బీసీ రిజర్వేషన్ బందులో భాగంగా బీసీ నాయకుడు దేగ శేకర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీ ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్, బిజెపి పార్టీ ల నైజం అని అన్నారు. కామారెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరెషన్ పేరుతో బీసీలకు 42% స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచింది. ఈ హామీలను 9వ నెంబర్ జీవో కింద అమలు చేస్తున్నామని ప్రజలను మభ్యపెడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి ఈ జీవో అమలు కాదని తెలిసి కూడా ప్రజలను గందరగోళానికి గురి చేసి బీసీల ఓట్లు దండుకోవడం కోసమే ఇదంతా డ్రామాలు అడుతున్నారు అని బీసీ నాయకుడు దేగ శేఖర్ యాదవ్ అన్నారు. అదే విధంగా బిజెపి పార్టీ గతంలో బి పి మండల్ యాదవ్ బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని 1990 సంవత్సరంలో ప్రభుత్వం మీద వత్తిడి తేవడంతో ఈ బీసీ ఉద్యమాన్ని అనగ తొక్కడం కోసం లాల్ కృష్ణ అద్వానీ రథయాత్ర చేపట్టి బీసీ ఉద్యమాన్ని నీరు గార్చే ప్రయత్నం గతంలో చేస్తే ఇప్పుడున్న బిజెపి నాయకులు ఒక వైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలంగాణలో అమలు చేస్తే ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ ఉద్యమం ఉదృతం అవుతుందని మిగతా రాష్ట్రాలు కూడా అడుగుతాయని ఇక్కడే అణగదొక్కుతే మిగతావారు కూడా ఎవరు అడగరు అనే ధోరణిలో బిజెపి పార్టీ ఉంది అని అన్నారు. ఈ రెండు పార్టీలు కూడా బీసీ ద్రోహులు అనడానికి ఇది ఒక నిదర్శనం కొప్పునూరు గ్రామంలో 42% బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని బందులో భాగంగా గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలలను బందు చేయించడం జరిగింది. ఈ బందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. అదేవిదంగా చిన్నబోయి మండల కేంద్రంలో అన్ని వ్యాపార దుకాణ కేంద్రాలను మూసి వేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ ఆనంద్ యాదవ్, విజయ్ కుమార్, టిడిపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అస్నోదిన్ మరియు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## మహనీయులకు పూలమాలవేసి బీసీ బందు ధర్నాలో పాల్గొన్న కేఎల్ఆర్

**తెలంగాణ అభివృద్ధి, 42శాతం రిజర్వేషన్లకు బీజేపీ అడ్డు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**





**అక్షర విజేత మహేశ్వరం :** తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిన బీసీ సంఘాల ధర్నాలు, ర్యాలీలు, నిరసనలు సక్సెస్ అయ్యాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. తుక్కుగూడ చౌరస్తాలో చాకలి ఐలమ్మ సహా మహనీయుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, బీసీలకు రాజ్యాధికారం కల్పించేందుకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే. కేంద్ర బీజేపీ నాయకత్వం కుట్రలు చేస్తూ అడ్డుకుంటుందని ఆరోపించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పాత్ర అనన్య సాధ్యమైనదని కిచ్చెన్నగారు గుర్తు చేశారు. అదే తరహాలో బీసీ రిజర్వేషన్లు సాధించేందుకు సకల జనులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధికి, బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర బీజేపీ నాయకత్వం ఇక్కడ ఓ మాట- ఢిల్లీలో ఓ మాట మాట్లాడుతూ... కుట్రలకు పాల్పడుతున్నారని లక్ష్మారెడ్డి ఆరోపించారు. అంబేద్కర్ , జ్యోతిరావు పూలే , చాకలి ఐలమ్మ , కొండా లక్ష్మణ్ బాపూజీ, స్ఫూర్తితో రాజ్యాంగ బద్ధంగా బీసీలకు రాజ్యాధికారం కల్పిస్తామని కాంగ్రెస్ నేత కేఎల్ఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, బీసీ సంఘాలు, మహిళా నాయకురాళు సహా స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సౌజన్యంతో.... కాళోజి కళా వేదిక నిర్మాణం



**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండల పరిధిలోని నాగసన్ పల్లి ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి,మనం చదువుకున్న పాఠశాల అభివృద్ధికి సహకారం చేయాలనే సంకల్పముతో కాళోజి కళావేదిక నిర్మాణానికి సహకారం అందించారు.ప్రస్తుతం అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుల సూచనతో పూర్వ విద్యార్థులు,అలాగే ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులు అంతా కలిసి నిర్మించిన కాళోజి కళావేదిక ను శుక్రవారం మండల విద్యాశాఖధికారి ప్రతాప్ రెడ్డి,పూర్వ ప్రధానోపాధ్యాయులు రాంకిషన్, వివిధ మండలాల మండల విద్యాశాఖధికారులు మధుమోహన్, ధనుంజయ్,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి లు ప్రారంభించారు. కళావేదిక నిర్మాణానికి చేయూత నందించిన పూర్వ విద్యార్థులందరికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమం లో స్థానిక ప్రధానోపాధ్యాయులు నజీరుద్దీన్, దాతలు దుర్గాప్రసాద్, నరేందర్ పోచయ్య, ఆనంద్, నాగరాజ్, రఘు, లక్ష్మీనారాయణ, యాదగిరి, దినాకర్, జలీల్ పాషా, నర్సింలు, అక్బర్, శ్రీనివాస్, ఇంద్రాసేనా రెడ్డి, ప్రసాద్, శివకుమార్,ప్రేమ్ కుమార్ స్థానిక ఉపాధ్యాయులు శ్రీనివాస్, అశోక్ కుమార్, నర్సిములు, సిద్దేశ్వర్, రేఖ, ముజీబ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శివ్వంపేట చెరువు అలుగు లికేజిని అరికట్టండి.

**ఇరిగేషన్ అధికారుల తీరుపై రైతుల మండిపాటు..**

**మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె, శ్రీనివాస్ గౌడ్...**



**అక్షర విజేత, శివంపేట :** భారీ వర్షాలకు ఇటీవలే నిండిన శివ్వంపేట పెద్ద చెరువు పూర్తిగా నిండి అలుగులు పారడంతో రైతులు సంతోషం వ్యక్తం చేయగా, నిండా నిండిన చెరువు నీరంతా అలుగుల రాయి కట్టడం సిమెంట్ సందుల నుండి లికేజి అయి నీరంతా వృధాగా పోతున్నా సంబంధిత అధికారులు స్పందించడం లేదని శనివారం రైతులు ఆందోళన నిర్వహించారు. ఎన్నో రోజుల నుండి శివ్వంపేట పెద్ద చెరువు అలుగుల నుండి లికేజిల అవుతున్న ఇరిగేషన్ ఏఈ సునీతా ఇంతవరకు చెరువును సందర్శించిన పాపాన పోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.చెరువులో నీళ్లుంటేనే భూగర్భ జలాలు పెరిగి, బోరు, బావుల నుండి పుష్కలంగా నీళ్ళొస్తాయని ఉదరగొట్టే ఉపన్యాసాలిచ్చే ఇరిగేషన్ అధికారులకు శివ్వంపేట చెరువు అలుగు లికేజి అవుతున్న దృశ్యం కనబడటం లేదా అని మండల సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ అధికారులపై మండిపడ్డారు. మండల కేంద్రమైన శివ్వంపేట చెరువునే పట్టించుకోవడం లేదంటే మిగతా గ్రామాలలోని చెరువులు, కుంటలను ఇరిగేషన్ అధికారులు ఇంకేం పట్టించుకుంటారని ఆయన మండిపడ్డారు. ఇంతటి భారీ వర్షాలు కురిసి, చెరువులు, కుంటలు భారీగా నిండిన గాని మండల ఇరిగేషన్ ఏఈ సునీతా ఏఒక్క చెరువును, కుంటను సందర్శించక పోవడం దారుణమని ఆయన మండిపడ్డారు. ఇలాంటి అధికారుల తీరు వల్లనే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇరిగేషన్ నర్సాపూర్ డీఈ శివ్వంపేట పెద్ద చెరువును సందర్శించి, లికేజి అయి నీరంతా వృధాగా పోతున్నా చెరువు నీటిని అరికట్టి, రైతులకు న్యాయం చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా మైనారిటీ నాయకులు షేక్ అలీ, సుశీల సురేష్ నాయక్, కర్రె మైసయ్య,బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన గంగోత్రి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర స్థాయి వాలీబాల్ అండర్ -19 పోటిలకు నిర్మల హృదయ కళాశాల విద్యార్థిని కె. గంగోత్రి ఎంపికైనట్లు పిఈటి మురళిధర్ తెలిపారు. సంగా రెడ్డి లో జరిగిన అండర్ -19 లో రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. గంగోత్రి నగరంలోని సుభాష్ నగర్ లోని నిర్మల హృదయ కళాశాలలో ఇంటర్ చదువుతుంది. కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ఇన్నార్ విద్యార్థి గంగోత్రిని అభినందించారు.

## విజయవంతంగా బీసీ బంద్



**అక్షర విజేత ఇల్లంతకుంట :** బిసి జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర బంద్ లో భాగంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలో పార్టీలకతీతంగా బీసీ సంఘాల నేతలు బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీల బీసీ నేతలు బందులో పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో వ్యాపారస్తులు బీసీ బందుకు సహకరించి స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేశారు.ఈ సందర్భంగా పలు పార్టీల నేతలు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేంతవరకు బీసీల పోరాటం కొనసాగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిసి బిల్లును ప్రవేశపెట్టి అమలు చేయాల్సిన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేసి స్థానిక ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. బందులో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేసిన బీసీలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, బీసీ నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.

## 42శాతం రిజర్వేషన్లకై బీసీ సంఘాల బంద్ సక్సెస్

**నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ**







**అక్షర విజేత ఖమ్మం:-** విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఖమ్మంలో బంద్ విజయవంతం అయ్యింది. ఖమ్మం నగరంలో శనివారం బీసీ సంఘాలు చేపట్టిన బంద్ ను విజయవంతం చేయడానికి 'నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక' నగర కమిటీ, యూత్ కమిటీ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. ఖమ్మం నగరం పాత బస్టాండ్ దగ్గర ప్రధాన రహదారిపై మానవహారం నిర్వహించి, క్షౌర వృత్తి చేస్తూ వినూతన పద్ధతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఖమ్మం పాత బస్టాండ్ దగ్గర నుండి బల్లేపల్లి వరకు నాయి బ్రాహ్మణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ... నాయి బ్రాహ్మణులు స్వచ్ఛందంగా షాపులు బంద్ చేసి బందులో పాల్గొనడం అభినందనీయమన్నారు. రాష్ట్ర జనాభాలో 56శాతం ఉన్న బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. రాజకీయ పార్టీలన్నీ బీసీల 42శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపినప్పటికీ అమలు విషయంలో ఎక్కడ జాప్యం జరుగుతుందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలు పట్ల సిద్ధ శుద్ధి ఉంటే తక్షణమే 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు పార్లమెంట్లో బిసి బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ అధ్యక్షులు అద్దంకి రవి, సెక్రటరీ దోమకొండ మధు, నగర కమిటీ నాయకులు, యూత్ కమిటీ నాయకులు, సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి రస్తారోకో





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ ల కోసం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన బంద్ లో భాగంగా సాగర్ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించి, బస్ డిపో ముందు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి రస్తారోకో నిర్వహించారు. ఇబ్రహీంపట్నం వ్యాపార సముదాయాలు మూతపడ్డాయి, ఆర్టీసీ రథచక్రాలు రోడ్డెక్కలేదు. ఆర్టీసీ కార్మికులు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి నోట బీసీ నినాదం హోరెత్తింది. ఈ కార్యక్రమంలో బిసి సంఘాలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

## రాష్ట్ర బిసి బందులో పాల్గొన్న మహేశ్వరం కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలో బిసి సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా వారికి 42% రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ బిల్లుని మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా బంద్ ని ప్రకటించడం జరిగింది. వాటికి అనుకూలంగా మహేశ్వరం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుతంగా ఈ యొక్క బంధు ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలుపంచుకున రు, ఈ యొక్క బీసీ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తూ రాజ్యాంగబద్ధంగా రావలసిన బీసీలకు 42% రిజర్వేషన్ వారికి కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయానికి రాష్ట్రవ్యాప్తంగా బీసీ వర్గాలలో ఆనందాన్ని చేకూర్చింది కానీ బిజెపి దొంద వైఖరితో ఈ యొక్క బిల్లు విషయంలో కాలయాపన చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పడం జరిగింది, ఈ యొక్క తెలంగాణ రాష్ట్ర బంధు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేశ్వరం మండల మాజీ అధ్యక్షుడు కాకి ఈశ్వర్, శివాలయం ఆలయ చైర్మన్ అల్లే కుమార్, ఆవుల యాదయ్య, మహేశ్వరం మండల అధ్యక్షుడు గొల్లూరి రాజు, మహేశ్వరం మండల ఎస్టీసెల్ మాజీ అధ్యక్షుడు నేనావత్ రాజు నాయక్, పట్టణ అధ్యక్షుడు లాజర్ , పాండు నాయక్ సుభాష్ సేవియా నాయక్ నాగేందర్, రవి నాయక్ ,సుధాకర్ సురేష్ యువ నాయకులు ఆకాష్ సురేష్ మిత్రపక్షం అయినటువంటి సిపిఐ నాయకులు. తదితరులు పాల్గొన్నారు ,

## రేకొండ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**అక్షర విజేత: చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామంలో సురక్ష హాస్పిటల్ హుస్నాబాద్, శ్రీనివాస విజన్ సెంటర్ చిగురుమామిడి, శరత్ మాక్సివిజన్ హాస్పిటల్ కరీంనగర్ ల సంయుక్త ఆధ్వర్యంలో రేకొండ గ్రామపంచాయతీ ఆవరణంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 238 మందికి ఉచితంగా బిపి,షుగర్,కంటి, వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమగు వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో డా. సాయిశ్రీ ,డా. సతీష్ ,కంటి పరీక్షా నిపుణులు తిప్పారపు శ్రీనివాస్,అజయ్ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరంలో 19 మందికి కంట్లో పొరలు ఉన్నట్లు గుర్తించి వారికి ఉచిత కంటి ఆపరేషన్ చేపిస్తామని కంటి పరీక్ష నిపుణులు తిప్పారపు శ్రీనివాస్ తెలిపారు. రేకొండ గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజల%శీ%దరికి వైద్య పరీక్షలు చేసినందుకు వైద్య బృందానికి గ్రామ యువత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లి అజయ్,కంది వాసు,తీగల సారయ్య ,గోపగొని అనిల్ ,కోలిపాక మహేందర్,గందే తిరుపతి, దుడ్డేల కౌశిక్, జింకల రత్నాకర్,జింకల భగత్, తీగల సూర్య,ఆడెపు తిరుపతి,బేర్ శ్రీకాంత్, పిట్టల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివాని డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలలో విద్యార్థుల ఆట పాటలు










**అక్షర విజేత, హనుమకొండ :** హసన్ పర్తి మండలం భీమారంలో గల స్థానిక శివాని డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుక సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ఆటపాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా శివాని విద్యాలయ సెక్రటరీ మరియు కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి గౌడ్,కళాశాల డైరెక్టర్ డా"సురేష్, సంతోష్ రెడ్డి, శివకుమార్, మురళి, సురేందర్ రెడ్డి, చంద్రమోహన్, రాజు, రమేష్, కళాశాల ప్రిన్సిపాల్, డా" సంజీవ్, అధ్యాపకులు, విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివాని విద్యాసంస్థల చైర్మన్ స్వామిగౌడ్ మాట్లాడుతూ అవిశ్రాంతి కృషి ఒక బలమైన లక్ష్యంతో పోరాడితే జీవితంలో అభివృద్ధిని సాధించవచ్చని తెలిపారు. డైరెక్టర్ సురేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఉన్నత చదువులు అవసరమన్నారు. ఇదితోపాటు పరిసరాలపై అవగాహన భవిష్యత్తు పట్ల సానుకూల దృక్పథంతో ఉండాలన్నారు. ఉన్నత స్థాయిలో నిలవడానికి విద్యతోనే సాధ్యమవుతుందన్నారు క్రమశిక్షణ గల విద్యార్థి జీవితంలో ఉన్నత శిఖరాలను అదిరో ఇస్తారన్నారు. అధ్యాపకులు మాట్లాడుతూ అంది వచ్చినా అవకాశాలను వదలకుండా అభివృద్ధిలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులు, పాత్రికేయ మిత్రులు, మోటివేషన్ స్పీకర్, మరియు సింగర్ తదితరులు పాల్గొన్నారు..

## మాసాయిపేట మండల కేంద్రంలో తెలంగాణ బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతు



**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో తెలంగాణలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా బీసీ సంఘాలు తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో , బీసీ సంఘాలకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పార్టీలు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతూ బి సీ సంఘాలు మరియు అఖిలపక్షం నాయకులు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతూ తెలంగాణ బంద్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. బీసీలు అందరూ కలిసి 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేంతవరకు పోరాటం కొనసాగించాలని , రిజర్వేషన్లు అమలు విషయంలో అందరూ కలిసికట్టుగా ఉండాలని తెలంగాణ బందుకు తమ సంపూర్ణ మద్దతుతో గ్రామంలోని అన్ని దుకాణాలు బందు చేయడం జరిగింది అంతేకాకుండా ఎన్ హెచ్ 44 రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు.

# పరువు కోసం నిండు గర్భిణీ హత్య



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలంలోని గెర్రె గ్రామంలో శనివారం పరువు హత్య జరిగింది కొడుకు కులాంతర వివాహం చేసుకున్నాడని 8 నెలల గర్భిణి అయిన కోడలిని మామ గొడ్డలితో నరికి చంపాడు గత ఏడాది శివార్ల శేఖర్ తలండి రాణి ఇద్దరు ప్రేమ వివాహం చేసుకున్నారు వీరి పెళ్లికి తల్లిదండ్రులు తీవ్ర అభ్యంతరం చెప్పారు అయినప్పటికీ ప్రేమించిన యువతినే శేఖర్ పెళ్లి చేసుకున్నాడు అయితే తన పరువుపోయిందని రగిలిపోతున్న తండ్రి శివార్ల సత్తయ్య కోడలు రాణిని నరికి చంపాడు

# ప్రశాంతంగా బి సి సంఘాల రాష్ట్ర బంద్ మద్దతు ప్రకటించిన మండల కాంగ్రెస్ పార్టీ







**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:** రెబ్బెన రిజర్వేషన్ల సాధన కోసం బి సి సంఘాల రాష్ట్ర బంద్ చేపట్టాయి మండలంలోని అన్ని గ్రామాల వ్యాపారస్తులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బంద్ లో పాల్గొన్నారు అన్ని వర్గాల ప్రజలు బంద్ కు సహకరించారు బి సి సంఘాల బంద్ కు కాంగ్రెస్ పార్టీ నేతలు మద్దతుగా రెబ్బెన నుండి గోలేటి టౌన్ షిప్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు ప్రభుత్వ పాఠశాలలు సింగరేణి పాఠశాల విద్యార్థులు బంద్కు సహకరించారు వ్యాపారస్తులకు కాంగ్రెస్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు కాంగ్రెస్ మండల అధ్యక్షులు లావుడ్య రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గం దేవాజీ మాజీ సర్పంచ్ లు చెన్న సోమశేఖర్ పెద్దలు గంటుమేర మనెం కార్తిక్ టౌన్ అధ్యక్షులు వనమాల మురళీ మాజీ ఎంపీటీసీ పెసరి మాధునయ్య కేసరి కిషన్ గౌడ్ దుర్గం రవీందర్ మండల యూత్ అధ్యక్షులు పుదారి సాయి యూత్ ఉపఅధ్యక్షులు సంజీవ్ ఇ%శీ%గు సాయి పి సుబ్బారావు ఎర్రం తిరుపతి మైనార్టీ నేత జాహిర్ బాబా వాడై నాగేష్ కుందరపు నాగేష్ ఆడే శంకరన్న గుండా మహేష్ సోనాలే సంతోష్ బాబు గుండా రవీందర్ కుశన్న పిర్సింగుల రాజన్న మల్లేష్ లింగంపల్లి ప్రభాకర్ పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ల అమలుపై కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉంది

## బీసీ బిల్లులు ఆమోదింపజేసి బీజేపీ నేతలు తమ చిత్తశుద్ది చాటుకోవాలి

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**అక్షరవిజేత, దేవరకొండ :** టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు దేవరకొండ పట్టణంలో నిర్వహించిన బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అన్ని విధాలుగా పోరాడుతాం రాజకీయాలు ఎన్నికల వరకే రిజర్వేషన్ల విషయంలో అందరం ఏకం కావాల్సిన అవశ్యకత ఉంది రాహుల్ గాంధీ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారు బీసీ బంద్ తో బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన జరగాలనే అంశాన్ని స్పష్టంగా ప్రస్తావించడం జరిగింది ఆ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేపట్టింది స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ దాఖలు చేసింది ఇది బీసీ రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీ యొక్క నిజమైన చిత్తశుద్ధికి నిదర్శనం ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నియోజక వర్గ ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, బీసీ సంఘం,వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి అదనపు కలెక్టర్




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్ష నిర్వహించారు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంకా ప్రారంభం కాని 2,745 ఇండ్ల పనులను ఈ నెల 23లోపు ప్రారంభించాలని ఆదేశించారు పి.ఎం.జె.ఏ.వై ఇండ్ల పనులు వేగవంతం చేయాలని ఆస్తి పన్నులు వారసంత వసూళు ,, పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలని సూచించారు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు

# మామడ లో బీసీ సంఘాల బంద్ విజయవంతం





**అక్షరవిజేత మామడ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కులాల కు నలభై రెండు శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం రోజున మండలకేంద్రం లో మరియు ఆయా గ్రామాల్లోని అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు కలిసి చేపట్టిన బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ ఇది బీసీ ల మద్దతు యుద్ధానికి సమర శంఖం గా అభివర్ణించారు. ఇందుకు గాను బీసీ లు అందరూ సంఘటితం అయ్యి ఐకమత్యం గా పోరాటం చేసేద్దామని పిలుపు ఇచ్చారు. ఈ సందర్భం గా పలు వ్యాపార సముదాయాలను, దుకాణాలను బందు చేసి మద్దతు తెలిపారు. బంద్ కు సహకరించినందుకుగాను బిసి సంఘాలు వ్యాపారస్తులకు, విద్యాసంస్థలకు ధన్యవాదాలు తెలిపారు.

# తాండూరు బంద్ విజయవంతం











## బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని

## స్వచ్ఛందంగా బంద్ చేసిన వ్యాపారస్తులు

## బస్సులు డిపోకే పరిమితం

## చట్టసభలో ఆమోదం పొందే వరకు బిసి పోరాటం

## బిసి నాయకుల డిమాండ్

**అక్షర విజేత, తాండూరు :** బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తాండూర్ బంద్ విజయవంతం 42% బీసీ రిజర్వేషన్ బిల్లుపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బందులో భాగంగా తాండూరు లో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో బీసీ సంఘం తాండూరు కన్వీనర్ రాజకుమార్, నాయకులు ఈడిగి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బందు కొనసాగుతుంది.. బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం రాష్ట్రవ్యాప్త బందులో భాగంగా రాజకీయ పార్టీలు, బీసీ ఐకాస పిలుపు మేరకు తాండూరు వ్యాప్తంగా బంద్ నిర్వహించారు ఆర్టీసీ బస్టాండ్లు నిర్మానుషంగా మారాయి.. బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. బందుకు ముందుగానే పిలుపునివ్వడంతో ప్రయాణికులు చాలావరకు బస్ స్టేషన్లకు రావడం లేదు. బందుకు కాంగ్రెస్, భాజపా, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐ, ఏం ఎంఎం ,విప్లవ పార్టీలు ఎమ్మార్పీఎస్, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించగా.. బీసీ సంఘాల ఆధ్వర్యంలో సంఘీభావం తెలుపుతూ జేఏసీ ఆధ్వర్యంలో రిజర్వేషన్లు అమలు చేయాలంటూ అన్ని రాజకీయ పార్టీలు బందులో పాల్గొన్నాయి. వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు, విద్యాసంస్థలు, మూసివేశారు.... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మరియు పలువురు రాజకీయ బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ... బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బంధు విజయవంతమని అన్నారు. చట్టసభలలో అన్ని రాజకీయ పార్టీ నాయకులు ఇదే ధోరణి తరహా పార్లమెంటులో పోరాటం చేయాలని అన్నారు. ఈ పార్లమెంటు శీతాకాల సమావేశాలలో బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదం అయ్యేటట్లు పార్టీలకతీతంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొనిరావాలని అన్నారు. తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీ ఉద్యమ పోరాటం కొనసాగించాలని పేర్కొన్నారు.

**ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు ,**

ధారాసింగ్, డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్లు రాజుగౌడ్, నాయకులు డా. సంపత్ కుమార్, బీసీ కమీషన్ మాజీ సభ్యులు నూలి శుభప్రద్ పటేల్, బీఆర్ఎస్ నాయకులు పట్లోల్ల నర్సింలు, శ్రీనివా స్ చారి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్, నాగారం మల్లేశం. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్, కార్యదర్శి జంటు పల్లి వెంకట్, ఉపాధ్యక్షులు సుదర్శన్ గౌడ్, టీజేఎస్ ఇంచార్జ్ సోమ శేఖర్, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మాజీ ఫ్లోర్ లీడర్ లింగదళి రవికుమార్, మాజీ కౌన్సిలర్లు పట్లోళ్ల నీరజా,బాల్ రెడ్డి, కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు గాజుల మాధవి, కావలి సంతోష్ కుమార్, వివిధ సంఘాల నాయకులు, ఏరం శ్రీధర్, రమేష్ బీసీ యువకులు

బీసీ సంఘం నాయకులు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతు, బిఆర్ఎస్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య












**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అవకాశాల సాధనకై బిఆర్ఎస్ పార్టీ బిసి నాయకుల ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో నిర్వహించిన మహేశ్వరం బంద్ విజయవంతం.42% బీసీ రిజర్వేషన్ సాధన కోసం చేపట్టిన కార్యక్రమానికి మద్దతుగా జరిగిన బంద్ లో స్వచ్ఛందంగా సహకరించిన మహేశ్వరం ఆర్ టి సి, వ్యాపార, ప్రభుత్వ, విద్యా సంస్థలు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, చిలకమర్రి నర్సింహా, పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు డి శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, కర్నాటి మనోహర్ పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్,మునగపాటి నవీన్, మండల బీసీ సెల్ అధ్యక్షులు వాల్దస్ రాఘవేంద్ర గౌడ్, దుద్దు కృష్ణ యాదవ్, దిద్దేల అశోక్, రాయప్ప, కాట్నం పర్వతాలు, బాలయ్య, రాజ మోని రాజు, అల్లె శ్రీశైలం, కటికల శ్రీహరి, కటికల శీనివాస్, ఎస్ గణేష్, వద్ది శ్రీను, కటికల మహేందర్, రాఘవేందర్, కటికల శంకర్, సంజయ్, కార్తీక్, దయనంద్, రవి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే ఫోన్ కాల్ తో కదిలిన జల్పల్లి మున్సిపల్ యంత్రాంగం

## జల్పల్లి మున్సిపాలిటీ 20 వార్డులో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మిక పర్యటన

# జలపల్లి మున్సిపాలిటీలో పడకేసిన పారిశుద్ధ్యం





**అక్షర విజేత మహేశ్వరం :** మానవత్వం పరిమళించే మంచి మనసుకు స్వాగతం నిదర్శనం సబితమ్మ.మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 20 వ వార్డ్ లో ఎన్నో రోజుల నుంచి పెద్ద సమస్యగా ఉన్న అవుట్ లెట్ సమస్యను పరిష్కరించాలని జల్పల్లి గ్రామ మాజీ సర్పంచ్ , మాజీ రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, జల్పల్లి మున్సిపాలిటీ మాజీ కో ఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి, ఆధ్వర్యంలో శ్రీరామ కాలనీ 20 వార్డు చెందిన మహిళలు భారీ ఎత్తున ఉదయం మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, వారి నివాసంలో మర్యాదపూర్వకముగా కలిసి వారి దీర్ఘకాలిక సమస్యను విన్నవించుకోవడం జరిగినది.. ఓపికగా వారందరూ చెప్పిన విషయాలను, సమస్యలను విన్న ఎమ్మెల్యే వారి ఆవేదనకు చలించి ఒక ఫోన్ కాల్ తో జల్పల్లి మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రజా సంక్షేమమే ప్రథమ కర్తవ్యం అంటూ సంబంధిత సమస్య ప్రాంతానికి వెళ్లి సమస్యకు పరిష్కరించాలి అని ఆదేశించారు,మున్సిపల్ మొత్తం 40 మంది సిబ్బందితో యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరించుట కోసం రంగంలోకి దిగారు .తదుపరి హుటాహుటిన సుడిగాలి పర్యటన నిమిత్తం ఆకస్మికంగా మధ్యాహ్నం 2 గంటల 20 నిమిషాలకు శ్రీరామ కాలనీ 20వ వార్డులో పర్యటించి సుదీర్ఘంగా అన్ని గల్లీలు తిరుగుతూ ప్రజా సమస్యల వింటూ, ఒక్కొక్కటిగా వాటికి పరిష్కారమయ్యే విధంగా అధికారులు ఆదేశిస్తూ,.సమస్యల పరిష్కరించే విధంగా ఆమె చూపిన చొరవకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పడుతూ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి, మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే నా ప్రథమ కర్తవ్యం గా భావిస్తూ మీ సమస్యలను పరిష్కారం అయ్యే దిశగా పనిచేస్తానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగినది. అదేవిధంగా అధికారులకు అవుట్లెట్ సమస్యను, రోడ్లు కు డిపిఆర్ రెడీ చేయాలని ఆదేశించడం జరిగినది.. భవిష్యత్తులో ఎలాంటి సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జల్పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, షర్ఫుద్దీన్ (హమీద్ భాయ్), బీసీ సెల్ అధ్యక్షులు ఉప్పమూరి నిరంజన్ నేత , మహిళా ఉపాధ్యక్షురాలు. కర్నాటి పద్మ , యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ . యంజాల అర్జున్ , మాజీ ఎంపీటీసీ . దూడల శ్రీనివాస్ గౌడ్ , సోషల్ మీడియా ఇన్చార్జి . సయ్యద్ అజ్జు , సీనియర్ నాయకులు శ్రీ. నవపేట్ ఆంజనేయులు, సత్యమ్మ . లక్ష్మీ, మథిన్, సిద్దు,సాధిక్,షేక్ మహమ్మద్,ఆరిఫ్, మాఖ్దూమ్ పటేల్, అజీమ్ ఖాన్,ఫైసల్ ఖాన్,సలీం,వాసు బాబు, గణేష్ ముదిరాజ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ అమలువీరుల దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో రక్తదాన శిబిరం

**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** పోలీస్ అమలువీరుల దినోత్సవం సందర్భంగా మానవతా భావాన్ని ప్రతిబింబిస్తూ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడే లక్ష్యంతో జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి గుర్తింపుగా సర్టిఫికెట్లు , రోడ్డు భద్రత అవగాహనలో భాగంగా హెల్మెట్లు అందజేశారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 400 మంది జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలు, అలాగే పారిశ్రామిక వాడలోని పలు పరిశ్రమల ఉద్యోగులు చేస్తున్న వారు పాల్గొని రక్తదానం చేశారు. రక్త దాతలను బాలానగర్ ఏ సీపీ నరేష్ రెడ్డి, సీఐ గడ్డం మల్లేష్ అభినందించడంతో పాటు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, ఇతర సిబ్బంది కూడా రక్తదానంలో పాల్గొన్నారు.

# బీసీ బంద్ విజయవంతం







**అక్షర విజేత నర్సింహులపేట :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో బీసీ జేఏసీ పిలుపుమేరకు శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుండిచౌరస్తావరకు ర్యాలీ తీసి బీసీ వ్యతిరేకంగా పార్టీలకు నిరసన గళం వినిపించారు,జినుకల రమేష్ మాట్లాడుతూ దేశ జనాభాలో 67% ఉన్న బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు బిల్లునురాష్ట్రపతి ఆమోదం కొరకై పంపిన బిల్లును ఆమోదం పొందకుండా బిజెపి పార్టీ అడ్డుకుంటు, అర్థం లేని విమర్శలకు దిగుతుందని, బిల్లు ఆమోదం పొందితే క్రెడిట్ మొత్తం కాంగ్రెస్ పార్టీకి చెందుతుందనే ఈ ఈర్షభావంతో రాష్ట్రపతి ఆమోదం పొందకుండా చేస్తుందని ఆరోపించారు డి. ఎస్. ఎఫ్.ఐ రాష్ట్ర నాయకులు ఎర్ర దిలీప్ కుమార్ బిసి బందుకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ, అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయంగా విద్యా ఉద్యోగ పరంగా తీరని అన్యాయం జరుగుతుందని ఆరోపించారు, స్వాతంత్రానికి ముందు చేసినటువంటి దేశ జనాభా లెక్కల ప్రకారం బీసీలకు 27% రిజర్వేషన్లు, రాజ్యాంగం కల్పిస్తే అదే రిజర్వేషన్ల శాతను 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇప్పటికి కొనసాగిస్తామంటే న్యాయ సమ్మతం కాదు, ఈ 78 సంవత్సరాల కాలంలో బీసీ జనాభా కూడా పెరిగింది, పెరిగిన జనాభాకు అనుకూలంగా రిజర్వేషన్ శాతం కూడా పెరగాలి, దేశ జనాభాలో 67% ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికలలో కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తే, దేశ జనాభాలో నాలుగు శాతం ఉన్నటువంటి అగ్రవర్ణాలకు సంబంధించిన ఆర్ఎస్ఎస్ భావజాలంలో పనిచేస్తున్నటువంటి బిజెపి మోకాళ్ళ అడ్డుపెట్టి బీసీలకు తీరని అన్యాయం చేస్తు నోటికాడి బుక్కను గుంజి పడేసిన విధంగాచేస్తూ, బీసీలకు న్యాయంగా అందవలసిన 42 శాతం రిజర్వేషన్లను అమలు కాకుండా అడ్డుకోవడం కడు శోచనీయం, దేశ జనాభాలో సింహ భాగమైన బీసీలకు రాజకీయ లబ్ధి జరుగుతుందనే అక్కసుతో, ఆర్.ఎస్.ఎస్ భావజాలంలో పనిచేసేటువంటి మతోన్మాద పార్టీ బిజెపి అడ్డుకోవడం సిగ్గు చేటు బిజెపి ద్వంద నీతికి నిదర్శనం ఇ.డబ్ల్యు.ఎస్ కు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తే బీసీలు, స్వాగతించినారు, అదే బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తుంటే మతోన్మాద పార్టీ అడ్డుకోవడం వారి ధమన నీతికి నిదర్శనం, బహుజనులారా ఇప్పటికైనా ఎస్సీ ఎస్టీ బీసీ ఏకమై బీసీలకు దక్కవలసిన న్యాయమైన 42 శాతం రిజర్వేషన్ అమలయేంతవరకు పోరాటం సాగించాలని, అదేవిధంగా మతోన్మాద పార్టీలకు శక్తులకు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల ఐక్యత శక్తి ఏమిటో ఢిల్లీలో ఉన్న కేంద్ర ప్రభుత్వానికి రుచి చూపించాలని తెలియజేసారు, ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కడుగు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్, ఎస్ టి సెల్ అధ్యక్షులు దస్రు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్వాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండాల బిక్షం మండలయూత్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్, మున్వర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మందుల యాకూబ్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, కొమిరె ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 2 వేల కోసం హత్య తీసిన నిందితుడిని

### 2 సంవత్సరాల తర్వాత ఛేదించిన పోలీసులు

### వివరాలు వెల్లడించిన తాండూరు డీఎస్పీ



**అక్షర విజేత, తాండూరు :** అప్పుగా తీసుకున్న 2వేలు తిరిగి ఇచ్చేయని అడిగినందుకు వ్యక్తిని కత్తితో దాడి చేసి.. అతని మృతికి కారకుడు అయ్యాడు. దాడి తరువాత పారిపోయిన నిందితుడు రెండేళ్ల పాటు పోలీసులకు చిక్కలేదు. నిందితుడికి ఆధార్ కార్డు లేకపోవడం, సెల్ ఫోన్ వాడే అలవాటు లేకపోవడం అతన్ని పట్టుకునేందుకు పోలీసులు ఎంతో సహనంతో వేచి చూడాల్సి వచ్చింది. చివరకు పోలీసుల వేసిన స్కెచ్‌లో చిక్కిపోయాడు. దీంతో రెండేళ్ల క్రితం జరిగిన హత్య కేసు మిస్టరీ వీడిపోయింది. శనివారం తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి రూరల్ సీఐ నగేష్, పెద్దేముల్ ఎస్ఐతో కలిసి కేసు వివరాలను వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా మద్నూర్ గ్రామానికి చెందిన బాలాజీ అనే వ్యక్తి రెండేళ్ల క్రితం వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం మన్‌సాన్ పల్లి సమీపంలోని ఓ వ్యవసాయ పొలంలో పనిచేసేందుకు వచ్చాడు. అప్పట్లో బాలాజీకి మన్‌సాన్‌పల్లికి చెందిన ముడావత్ రవితో స్నేహం ఏర్పడింది. రవి వద్ద బాలాజీ అప్పుడప్పుడు డబ్బులు అప్పుగా తీసుకునే వాడు. రవి ఇచ్చిన అప్పులు రూ. 2వేల 50ల వరకు అయ్యాయి. తీసుకున్న డబ్బులు ఇవ్వాలని రవి బాలాజీని కోరేవాడు. బాలాజీ ఇవ్వకుండా తప్పించుకునే వాడు. రవి సహనం కోల్పోయి గ్రామస్తుల ముందు బాలాజీ తిట్టేశాడు. దీంతో కక్ష పెంచుకున్న బాలాజీ 2023 ఆగస్టు 12వ తేదిన రవిపై కత్తితో దాడిచేశాడు. దాడిలో గాయపడిన రవిని కుటుంబీకులు హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అదెనెల 18వ తేదిన రవి చికిత్స పొందుతూ మృతి చెందాడు. అప్పటికే బాలాజీ పరారయ్యాడు.

**ఎలా చిక్కాడంటే..?**

మృతుడు రవి సోదరునికి ఫిర్యాదు మేరకు అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అయితే నిందితుడు ఇక్కడి వాడు కాకపోవడంతో తప్పించుకుని తిరిగేవాడు. పోలీసులు నిందితుని స్వగ్రామంలో విచారించగా బాలాజీకి ఆధార్ కార్డు లేదని, బ్యాంకు ఖాతా లేదని, సెల్ ఫోన్ కూడా వాడడని గుర్తించారు. దీంతో పోలీసులు కుటుంబ సభ్యుల మీద నిఘా ఉంచారు, కొన్నాళ్ల క్రితం తల్లి చనిపోయినా కూడా బాలాజీ గ్రామానికి రాలేదు. అతని భార్య, పిల్లలు కూడా వదిలేసి వెళ్లిపోయారు. దీంతో రెండేళ్లుగా పోలీసులు నిందితుడిపై నిఘా ఉంచారు. ఇటీవలే సంగారెడ్డిలో ఉన్న సోదరుని ఇంటికి బాలాజీ వచ్చినట్లు పోలీసులకు సమాచారం అందింది. శనివారం నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో నిందితుడు నేరం అంగీకరించారు. ఈ మేరకు అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు, హత్యానేరం కింద కేసు నమోదు చేశారు. నిందితున్ని రిమాండుకు తరలిస్తున్నట్లు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపారు. కేసు ఛేధించిన పోలీసు సిబ్బంది అంజద్, శివ, మున్నయ్యలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా.. పరిచయం లేని వ్యక్తులు తమ వద్ద పనిచేసేందుకు వస్తే వారి పూర్తి వివరాలను తీసుకుని పనిలో పెట్టుకోవాలని సూచించారు.

# స్పృహలోకి వచ్చిన కువిందునికి అతని



**చెబుతాడు వామదేవుడు. తనను వెతుక్కుంటూ వచ్చిన భర్తను గుర్తించలేని అజ్ఞానానికి బాధపడుతుంది రోహ.**

**ఆ తర్వాత**

పోటిసుడు. కండలు తిరిగిన శరీరంతో, కోర మీసంతో, కోడెనాగులా మిసమిసలాడే 20 ఏళ్ల నవ యువకుడు. కుసుమ శ్రేష్ఠి అంతఃపురంలోని జయసేనుని సేవకుడు. ఇప్పుడిప్పుడే అతనికి శరీరం మీద శ్రద్ధ పెరుగుతున్నది. అలసుద్దిని చూసినప్పుడల్లా వాని అంతరంగం కల్లోలితమవుతున్నది. అంతఃపుర నియమాలు అతణ్ని కట్టిపడేస్తున్నాయి. కానీ, అంతకుమించి ఆ పిల్లను ఏదో చేసేయాలన్న కోరిక అతనిలో తరచూ బుసకొడుతూనే ఉన్నది. అందుకు తగ్గట్లు అలసుద్ది కూడా అప్పుడప్పుడూ వాణ్ని ఓరకంట చూడటం, ఏదో అర్థం వచ్చేటట్లు నవ్వడం అతణ్ని నిలువనీయడం లేదు. అయితే, ఈ వ్యవహారం అంతా ఒక కంట కనిపెడుతున్న సిరిసత్తి.. సాధ్యమైనంతవరకు ఇద్దరూ ఎదురుపడని పనులు అప్పజెప్తున్నది. ఇప్పుడు పోటిసుణ్ని కొంచెం దూరంగా ఉంచే అవకాశం వచ్చింది. భర్త కుసుమ శ్రేష్ఠిని తీసుకొని రావడానికి పోటిసుణ్ని కళింగదేశానికి పొమ్మని పురమాయించింది. పోటిసుడికి అది ఒకరకంగా ఇష్టమే. మరొక రకంగా ఇష్టం లేదు. ఇష్టం ఎందుకంటే.. రెండు వారాలు పక్షిలా బాహ్య ప్రపంచంలో స్వేచ్ఛగా విహరించవచ్చు. ఇక అయిష్టానికి కారణం.. అలసుద్దిని చూడకుండా అన్ని రోజులు ఉండటం. అంతఃపురంలో అయితే పనిలేకున్నా ఏదో మిషతో దాన్ని పలకరించడం, అది కుదరకపోతే దాని వెన్నెల వంటి చిరునవ్వు చూడటం, అదీ సాధ్యం కాకపోతే కనీసం దూరం నుండి చూడటం తప్పనిసరిగా జరిగేది. కానీ, సుమారు రెండు వారాలు దాన్ని చూడకుండా గడపడాన్ని మనసు జీర్ణించుకోలేక పోతున్నది. పోటిసుడు బంటు. అతనిట్లా తలపోయ సాగినాడు. బంటుకు అనుసరించుడే గానీ ఆలోచించి సొంతంగా వ్యవహరించే అవకాశం లేదు. ఇంకా తన యజమాని ఉత్తముడు కాబట్టి హింసించడు, అవమానించడు. వేరే దేశాలలో సేవకులను చాలా నీచంగా చూస్తారని విన్నాడు. గుర్రం ఎక్కి కళింగ దేశం వైపు సాగిపోతున్నాడు వాడు. అశ్వం వేగాన్ని అనుసరించి అతని ఆలోచనలు పరిభ్రమిస్తున్నాయి. అది వేగం పెంచితే ఉద్వేగభరితంగాబీ నెమ్మదిగా నడిస్తే శాంత శృంగారభరితంగా ఆలోచనలు మనసును ముసురుకుంటున్నాయి. పోటిసుని మనసు హఠాత్తుగా ధనం గురించి ఆలోచించ సాగింది%ౌ

మనిషికి ధనం, మృత్యువు లభిస్తాయి. మృత్యువు కోసం ఎవడూ ప్రయత్నించనవసరం లేదు. కానీ, ధనం కోసం తప్పక ప్రయత్నం చేయాలి. ధనమున్నవాడు ఈ లోకంలో భోగిబీ ధనహీనుడు తనలా బానిసలా బతుకును ఈడ్చక తప్పదు కదా! అని ఏదో ఆలోచిస్తున్న పోటిసుని ఊహలు హఠాత్తుగా చెదిరిపోయినయ్ దారికి అడ్డంగా దొంగల గుంపు ఒకటి ఆడవాళ్లని ఎత్తుకుపోతున్నది. నలుగురు ఆడవాళ్లు హాహాకారాలు చేస్తున్నారు. అందులో ఒక ధైర్యశాలిని ఉన్నట్లు ఉన్నది. “మీరు ఎవరూ భయపడకండి. అదిగో నా మొగని వింటి నారి ధ్వని వినిపిస్తున్నది. అతడు మహావీరుడు. నాతోపాటు మిమ్ములను కూడా రక్షిస్తాడు!” అని అందరికీ వినిపించేలా గొంతెత్తి అరుస్తున్నది. ఆ మాటలను ఒక దొంగ సహించలేక పోయినాడు. “ఏయ్ ఊరపందీ! ఒళ్లు కొవ్వెక్కిన మాటలు మాట్లాడకు! అది నీ మొగని అల్లెతాడు శబ్దం కాదు. ఆకాశంలో ఉరుముల చప్పుడు. మరికొన్ని ఘడియల్లో మీ వీరాలాపాలన్నీ ఆర్తనాదాలుగా మారుతాయి. పద పద!” అంటూ వికటాట్టహాసం చేసినాడు. పోటిసుడు చూస్తుండగానే ఆ బృందం ముందుకు సాగిపోయింది. అప్పుడప్పుడూ దొంగలు ఇట్లా ఆడవాళ్లని ఎత్తుకొని పోతుంటారని విన్నాడు. అటువంటి ఆడవాళ్లను ‘కరిమరి’ అంటారని కూడా పోటిసునికి తెలుసు. కానీ, పట్టపగలు ఇట్లా పొలాల్లో పనులు చేసుకుంటున్న ఆడవాళ్లను ఎత్తుకొని పోతారని ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తే అతని ఒళ్లు గగుర్పాటుకు లోనయ్యింది. అంతలోనే ఒక విలుకాడు వింటి నుండి వదిలిన బాణంలా వచ్చినాడు. నిజంగానే అతడు ధనుష్ఠంకారం చేస్తున్నాడు. ఆడవాళ్ల శబ్దాలను అనుసరిస్తూ అశ్వం పైన రివ్వున దూసుకుని పోయినాడు. ‘మంచివాళ్లకు అపకారం జరుగుతుంటే అడ్డుకోవాలి. దుర్మార్గులను ఎదుర్కొనాలి. మంచి పనులు చేస్తున్న వాళ్లకు సాయం చేయాలి’ అనే అమ్మ మాటలు గుర్తుకు వచ్చినాయి పోటిసునికి. అంతలోనే%ౌ% తాను ప్రభు కార్యార్థియై వెళుతున్నాడు, ఈ తనకు మాలిన ధర్మం వల్ల తన విధ్యుక్త ధర్మం

**పాడైపోతే**

పరోపకారం గొప్పదే కానీ.. తానిప్పుడు చేసేపని సేవక ధర్మం. సొంతపని కాదు. ఈ పనికి విఘ్నం కలిగితే అది తాను ప్రభుద్రోహం చేసినట్లు అవుతుంది అని ద్వైవీ భావనలో కొట్టుకుంటున్న పోటిసునికి ఆ కరిమరి మాటలు చెవిలో ప్రతిధ్వనించినాయి. బేలతనము వలదు ప్రియభామ లార! నా మగని మగతనమ్ము మనల గాచు! వినుడి అతని రాక వింటి నారి ధ్వని కుందవలదు దుఃఖ మందవలదు! (ఓ ప్రియ స్నేహితురాండ్లారా! వినండి. నా భర్త వీరత్వం మనలను తప్పక కాపాడుతుంది. అదిగో అతని వింటినారి ధ్వని అతని రాకను సూచిస్తున్నది. బాధపడవద్దు. ఏడవవద్దు) మృత్యుముఖంలో కూడా ధైర్యం వీడని ఆడవాళ్ల కంటే తాను హీనుడా? అనుకోగానే కర్తవ్యం స్ఫురించింది అతనికి. ఒంటరిగా తమను వెన్నంటి వస్తున్న ఒక విలుకాణ్ని చూసి దొంగలు మొదట ఆశ్చర్య పోయినారు. ‘వాడు ఒక్కడుబీ మనం నలుగురం. వాణ్ని తుదముట్టిస్తే గానీ ఈ రొద తగ్గదు’ అనుకున్నట్లున్నారు వాళ్లు. ఆడవాళ్లను గుర్రాల జీనులకు బిగించి కట్టేసి, నలుగురూ తమ దగ్గర ఉన్న కత్తులతో చెట్ల చాటున దాక్కున్నారు. అది గమనించని విలుకాడు వేగంగా దూసుకుని వచ్చినాడు. వాని గమనానికి అడ్డుగా దొంగలు పెట్టిన అడవి తీగలను చూసుకోలేదు. గుర్రం మీద నుంచి అల్లంత దూరాన ఎగిరి పడ్డాడు. అతను తేరుకునే లోపే దొంగలు నలుగురూ విచ్చుకత్తులతో విరుచుకుపడ్డారు. వాళ్ల కత్తిపోట్ల నుంచి అతను తప్పించుకుంటూనే వాళ్లని ఎట్లా దెబ్బతీయడమా అని ఆలోచిస్తున్నాడు. అతని వద్ద విల్లు ఉన్నా, సంధించేంత సమయం లేదు. మొదటిసారిగా అతని మనసును భయం ఆవహించింది. నలుగురు దొంగల్లో ఒకడు కరుడుగట్టిన పాషాణంలా ఉన్నాడు. కత్తిని సరాసరి ఆ విలుకాని గుండెలో దింపబోయినాడు%ౌ% సరిగ్గా అప్పుడే అక్కడికి వచ్చిన పోటిసుడు.. తన ఖడ్గంతో ఆ దొంగ చేతిలోని కత్తిని ఎగురగొట్టినాడు. దాంతో మిగతా దొంగల్లో కసి పెరిగింది. వీళ్లిద్దరూ %-% వాళ్లు నలుగురుబీ అయినా దొంగలు వీళ్లని ఎదుర్కోలేక పోయినారు. కాలికి బుద్ధి చెప్పడమే తరుణోపాయంగా అనిపించి, అక్కడి నుంచి పరుగు లంకించుకున్నారు. వాళు వెళ్లిపోయినారన్న ధీమాతో.. వీళ్లిద్దరూ గుర్రాల మీద ఉన్న మహిళల కట్లు విప్పే ప్రయత్నంలో పడ్డారు. చెప్పబోతున్నంతలో దొంగల్లో నుంచి ఒకడు బాణంలా వెనుకకు తిరిగి వచ్చి, అతని వీపులో కత్తి దింపి, వచ్చినంత వేగంగా పారిపోయినాడు. పోటిసుడు కుప్పకూలినాడు. ఒంటరిగా తమను వెన్నంటి వస్తున్న ఒక విలుకాణ్ని చూసి దొంగలు మొదట ఆశ్చర్య పోయినారు. ‘వాడు ఒక్కడుబీ మనం నలుగురం. వాణ్ని తుదముట్టిస్తే గానీ ఈ రొద తగ్గదు’ అనుకున్నట్లున్నారు వాళ్లు. ఆడవాళ్లను గుర్రాల జీనులకు బిగించి కట్టేసి, నలుగురూ తమ దగ్గర ఉన్న కత్తులతో చెట్ల చాటున దాక్కున్నారు.

ఇతరుల ధనాన్ని చూస్తూ కాలం గడపటంబీ వైద్యానికి లొంగని రోగంతో బాధపడటంబీ భవ బంధాలు తెంచుకోవాలనుకుంటూనే ఎప్పుడూ బంధువర్గంలో తిరగడంబీ ప్రేయసీ ప్రియుల విరహం%ౌ% భరింపరానివి. జయసేనుడు వచ్చి వెళ్లిపోయినప్పటి నుండి రోహలో విరహ బాధ అధికమైంది. సీహ ఎంత ప్రయత్నించినా అది అధికమవుతున్నదే గానీ తగ్గడం లేదు. అది శరీరం మీద కూడా ప్రభావం చూపించ సాగింది. ఆమె పెదవులు నల్లబారినైబీ కండ్లు లోతుల్లోకి పోయినయిబీ శరీరం బరువు తగ్గి, బలహీనమైందిబీ నిద్ర కరువైందిబీ ఆకలి మందగించింది. మూడు రోజుల్లో మనిషి- మనిషేనా అన్న చందాన తయారయింది రోహ. “అక్కా! నీవు ఇట్లా ఉంటే అత్తగారు నిన్ను చూసి, నీకేదో తీరని జబ్బు ఉన్నదేమోనని అనుమానిస్తారు. ఏదో సరిపెట్టుకొని ఇక్కడి నుంచి నిన్ను తీసుకొని పోయినా, బావ నిన్ను ఇట్లా చూస్తే నీ దగ్గరికి కూడా రాడు” అన్నది సీహ. చెల్లెలి చివరి మాట.. రోహలో చలనం తెచ్చింది. “ఏమీ%ౌ% ఆయన నన్ను చూడరా?” అన్నది ఆందోళనగా. తన అస్త్రం సత్ఫలితాన్ని ఇస్తున్న వెలుగు సీహలో ప్రతిఫలించింది. ఆ అవకాశాన్ని జారవిడుచుకో దలచుకోలేదు ఆమె. “అవునక్కా! ఎలాంటి దానవు ఎట్లా మారిపోయినావు! నీకు తెలియడం లేదు, ఒక్కసారి అద్దంలో చూసుకో నీకే తెలుస్తుంది. నువ్వు మునుపటిలా తయారు కాకపోతే నిన్ను ఎవరూ ఆదరించరు. ముఖ్యంగా బావ నిన్ను ఇట్లా చూస్తే చీదరించుకుంటాడు”.. కాల్చిన కడ్డీ మీద దెబ్బ వేసినట్లు మాట్లాడింది. “చెల్లీ%ౌ%.!” సీహను గట్టిగా ఆలింగనం చేసుకొని కంటతడి పెట్టింది రోహ. “అక్కా! నీవు దుఃఖిస్తే మరింత చిక్కి పోతావు. నీ అందం ఆవిరైపోతుంది. నా మాట విని, మంచిగా తిని, విశ్రాంతి తీసుకుంటేనే కొంతలో కొంత బాగవుతావు. లేదంటే నీ అత్తగారి ఇంట్లో నీవు అనుకున్న సుఖాలను ఏవీ అందుకోలేవు” మందలించింది సీహ. అప్పుడు రోహ తన మనసులో ఇట్లా అనుకున్నది%ౌ% ‘నన్నే నమ్ముకొని వచ్చిన భర్త ఆశలను కాల్చి పంపిన అడవిలా అయిపోయినాను నేను.

పేదరికం కన్నా, పరదేశంలో ఉండటం కన్నా ఇది అత్యంత దుఃఖాన్నిస్తుంది’.. తనలో తాను కుమిలిపోతున్న అక్కను చక్కని దారిలో నిలిపి, ఎప్పటిలాగా చేసేందుకు సీహ తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. తలార స్నానం చేయించి, నీరెండలో నిలబెట్టి, ఆపై జుట్టుకు వట్టివేళ్ల పొగబట్టి, తాగడానికి దానిమ్మ రసం ఇచ్చి కొంత సాంత్వన కలిగించింది. “చెల్లీ! నువ్వు పక్కనుంటే ధైర్యంగా ఉంది. ఏదో నమ్మకం కలుగుతున్నది. ఆశలు చిగురిస్తున్నాయి. ప్రతిక్షణం నీవు నాకు తోడుగా ఉంటావు కదా!” దీనంగా అడిగింది రోహ. మనసులోనే నవ్వుకున్నది సీహ. ‘అక్కా! నా అవసరం నీవు నీ పెనిమిటిని చేరే దాకనే.

ఆపైన నన్ను నీవు కలనైనా స్మరింపవు కదా!’ అనుకున్నది. ఆపై అక్కకు ఉపశమనం కలిగే మార్గం ఉపదేశించింది%ౌ% అతడు నిలిచినట్టి అవనిని తాకుము అతడు తిరుగు గాలి నాడుకొనుము అతని మాటలన్ని అనుకుంద మిరువుర మదియె నీకు గూర్చు ముదము నిపుడు! (బావ నిలబడ్డ స్థలాన్ని నీ చేతితో తాకుబీ ఆయన తిరిగిన గాలిలో ఆడుకోబీ ఆయన మాటల్ని ఇద్దరము కలిసి చర్చించుకుందాం. అది నీకు ఎంతో సంతోషాన్ని చేకూరుస్తుంది) సీహ మాటలు రోహలో కొత్త ఆశలను నింపినాయి. మెరిసే కళ్లతో చెల్లిని అనుసరించింది రోహ.

# ప్రభుత్వం నుండి అనుమతులు కంపల్సరీ

### అనుమతులు లేకుండా బాణసంచా అమ్మితే కఠిన చర్యలు

### రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అనుమతులు లేకుండా బాణాసంచాలు అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు ఉంటాయని రాజేంద్రనగర్ ఎసిపి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా సర్కిల్ లో బాణాసంచాలు అమ్మకాలు జరుపుతున్నారని, ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొందకుండా బాణాసంచాల అమ్మకాలు జరిపితే కేసులు నమోదు చేస్తామని ఎసిపి శ్రీనివాస్ చెప్పుకొచ్చారు..అదేవిధంగా రాజేంద్రనగర్ లో లైసెన్సు పొంది బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసిన వారు తమషాపులు దగ్గర తప్పకుండా ఫైర్ సేఫ్టీ విధానాలను అమలు జరపాలని తెలియజేశారు. బాణాసంచాలు దుకాణాలు దారులు అందుబాటులో డ్రమ్ములు నీళ్లు, బకెట్లలో ఇసుక ఉంచాలని సూచించారు. టెంపరరీ లైసెన్స్ పొందిన దుకాణదారులు తమ కాల పరిమితి అయిన తర్వాత బాణసంచాలు అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు ఉంటాయని రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్ తెలిపారు.

# ఘనం.. పీవీ వనం

### ఆమూలాగ్రం ఔషధమే



అశ్వగంధనే వాడుక భాషలో ‘పెన్నేరు గడ్డ’ అంటారు. ఇది ఔషధ మొక్క. ఆయుర్వేద వైద్యంలో ముఖ్యమైన దినుసు. అశ్వగంధ పొదలాగా ఎదుగుతుంది. ఒకటిన్నర మీటర్ల ఎత్తు వరకు పెరుగుతుంది. కాండం నుంచి కొమ్మలు విశాలంగా విస్తరిస్తాయి. కాండానికి ఆకులు దట్టంగా ఉంటాయి. కాండం, కొమ్మలకు నూగు (చిన్న ముల్లులు) ఉంటుంది. పువ్వులు ఆకుపచ్చ రంగులో, పండు ఆరెంజ్, ఎరుపు రంగుల్లో ఉంటాయి. వేళ్లు అనేక ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. దీని పండ్లు, విత్తనాలు కూడా అనేక ఔషధాలకు నెలవులే. అశ్వగంధ లేహ్యం గురించి వినని వారుండరు. అశ్వగంధ ఉదర సంబంధమైన వ్యాధుల నివారణకు దివ్యంగా పనిచేస్తుంది. ఇది జ్ఞాపకశక్తి పెంచుతుంది. కండర వ్యాధుల నివారణలో, నీరసాన్ని తగ్గించడానికి, ఒత్తిడిని నివారించడంలో ఉత్తమంగా పనిచేస్తుందంటారు. క్యాన్సర్ చికిత్సలోనూ దీనిని ఉపయోగిస్తారు. ఈ అశ్వగంధలో విథనోలైడ్స్, ఆల్కలైడ్స్, ట్రిపిల్ టీ గ్లోరైటోన్ అనే రసాయనాలు ఉంటాయి. అశ్వగంధ పొడిని నెయ్యితో కలిపి పంచదారతో తీసుకుంటే నిద్రలేమి సమస్య పరిష్కారం అవుతుంది. అశ్వగంధతో ఏమందు తీసుకున్నా దాని పనితనం రెండింతలు అవుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతారు. అశ్వగంధ ఉత్పత్తులు ఉల్లాసాన్నిచ్చి, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి. ఇన్ని గుణాలున్న అశ్వగంధకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో డిమాండ్ ఉంది. సమశీతోష్ణంగా ఉండే మన దేశంలో బాగా పెరుగుతుంది. ఉత్తరాది రాష్ట్రాల రైతులు వాణిజ్య పంటగానూ దీనిని పండిస్తున్నారు. పీవీ వనంలో ఈ సంవత్సర కాలంలో ఏకంగా వంద అశ్వగంధ మొక్కలను నాటాం. ఈ మొక్కలను మన వనానికి ఉచితంగా అందించిన గిరిజన సోదరులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# అసలు మేక పాలను తాగవచ్చా.. లేదా..? ఈ పాలను తాగితే ఎలాంటి లాభాలు కలుగుతాయి..?



పాలు.. ఈ పేరు చెప్పగానే మనకు ఆవు పాలు లేదా గేదె పాలు గుర్తుకు వస్తాయి. చాలా మంది తమ అభిరుచిని బట్టి ఆవు లేదా గేదె పాలను వాడుతుంటారు. వాటితో తయారు చేసిన పెరుగు, నెయ్యి వంటివి తింటుంటారు. అయితే వాస్తవానికి ఇవి రెండే కాదు, మనం మేక పాలను కూడా సేవించవచ్చు. ఇవి కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అయితే మేక పాలను తాగాలా.. వద్దా.. అని చాలా మంది సందేహం వ్యక్తం చేస్తుంటారు. కానీ మేక పాలను తాగవచ్చని, వీటితో ఎలాంటి దుష్పరిణామాలు కలగవని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలకు చెందిన ప్రజలు మేక పాలను తాగుతుంటారు. మేక పాలలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. పలు వ్యాధులను నయం చేసుకునేందుకు సహాయం చేస్తాయి.

**పోషకాలు అధికం..**

మేక పాలు చాలా సులభంగా జీర్ణమవుతాయి. ఆవు లేదా గేదె పాలు కొందరికి సరిగ్గా జీర్ణం కావు. అలాంటి వారు మేక పాలను సేవించవచ్చు. ఇవి తేలిగ్గా జీర్ణమవుతాయి. పోషకాలు సులభంగా లభిస్తాయి. మేక పాలలో లాక్టోస్ సైతం చాలా తక్కువగా ఉంటుంది. కనుక పాలు అంటే అలర్జీ ఉన్నవారు మేక పాలను తాగవచ్చు. మేక పాలతో తయారు చేసిన పెరుగు సైతం ఎంతో రుచిగా ఉంటుంది. ఇది తేలిగ్గా జీర్ణమవుతుంది. ఇందులో ఉండే పోషకాలను శరీరం సులభంగా శోషించుకుంటుంది. పొట్టలో అసౌకర్యం ఉన్నవారు ఈ పెరుగును తింటే ఉపయోగం ఉంటుంది. మేక పాలను పోషకాలకు గనిగా చెప్పవచ్చు. వీటిలో హై క్వాలిటీ ప్రోటీన్లు ఉంటాయి. ఇవి కండరాల నిర్మాణం, మరమ్మత్తులకు దోహదం చేస్తాయి. మేక పాలలో క్యాల్షియం కూడా అధికంగానే ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆవు పాల కన్నా అధిక మొత్తంలో క్యాల్షియం మేక పాలలోనే ఉంటుంది. కనుక ఎముకలు బలంగా ఉండాలనుకునే వారు మేక పాలను తాగుతుంటే మేలు జరుగుతుంది.

**బీపీ నియంత్రణకు..**

మేక పాలలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. నాడులు, కండరాల పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో కండరాలు ప్రశాంతంగా మారుతాయి. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మేక పాలలో అధికంగా ఉండే మెగ్నిషియం ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. నాడుల పనితీరును మెరుగు పరుస్తుంది. ఈ పాలలో ఉండే సెలీనియం శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. దీని వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం మేక పాలలో ఉండే ఐరన్, క్యాల్షియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీని వల్ల పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. మేక పాలలో మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. దీంతోపాటు శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. బీపీ నియంత్రణలో ఉండేలా చేస్తాయి.

**అలర్జీలు ఉన్నా కూడా..**

ఆవు లేదా గేదె పాలు అంటే కొందరికి అలర్జీ ఉంటుంది. కారణం ఆ పాలలో ఉండే ఎ1 కెసిన్ అనే ప్రోటీన్ పదార్థమే. అయితే మేక పాలలో ఎ2 కెసిన్ ఉంటుంది. కనుక మేక పాలను తాగితే అలర్జీ సమస్య ఉండదు. సాధారణ పాలు అంటే పడని వారు కూడా మేక పాలను సేవించవచ్చు. మేక పాలతో సబ్బులను సైతం తయారు చేస్తారు. ఇవి మాయిశ్చరైజింగ్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక చర్మానికి తేమను అందిస్తాయి. దీని వల్ల చర్మం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఈ పాలలో అధికంగా ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. ఇక మేక పాలను సాధారణ పాలలాగే తీసుకోవచ్చు. బాగా మరిగించి తాగాల్సి ఉంటుంది. లేదా మీరు వాటితో టీ, కాఫీ తయారు చేసి కూడా తాగవచ్చు. పెరుగు తయారు చేసి తినవచ్చు.

# మీడియా ముసుగులో కుట్రలు



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అడ్డుకోవడంలో పలు రాజకీయ పార్టీల కుట్రలకు, కుతంత్రాలకు ఏ మాత్రం తీసిపోకుండా తన వంతు పాత్ర పోషించింది ఓ వర్గం మీడియా. తెలంగాణ ఉద్యమాన్ని తక్కువ చేసి చూపించడం మొదలుకొని ఉద్యమాన్ని తప్పుబట్టే ప్రశ్నలు రాసిచ్చి అడిగించడం దాకా అన్ని ప్రయత్నాలు చేసింది. ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ప్రతి పోరాటాన్నీ పత్రికల్లో, చానళ్లలో కనిపించకుండా అణచిపెట్టిన సందర్భాలకు లెక్కే లేదు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ అస్తిత్వాన్ని , ఆత్మగౌరవాన్ని సగర్వంగా చాటి చెప్పేలా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పటిష్ఠ చర్యల వల్ల ఈ మీడియా సంస్థలు వెనక్కి తగ్గక తప్పలేదు. అయినప్పటికీ దాదాపు దశాబ్ద కాలం పాటు ఈ తెలంగాణ ద్రోహులంతా నివురుగప్పిన నిప్పులాగానే ఉన్నారు. ఇప్పుడు అధికార మార్పిడి జరిగిన మొదటి రోజు నుంచీ ఇన్నేండ్లు దాచుకున్న అక్కసునంతా వెళ్లగక్కుతున్నారు. 'ఇసుంట రమ్మం టే ఇల్లంతా నాదే' అంటున్నారు. పూటకో కొత్త కుట్రతో తెలంగాణను దోచుకొని ఆగం చేయడమే తక్షణ కర్తవ్యంగా వ్యవహరిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అడవి, వన్యప్రాణి పరిరక్షణ నుంచి కేవలం రాజకీయ సమస్యగా మార్చే కుట్ర ఇప్పుడు జరుగుతున్నది. రేవంత్ సర్కార్ బుల్డోజర్లతో కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల అటవీ భూమిని నామరూపాల్లేకుండా చేసే ప్రయత్నం మొదలుపెట్టిన దగ్గరి నుంచి తెలంగాణ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేసిన, పనిచేస్తున్న మీడియా సంస్థల ద్వారా ఈ కుట్రలు మరింత ఊపందుకున్నాయి. సాక్షాత్తు సుప్రీంకోర్టు 'కంచ గచ్చిబౌలి ఫారెస్ట్' అని ప్రస్తావించినా, కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటిలాగే అబద్ధాల ప్రచార అస్త్రాన్ని సంధిస్తూ వస్తున్నది. ఏప్రిల్ 16న కేసు విచారణ జరగనున్న నేపథ్యంలో కంచ గచ్చిబౌలిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి నివేదిక ఇవ్వడానికి కేంద్ర సాధికార కమిటీ హైదరాబాద్‌కు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మూడు పార్టీలు కమిటీకి చుక్కలు చూపించాయని ఓ చానల్‌లో 'బర్నింగ్ టాపిక్' అనే ప్రోగ్రామ్‌లో కథనాలు ప్రదర్శించారు. ఇది ముమ్మాటికీ రాజకీయ అంశంగా ముద్ర వేసే కుట్రే. ఇందులో భాగంగానే ఒకవైపు పార్టీల వాదనలు అని చెప్తూనే, కాంగ్రెస్ మీద ఆరోపణలతో పాటు ఇందులోకి బీజేపీని లాగేసింది బీఆర్ఎస్ అనే తన ఉద్దేశాన్ని ఆపాదించే ప్రయత్నం చేసింది ఆ చానల్. దేశమంతటికి, జాతీయ మీడియాకు ఇది పర్యావరణ కోణంలో కనిపించగా.. తెలంగాణలో చాలా మీడియా సంస్థలకు ఇది రాజకీయ కోణంగా మాత్రమే ఎందుకు కనిపిస్తుందనేది అసలు ప్రశ్న. ఒకవైపు కంచ గచ్చిబౌలి భూములు ముమ్మాటికీ వర్సిటీకి చెందినవేనని సాధికార కమిటీ ఎదుట బీఆర్ఎస్ గట్టిగా వాదించిందని అంటూనే, మరోవైపు ఈ వ్యవహారంలో బీజేపీ మధ్యేమార్గంగా వర్సిటీ వైపు ఉందని ఎల్లో మీడియా చెప్పింది. భూములు యూనివర్సిటీకి చెందినవేననే మాటకు.. వర్సిటీ వైపు ఉండటానికి వ్యత్యాసం ఏంటో వాళ్లకే తెలియాలి. యూనివర్సిటీ వైపు బీజేపీ ఉండటమనేది మధ్యేమార్గం ఎలా అవుతుందో రాసిన వాళ్లకే తెలియాలి. బీజేపీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం మీద గట్టిగా పోరాడేది కానీ ఇక్కడ విచిత్రంగా కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ మీదే బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. దీని వెనక ఉన్న ఉద్దేశాన్ని కవర్ చేయడానికి సదరు చానల్ గట్టిగానే ప్రయత్నించింది. రూ.10 వేల కోట్ల కుంభకోణం ఆరోపణలు కాంగ్రెస్‌తో పాటు తన మీదికి వచ్చేదాకా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో బీజేపీ అంటీముట్టనట్టుగానే ఉందని ఇదే ప్రోగ్రామ్‌లో ఒక వ్యాఖ్య చేయడం కొసమెరుపు. మీడియా కథనాల్లో విశ్వసనీయతపై కొన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏదైనా కీలక సంఘటన జరిగినప్పుడు సంబంధిత డేటాను, డాక్యుమెంట్లతో సహా సంపాదించి వార్తలు ప్రసారం చేసే ఆ చానల్‌కు కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి డేటా, డాక్యుమెంట్లు కనిపించలేదా? లేక ఈ అంశాన్ని రాజకీయ అంశంగా మార్చడానికి వాస్తవాలు దాచిపెట్టారా? అనేది తెలియాల్సి ఉంది. కాంగ్రెస్ అనుకూల చానళ్ల విషయంలో ఈ సందేహానికి తావు లేదు. ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వ అజెండా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అజెండానే వాటి కార్యాచరణ కాబట్టి. బుల్డోజర్లతో చెట్లన్నీ నేలమట్టం చేయడం వల్ల ఆవాసాలు కోల్పోయి కుక్కల దాడుల్లో జింకలు ప్రాణాలు కోల్పోతుంటే.. దాన్ని కప్పిపుచ్చడానికి ఎండాకాలం నీళ్ల కోసం బయటికొచ్చి చనిపోతున్నాయని, హెచ్‌సీయూలో ఇదంతా సహజమని ఎల్లో మీడియా అబద్ధపు కథనాలు వండివారుస్తున్నది. బీకాన్ సంస్థతో టీజీఐఐసీ ఒప్పందం చేసుకునే నాటికి ఆ భూములు నిషిద్ధ జాబితాలోనే ఉన్నాయి. యాజమాన్య హక్కులు లేకుండానే టీజీఐఐసీ ఈ భూములను ఎట్లా కుదువబెట్టి రూ.10 వేల కోట్ల లోన్ తీసుకుందని, భూముల విలువను ఎకరం రూ.100 కోట్ల నుంచి రూ.75 కోట్లకు తగ్గించి, భారీ ఆర్థిక కుంభకోణం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధారాలతో సహా బయటపెట్టారు. అయితే కంచ అంటే గ్రేజింగ్ అని, పశువులు మేసే ప్రాంతమని, ఏండ్లుగా ఖాళీగా ఉండటం వల్ల చెట్లు పెరిగాయని మంత్రి శ్రీధర్‌బాబు తన అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు. గతంలో ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో హామీలన్నీ అమలు చేశామని చెప్పారు. కానీ, తెలంగాణలో క్షేత్రస్థాయిలో హామీలు ఎంతవరకు అమలయ్యాయనేది ప్రజలకు తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చెప్పే మాటల్లో విశ్వసనీయత ఎంతనేది ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'నమ్మికొని అధికారము ఇస్తే నమ్మకము పోగొట్టుకుంటివి పదవి అధికారము బూని పదిలముగా తల బోడిజేస్తివి' అన్న మహాకవి కాళోజీ మాటలను ఇప్పుడు అక్షరాలా నిజం చేసి చూపించింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ భూముల వ్యవహారం అటవీ, వన్యప్రాణులు, పర్యావరణం, హెచ్‌సీయూకు సంబంధించినది. దీన్ని దారిమళ్లించి, కేవలం రాజకీయ అంశంగా మారిస్తే అంతిమంగా నష్టం తెలంగాణ సమాజానికే. మరి లాభం ఎవరికి అంటే తెలంగాణ ద్రోహులకు, వ్యతిరేకులకు అనేది సుస్పష్టం.

# హస్తం-బీజేపీ.. పటేల్ పంచాయితీ



స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను సొంతం చేసుకోవడానికి బీజేపీ ఆరాటపడుతున్నది. ఆ దేశభక్తునికి మతం మకిలి అంటించే ప్రయత్నం చేస్తున్నది. ఇంతకాలం తనకేమీ పట్టనట్టు వ్యవహరించిన కాంగ్రెస్.. పటేల్ తమవాడేనని కొత్త రాగం ఎత్తుకుంది. పటేల్ స్ఫూర్తితో మతతత్వంపై పోరాటం చేస్తామని ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన పార్టీ వర్కింగ్ కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో కాంగ్రెస్ ప్రకటించింది. దేశం కోసం సర్వస్వం త్యాగం చేసి పోరాడిన వీరులను, వారి విజయాలను స్ఫూర్తిదాయక చరిత్ర నుంచి అపహరించి తమ ఖాతాల్లో వేసుకోవడానికి పథకం ప్రకారం ఈ రెండు ప్రధాన జాతీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. అందరివాడైన గాంధీజీని తమవాడేనని చెప్పుకొంటూ చెలామణి అవుతున్న కాంగ్రెస్ దారిలో స్వాతంత్ర్య ఉద్యమంలో ఏ పాత్రలేని బీజేపీ అమరులైన స్వాతంత్ర్య ఉద్యమకారులను ఒక్కొక్కరిని తన వైపు లాక్కుంటున్నది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చే వరకు పోరాడిన వీరులంతా ఈనాటి కాంగ్రెస్, బీజేపీలకు ఏ మాత్రం సంబంధం లేని వాళ్లు. ఎందుకంటే స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్ యథాతథంగా లేదు. ఎన్ని ముక్కలైందో ఆ పార్టీ వారికే తెలియదు. ఇవాళ కనిపిస్తున్న కాంగ్రెస్ అందులో ఓ ముక్క. ఇక బీజేపీ 1951లో భారతీయ జన్ సంఘ్ (దీపం గుర్తు)గా ప్రారంభమై, 1977లో జనతా పార్టీలో విలీనమై, తిరిగి 1980లో భారతీయ జనతా పార్టీగా అవతరించింది. స్వాతంత్ర్యం సిద్ధించే నాటికి, పటేల్ గతించిన 1950 నాటికి ఆ పార్టీ పుట్టనే లేదు. స్వాతంత్ర్యానికి ముందు కాంగ్రెస్ ఒక పార్టీ కాదు. ఒక విశాల ఐక్య వేదిక. కాంగ్రెస్ అంటేనే సభ లేదా సమావేశమని అర్థం. అందులో అందరూ ఉన్నారు. అందుకే స్వాతంత్ర్యం రాగానే కాంగ్రెస్‌ను రద్దు చేయమని గాంధీజీ అన్నారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం రావడంతోనే కాంగ్రెస్ చిరస్మరణీయ పాత్ర ముగిసింది. 1952 తొలి లోక్‌సభ సాధారణ ఎన్నికల నాటికి కాంగ్రెస్ అధికారం కోసం రంగంలోకి దిగిన ఫక్తు రాజకీయ పార్టీగా అవతరించింది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండూ తమ పూర్వీకులను మరచిపోయి చాలా కాలమైంది. మాజీ ప్రధాని వాజపేయి, ఉక్కు మనిషిగా పేరు తెచ్చుకున్న లాల్ కృష్ణ అద్వాని అతిరథ మహారథులే అయినా, బీజేపీని తొలిసారిగా కేంద్రంలో అధికారంలోకి తెచ్చినవారే అయినా ప్రస్తుత కమలం నేతలు వారిని పట్టించుకోవడం మానేశారు. మోదీ-షా పూజల్లో పునీతులు అవుతున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీకి చెందిన స్వాతంత్ర్యోద్యమ నేతలు, త్యాగధనులు ప్రజా నాయకులు ఎందరో ఉన్నా కేవలం ఇందిరమ్మ, రాజీవ్ నామస్మరణలోనే ఆ పార్టీకి చెందిన నేటి నేతలు తరిస్తున్నారు. చివరికి నెహ్రూను కూడా మర్చిపోయారు. బీజేపీ అంటే మోదీ- షా, కాంగ్రెస్ అంటే ఇందిరమ్మ, రాజీవ్.. ఇదీ నేటి జాతీయ రాజకీయ ముఖచిత్రం. ఈ రెండు పార్టీలకు పటేల్ ఉన్నట్టుండి ఆరాధ్యుడు అయిపోయారు. హిందూత్వ లౌకిక రాజకీయాలతో దేశం సైద్ధాంతికంగా నిలువునా చీలిపోతున్న ఈ సందర్భంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పటేల్ భుజంపై తుపాకీ పెట్టి కాల్చాలని చూస్తున్నాయి. పటేల్‌ను ఎవరైనా అభిమానించవచ్చు. ఆరాధించవచ్చు. కానీ, ఒక మతానికి ప్రతినిధిగా, పరిరక్షకునిగా వక్రీకరించి చూపడం పటేల్‌ను అవమానించడమే. దురదృష్టం ఏమిటంటే.. బీజేపీ ప్రత్యక్షంగా, కాంగ్రెస్ పరోక్షంగా అదే పని చేస్తున్నాయి. వాస్తవానికి పటేల్ తన విధ్యుక్తధర్మాన్ని నిర్వర్తించారు. జునాగఢ్, హైదరాబాద్ పాలకులు ఒకవేళ హిందువులై ఉండి, విలీనానికి వ్యతిరేకించినా పటేల్ అదే పని చేసేవారు. గాంధీజీ హత్యానంతరం బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్‌నూ కేంద్ర హోం మంత్రిగా పటేల్ నిషేధించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 559 సంస్థానాలు నయానో, భయానో దేశంలో విలీనమయ్యాయి. కశ్మీర్ సమస్య జటిలం కాగా జునాగఢ్, హైదరాబాద్ సంస్థానాలు విలీనం కాకుండా మొరాయించాయి. అప్పుడు ఉప ప్రధానిగా, హోం మంత్రిగా ఉన్న పటేల్ వరుసగా ఒక్కొక్క సంస్థానాన్ని దండోపాయంతో దారికి తెచ్చుకుని 1948 నాటికి దేశంలో విలీనం చేశారు. మరీ కొరకరాని కొయ్యగా మారిన నిజాంను లొంగదీసుకోవడానికి హైదరాబాద్ నాలుగు వైపుల నుంచి భారత సైన్యాలు దాడి చేశాయి. అది సైనిక చర్య. కానీ, పోలీస్ చర్యగా పేరు పడింది. నాటి ప్రధాని నెహ్రూకు గాని, రక్షణ మంత్రి బల్దేవ్‌సింగ్‌కు గాని ఈ విజయంలో వాటా దక్కలేదు. ప్రధాని అధ్యక్షతన క్యాబినెట్ ఆమోదం, సైన్యాలకు రక్షణ మంత్రి ఆదేశం లేకుండా సైనికచర్య సాధ్యమయ్యేదేనా? జునాగఢ్ (గుజరాత్), హైదరాబాద్ సంస్థానాల్లో పాలకులు ముస్లింలు. మెజార్టీ ప్రజలు హిందువులు. ప్రజామోదం లేని నిరంకుశ రాజ్యాధికారాలను కూలదోసిన వీరునిగా కంటే ముస్లిం పాలనను అంతమొందించిన హిందూ త్వ నాయకునిగా పటేల్‌ను స్థిరపరచడంలో గుజరాత్‌లో బీజేపీ విజయం సాధించింది. గుజరాత్‌లోని సర్దార్ సరోవర్ వద్ద ఏకంగా 182 మీటర్ల ఎత్తైన పటేల్ మహా విగ్రహాన్ని ప్రతిష్ఠించింది.ఇంతకాలం పటేల్‌ను పట్టించుకోని కాంగ్రెస్ ఇప్పుడు కండ్లు తెరిచింది. మొన్నటి అహ్మదాబాద్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో రాహుల్‌గాంధీ ప్రసంగిస్తూ పటేల్ తమవాడని చెప్పి, ఒప్పించడానికి చాలా కష్టపడ్డారు. నెహ్రూ-పటేల్ మధ్య బీజేపీ ప్రచారం చేస్తున్నట్టుగా విభేదాలు లేవని అన్యోన్యంగా ఉండేవారని చెప్పుకొచ్చారు. పటేల్‌కు తామే వారసులమని బీజేపీ చెప్పుకోవడాన్ని ఖండించారు. వాస్తవానికి పటేల్ 1947-50 మధ్యకాలంలో నెహ్రూ మంత్రివర్గంలో ఉప ప్రధాని, హోం మంత్రి. స్వాతంత్ర్యోద్యమ కాలంలో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు. కనుక ఆయన్ను కాంగ్రెస్ ఎప్పుడో సొంతం చేసుకోవాల్సింది. కానీ, మర్చిపోయారు. విశేషమేమిటంటే నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్ ప్రధానులుగా ఏలిన కాలంలో భారతరత్న పురస్కారానికి పటేల్ నోచుకోలేదు. 1975 ఆయన శత జయంతి సంవత్సరం. అప్పటి ప్రధాని ఇందిరమ్మ ఆ సందర్భంలోనైనా ప్రకటించి ఉంటే బాగుండేది. పటేల్ గతించిన నాలుగు దశాబ్దాల తర్వాత 1991లో పటేల్‌కు భారతరత్న పురస్కారం ప్రకటించి నాటి ప్రధాని పీవీ పుణ్యం కట్టుకున్నారు. 1975-77 ఎమర్జెన్సీ కాలంలో అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న దేవకాంత బారువ 'ఇండియా ఈజ్ ఇందిర, ఇందిర ఈజ్ ఇండియా' అని ఏ ముహూర్తంలో అన్నారో కానీ, తదాదిగా ఇందిరమ్మ, రాజీవ్.. నేడు సోనియమ్మ, రాహుల్. కాంగ్రెస్ అంటే ఇంతే. ఇదే అదనుగా బీజేపీ చాణక్యం ప్రదర్శించి పటేల్‌ను తన వైపు లాగేసుకుంది. కాంగ్రెస్ నేతలకు పటేల్ అవసరం చేతులు కాలాక తెలియవచ్చింది. తమపై బీజేపీ చల్లుతున్న బురద నుంచి తప్పించుకోవడానికి పటేల్ వెనుక దాక్కోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నది. అహ్మదాబాద్ ప్రకటన అంతరార్థం అదే. పటేల్‌ను ఎవరైనా అభిమానించవచ్చు. ఆరాధించవచ్చు. కానీ, ఒక మతానికి ప్రతినిధిగా, పరిరక్షకునిగా వక్రీకరించి చూపడం పటేల్‌ను అవమానించడమే. దురదృష్టం ఏమిటంటే.. బీజేపీ ప్రత్యక్షంగా, కాంగ్రెస్ పరోక్షంగా అదే పని చేస్తున్నాయి. వాస్తవానికి పటేల్ తన విధ్యుక్తధర్మాన్ని నిర్వర్తించారు. జునాగఢ్, హైదరాబాద్ పాలకులు ఒకవేళ హిందువులై ఉండి, విలీనానికి వ్యతిరేకించినా పటేల్ అదే పని చేసేవారు. గాంధీజీ హత్యానంతరం బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్‌నూ కేంద్ర హోం మంత్రిగా పటేల్ నిషేధించారు. అదే నిజాంను గవర్నర్ స్థాయిలో హైదరాబాద్ రాష్ట్రానికి రాజ్ ప్రముఖ్‌గా నియమించారు. వివిధ సందర్భాలలో అప్పటి ప్రధాని నెహ్రూతో పటేల్ విభేదించారు. చరిత్రను సరిగా అర్థం చేసుకోలేని రాజకీయ నాయకులు వికృత వ్యాఖ్యానాలు, విపరీత భాష్యాలు చేస్తున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓ సందర్భంలో ప్రసంగిస్తూ చిత్రంగా కాంగ్రెస్ పూర్వీకుల జాబితాలో భగత్ సింగ్‌ను కూడా చేర్చారు. ఇలా సమర వీరులకు, అమరవీరులకు, దేశభక్తులకు పార్టీలు, మతాలు, కులాల రంగులు పూసుకుంటూపోతుంటే భవిష్యత్తు తరాలకు ఎవరూ స్వచ్ఛంగా, సత్యంగా మిగలరేమో?

# శతవసంతాల కుసుమాకరం రామరాజు



పల్లెపదాలలో, పామరజనాలలో పరిఢవిల్లిన సమాజ సంస్కృతుల్లోని మహత్త్వాన్ని దాక్షిణాత్య భాషల్లోనే ప్రప్రథమంగా వెలుగులోకి తెచ్చిన క్రాంతదర్శులు ఆచార్య బిరుదురాజు రామరాజు. అనాదృత వాఙ్మయంగా ఈసడించుకున్న జానపదాన్ని అందలాన్నెక్కించి అక్షరాభిషేకం చేసిన అమృతమూర్తులు వారు. జానపదం జ్ఞానపథం అంటూ వివిధ విశ్వవిద్యాలయాల్లో విశిష్ట పరిశోధన విభాగంగా విరాజిల్లుతూ నేటికి మూణ్నాలుగు వందలకుపైగా పరిశోధన గ్రంథాలు వెలువడడానికి నిస్సందేహంగా వారు చూపిన తోవయే రాజమార్గం. మరెన్నో సిద్ధాంత గ్రంథాలకు తెరిచిన ద్వారం వారి సిద్ధాంత గ్రంథం. ఎంత తరచి చూసినా తరగని గనిగా జానపదం ఇంకా ఇంకా విస్తరిస్తూనే ఉంది. తాళీదళ సంపుట ప్రకట కాంతారాలలో మూలుగుతున్న ప్రాచీన సంస్కృతాంధ్ర కావ్యాలనెన్నింటినో సేకరించి వెలుగులోకి తెచ్చిన పరిశోధన తత్పరులు వారు. సంస్కృత 'వసుచరిత్ర', శ్రీకృష్ణదేవరాయల 'జాంబవతీ పరిణయం', శ్రీనాథ కృత 'శివరాత్రి మహాత్యం' (పంచమాశ్వాసం), చింతలపల్లి ఛాయాపతి 'రాఘవాభ్యుదయం', సాయపనేని వెంకటాద్రి నాయకుని 'సకలజీవ సంజీవనం', మధురవాణి 'రామాయణసార తిలకం', కాకతీయ ప్రతాపరుద్రుని 'ఉషా రాగోదయం', వెల్లాల ఉమామహేశ్వరశాస్త్రి 'శృంగారశేఖర భాణం', 'ప్రసన్న రాఘవ నాట్య ప్రబంధం' మొదలైనవాటిని తొలిసారిగా లోకానికి తెలియజేసిన పరిశోధక వతంసులు వారు. 'మరుగున పడిన మాణిక్యాల'ను 'చరిత్రకెక్కిన చరితార్థులు'గా మార్చగలిగిన వారి పరుసవేదితనం ఆశ్చర్యదాయకం. పారతంత్ర్య శృంఖలాబద్ధమైన సమాజంలో పుట్టి, కాంగ్రెస్ కార్యకర్తగా ప్రజా ఉద్యమాలలో చూపిన తెగువ, కనబరిచిన ఆసక్తి, సమాజ పరిణామ గమనాల పట్ల వారికున్న అవగాహనకు దర్పణం. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యాపకులుగా, ఆచార్యులుగా చూపిన దీక్షాదక్షతలు, కాకతీయ విశ్వవిద్యాలయం ఆవిర్భావ సమయంలో దాని రూపురేఖలను తీర్చిదిద్దిన వారి సామర్థ్యం.. దూరదృష్టి నేటికీ ఆదర్శప్రాయం. ప్రాచ్యవిద్వన్మహాసభల నిర్వహణలో, జానపద సదస్సులను, సారస్వత శిబిరాలను నడిపించిన తీరులో, పలు సాహిత్య సాంస్కృతిక సంస్థలకు పట్టుకొమ్మ అయి నిలిచిన రీతిలో వారి దార్శనికత సువ్యక్తం. వివిధ విశ్వవిద్యాలయ తెలుగుశాఖలకు పాఠ్యప్రణాళిక సంఘ సభ్యునిగా, పరీక్షకునిగా వారు చేసిన దోహదం అపూర్వం. సంస్కృత సాహిత్యానికి ఆంధ్రుల సేవను ఉగ్గడించినా, గీర్వాణాంధ్ర కావ్యాలను పరిష్కరించినా, ఉర్దూ-తెలుగు నిఘంటువులను నిర్మించినా, ఎన్నెన్నో పరిశోధనా పత్రాలను సమర్పించినా, ఎందరికో పర్యవేక్షకులై మార్గదర్శనం చేసినా ఇంకా ఎడతెగని సాహిత్యపిపాస వారిలో గోచరించి ఆశ్చర్యం గొలిపేది. మొదటి సాధారణ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి టికెట్ లభించినా, జిల్లా పంచాయతీరాజ్ ఆఫీసర్‌గా ఉన్నతోద్యోగం వచ్చినా వాటిని తోసిరాజని అధ్యాపక వృత్తినే స్వీకరించడం తెలుగు భాషా సంస్కృతుల మీద, అధ్యయన అధ్యాపనల మీద వారికున్న ప్రగాఢ అభిమానానికి తార్కాణం. విద్యాభ్యాస కాలంలో, ఉద్యోగ నిర్వహణలో ఎవరికీ తలవంచని రాజసం, ఎవరినీ యాచించని ఆత్మాభిమానం, నిలబెట్టుకున్న ఆత్మగౌరవం సింహ సదృశంగా మెలిగిన విధానం అనితర సాధ్యం. అపూర్వాంశం. అఖిలభారత స్థాయిలో జాతీయ పరిశోధనాచార్యులుగా వారు పొందిన అరుదైన గౌరవం తెలుగునాట 'అద్వితీయమైనది', నిరుపమానమైనది. శివానంద విశిష్ట పౌరసన్మానం, అజో విభో కందాళ ప్రతిభామూర్తి సత్కారం, తెలుగు విశ్వవిద్యాలయ విశిష్ట పురస్కారం, రాజాలక్ష్మీ ఫౌండేషన్ సన్మానం, సీపీ బ్రౌన్ అకాడమీ సత్కారం మొదలైనవి వారు జీవితంలో పండించుకున్న ఉన్నతత్వానికీ, సాధించుకున్న ఉత్తమత్వానికీ ఎత్తిన జయపతాకలు. సాహిత్య పరిశోధనం, సామాజిక పరిశీలనం, వైయక్తిక జీవనం అంతిమ గమ్యం ఆధ్యాత్మికపుటంచులు చేరుకోవడమేనన్నది వారి జీవితం ద్వారా మనం నేర్చుకోవాల్సిన పాఠం. ఉద్యోగ విరమణ అనంతరం రెండున్నర దశాబ్దాలపాటు 'ఆంధ్రయోగుల సేవ'లో వారు జీవితాన్ని కర్పూరంలా కరిగించుకొన్న తీరు అనితర సాధ్యం. ఏడు సంపుటాలలో 500 దాకా ఆంధ్రయోగుల జీవిత విశేషాలు, వారు చూపిన లీలలను సేకరించి, అక్షరీకరించి అందించిన వారి శ్రమ నాన్యతో దర్శనీయం. నవవిధ భక్తుల్లో స్మరణభక్తికి నిదర్శనం ఈ 'ఆంధ్ర యోగుల' సంపుటాలు సత్యసాయి పాదపద్మాల చెంత సమర్పించుకున్న వారి జీవితం ధన్యం, వారి రచనావ్యాసంగం ధన్యతమం. 1983లో ఎంఏ విద్యార్థిగా చేరిన నన్ను వారు చేరదీసిన తీరు, అజీవం ప్రదర్శించిన వాత్సల్యం ఎంతో అపురూపమైనవి. 1984లో వారి షష్టిపూర్తి ఉత్సవంలో కార్యకర్తగా పనిచేసిన నాకు, వారి అంతిమయాత్రలో చిట్ట చివరిదాకా నిలిచి అశ్రునివాళి అర్పించిన నాకు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుని హోదాలో అధికారికంగా వారి శతజయంతి ఉత్సవంలో అంజలి ఘటించే సౌభాగ్యం సిద్ధించడం నిజంగా నాకు ఆనందదాయకం.

## రోజూ కొబ్బరినూనెను తీసుకుంటే ఇన్ని లాభాలు ఉన్నాయా..? ఆశ్చర్యపోతారు..!



కొబ్బరినూనెను చాలా మంది జుట్టు సంరక్షణ కోసం ఉపయోగిస్తుంటారు. కొబ్బరినూనె శిరోజాలకు ఎంతో మేలు చేస్తుంది. కొబ్బరినూనెను రాయడం వల్ల జుట్టు మృదువుగా మారుతుంది. కాంతివంతంగా తయారవుతుంది. శిరోజాలు సహజసిద్ధమైన నిగారింపును సొంతం చేసుకుంటాయి. చుండ్రు తగ్గుతుంది. జుట్టు చివర్లు చిట్లిపోవడం నుంచి బయట పడవచ్చు. శిరోజాలకు చక్కని పోషణ లభించి ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. అయితే వాస్తవానికి కొబ్బరినూనె మనకు కేవలం శిరోజాల సంరక్షణకే కాదు, పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలకు కూడా పనిచేస్తుంది. కొన్ని ప్రాంతాల వాసులు కొబ్బరినూనెను సేవిస్తుంటారు. కొబ్బరినూనెలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. కొబ్బరినూనెను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక పోషకాలను పొందవచ్చు. పలు వ్యాధుల నుంచి బయట పడవచ్చు.

**అన్ని రకాల చర్మ సమస్యలకు..**

బాగా పండిన కొబ్బరి నుంచి నూనెను తీస్తారు. కొబ్బరికాయలు వాస్తవంగా చెప్పాలంటే పండ్ల జాతికి చెందుతాయి. కొబ్బరి నూనె చర్మాన్ని సహజసిద్ధంగా తేమగా మారుస్తుంది. మీరు రోజూ తినే ఆహారంలో ఒక టీస్పూన్ కొబ్బరినూనెను చేర్చుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. కోల్డ్ ప్రెస్డ్ విధానంలో తయారు చేసిన కొబ్బరినూనెలో పోషకాలు అధికంగా ఉంటాయి. రిఫైన్ చేయబడిన కొబ్బరినూనెను ఉపయోగించకూడదు. కొబ్బరినూనెలో యాంటీ ఆక్సిడెంట్లు, పాలిఫినాల్స్, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఈ నూనెలో మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. కొబ్బరినూనె యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల కొబ్బరినూనెను వాడితే అన్ని రకాల చర్మ సమస్యలు తగ్గుతాయి.

**పోషకాలు అధికం..**

శిరోజాల సంరక్షణకు కొబ్బరినూనె ఎంతో ఉపయోగపడుతుంది. కొబ్బరినూనెను వాడితే జుట్టుకు కలిగే నష్టాన్ని నివారించవచ్చు. దంతాలు, చిగుళ్ల సంరక్షణకు కూడా కొబ్బరినూనె పనిచేస్తుంది. 1 టేబుల్ స్పూన్ (11 గ్రాములు) కొబ్బరినూనె ద్వారా సుమారుగా 99 క్యాలరీల శక్తి లభిస్తుంది. 11 గ్రాములు కొవ్వు, 9.5 గ్రాముల శాచురేటెడ్ కొవ్వులు, 0.7 గ్రాముల మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, 0.2 గ్రాముల పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు లభిస్తాయి. కొబ్బరినూనెలో ఉండే మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల గజ్జి, తామర, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలకు కొబ్బరినూనె అద్భుతంగా పనిచేస్తుంది.

## రోజూ ఒక గ్లాస్ మజ్జిగను సేవిస్తే ఇన్ని లాభాలు కలుగుతాయా..?



సాధారణంగా చాలా మంది పెరుగును ఇష్టంగా తింటుంటారు. కానీ మజ్జిగను మాత్రం తీసుకోరు. అందులో నీటి శాతం అధికంగా ఉంటుందని చెప్పి మజ్జిగను సేవించేందుకు అంతగా ఇష్టపడరు. అయితే పెరుగు కన్నా మజ్జిగనే ఎక్కువ ఆరోగ్యకరమైందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మన శరీరంలోని వేడిని తగ్గించేందుకు రెండూ ఉపయోగకరమైనవే. కానీ మజ్జిగలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. కనుక ఇది మనకు ఇంకా ఎక్కువ మేలు చేస్తుందని అంటున్నారు. ఇక వేసవి కాలంలో రోజూ ఒక గ్లాస్ మజ్జిగను మధ్యాహ్నం సమయంలో తాగితే ఎంతో మేలు జరుగుతుంది. మజ్జిగ మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మజ్జిగను రోజూ సేవించడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి.

**జీర్ణ వ్యవస్థ పనితీరుకు..**

మజ్జిగ ప్రొ బయోటిక్ ఆహారాల జాబితాకు చెందినది. అందువల్ల మజ్జిగను రోజూ తాగితే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. కడుపు ఉబ్బరం, అసిడిటీ, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్ధకం తగ్గుతుంది. మజ్జిగలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. అందువల్ల మజ్జిగను రోజూ సేవిస్తే ఎముకలు, దంతాలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. మజ్జిగలో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం రోగాలు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. వ్యాధుల నుంచి రక్షణను అందిస్తుంది.

**బరువు తగ్గేందుకు..**

అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి మజ్జిగ మంచి ఆహారం అని చెప్పవచ్చు. మజ్జిగలో ప్రోటీన్లు ఎక్కువగా, కొవ్వు తక్కువగా ఉంటాయి. పెరుగుతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల బరువు తగ్గాలనుకునే వారికి మంచి ఆహారం అని చెప్పవచ్చు. దీన్ని తాగితే ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. ఆకలి వేయదు. దీంతో ఆహార్ తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. మజ్జిగను తాగడం వల్ల వేసవిలో శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందవచ్చు. దీంతో వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. ఎండ దెబ్బ నుంచి సురక్షితంగా ఉండవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

మజ్జిగలో అనేక ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మజ్జిగలో ఉండే బయో యాక్టివ్ సమ్మేళనాలు శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు మజ్జిగను సేవిస్తుంటే ప్రయోజనం ఉంటుంది. దీంతో గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. మజ్జిగలో ఉండే రైబోఫ్లేవిన్ లివర్ పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో లివర్‌లో ఉండు వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారు రోజూ మజ్జిగను సేవిస్తుంటే ఫలితం ఉంటుంది. చర్మ సంరక్షణకు కూడా మజ్జిగ మేలు చేస్తుంది. మజ్జిగను సేవిస్తుంటే డ్యామేజ్ అయిన చర్మ కణాలు మరమ్మత్తులకు గురవుతాయి. దీంతో చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. ఇలా మజ్జిగను రోజూ సేవిస్తే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# కొత్తగా పెండ్లయినోళ్లు శివుని గుడికి తొందరగా వెళ్లొద్దట..! ఎందుకో తెలుసా..?



శివ పార్వతుల బంధం చాలా ప్రత్యేకమైనది. కొంతమంది శివుడిని ప్రేమకు చిహ్నంగా చూస్తారు. ఆయన దివ్యమైన తపస్సు, సాధనతో సమానంగా పార్వతి ప్రేమను గౌరవించిన తీరు కారణంగా ఇది గుర్తింపు పొందింది. కానీ అదే సమయంలో మరికొంతమంది కొత్తగా పెళ్లైన జంటలు శివుడిని దర్శించకూడదని అంటారు. శివుడు పార్వతిని వివాహం చేసుకున్నా.. ఎక్కువగా తపస్సులో ఉండేవారు. ఆయన జీవితం తరచూ ఏకాంతంలో గడిచేది. అందుకే శివుడిని దర్శించే జంటలు కూడా తనలా ఏకాంతంలో ఉండే పరిస్థితిని ఎదుర్కోవచ్చని భావిస్తున్నారు. ఈ నమ్మకం ప్రకారం పెళ్లైన వెంటనే శివుడిని దర్శించడం వల్ల సంసార జీవితంలో ఒంటరితన భావనలు మొదలవుతాయని చెబుతారు. కొంతమంది కొత్తగా పెళ్లైన దంపతులు హనీమూన్ కు మతపరమైన ప్రదేశాలను ఎంచుకుంటారు. కానీ వాస్తవానికి హనీమూన్ అనేది దంపతులు తమ మధ్య సాన్నిహిత్యం పెంపొందించుకునే ప్రత్యేక సమయం. అలాంటి సమయంలో దేవాలయాల వంటి పవిత్రమైన స్థలాలకు వెళ్లడం అనేది శుభసూచకంగా పరిగణించబడదు. ముఖ్యంగా శివాలయానికి ఈ సమయంలో వెళ్లకూడదన్న నమ్మకం కొన్ని చోట్ల ప్రాచుర్యంలో ఉంది. ఎందుకంటే ఆ వాతావరణం శాంతిగా, భక్తి భావంతో ఉండేలా ఉండాలని భావిస్తారు. పురాణాల ప్రకారం శివలింగం పరమశివుని శక్తి స్వరూపంగా భావించబడుతుంది. దాన్ని స్పృశించడం వల్ల శుభ ఫలితాలు లభిస్తాయనే నమ్మకం ఉంది. అయితే కొత్తగా పెళ్లైన వధూవరులు ఈ సమయంలో శివలింగాన్ని తాకకూడదని చెప్పబడుతుంది. శివలింగం స్థానంలో పార్వతీ దేవిని పూజించడం శుభకార్యంగా పరిగణించబడుతుంది. ఇది దంపతుల మధ్య సఖ్యతను పెంచి వారి దాంపత్య జీవితం సుఖంగా సాగేందుకు సహాయపడుతుందని విశ్వసిస్తారు. పెళ్లైన వెంటనే పార్వతి దేవిని పూజించడం శుభప్రదమని అనేక పురాణాలు, గ్రంథాలు సూచిస్తున్నాయి. ఆమె కరుణ, శాంతి, ఐశ్వర్యం, సంతోషం వంటి శక్తుల ప్రతిరూపంగా భావించబడుతుంది. పార్వతీ దేవిని భక్తితో పూజించడం ద్వారా దాంపత్య జీవితం ప్రేమతో పరిపూర్ణంగా మారుతుందనే విశ్వాసం ఉంది. అందువల్ల కొత్తగా పెళ్లైన దంపతులు ఆమెను ఆరాధించడం ద్వారా శుభారంభంతో జీవితం ప్రారంభించవచ్చు. పెళ్లైన కొత్త జంటలు శివుడిని దర్శించకూడదన్న నమ్మకం పూర్వీకుల విశ్వాసాలపై ఆధారపడినదే. శివుడిపై భక్తి భావం నిలుపుకుంటూనే.. జీవితం ప్రారంభంలో పవిత్రతకు ప్రాధాన్యత ఇచ్చే ఉద్దేశంతో పార్వతి దేవిని పూజించడం శుభప్రదంగా భావించబడుతుంది.

# ఇంట్లో ఇలా ఉంటే భార్యాభర్తల మధ్య గొడవలు అవుతాయట.. ఎందుకో తెలుసా..?



వంటగది అనేది కేవలం భోజన తయారీ స్థలం మాత్రమే కాదు. ఇది కుటుంబ ఆరోగ్యం, శాంతి, బంధాలకు కేంద్రబిందువుగా పని చేస్తుంది. వాస్తు నియమాల ప్రకారం వంటగదిని ఉంచితే ఇంట్లో శుభ శక్తులు ప్రవహిస్తాయి. లేకపోతే నెగటివ్ ఎనర్జీ ఏర్పడి సంబంధాల్లో కలహాలు రావచ్చు. ఇంటి శక్తి సరైన మార్గంలో ప్రవహించాలంటే వాస్తు నియమాలు చాలా అవసరం. వంటగది అనేది కేవలం ఆహారం తయారు చేసే చోటు కాదు. ఇది కుటుంబ ఆరోగ్యం, సంబంధాల బలానికి కేంద్రంగా నిలుస్తుంది. వంట చేసే స్థలం, దిశ, ఉపయోగించే వస్తువుల శుభ్రత ఇవన్నీ జీవితంలో శాంతిని కలిగించడంలో సహాయపడతాయి. వాస్తు ప్రకారం వంట చేసే పాన్ సరైన స్థితిలో లేకపోతే లేదా తప్పుడు దిశలో ఉంచితే అది భార్యాభర్తల మధ్య కలహాలకు దారితీస్తుంది. మసి పట్టిన పాన్, విరిగిన పాత్రలు, కాలిపోయిన గిన్నెలు వంటగదిలో ఉండకూడదు. ఇవి ఆరోగ్యంపైనే కాకుండా సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. వంటగదిలో వాడని పాత పాన్ లేదా విరిగిన పాత్రలు ఉండటం మంచిది కాదు. ఈ పాత్రలు ప్రతికూల శక్తిని ఆకర్షిస్తాయి. దాంతో కుటుంబంలో అపార్థాలు, నమ్మక లోపాలు ఏర్పడతాయి. అటువంటి వస్తువులు వంటగదిలో ఉంటే వెంటనే తీసివేయాలి. తాజా, శుభ్రంగా ఉండే పాత్రలే వాడాలి. వంట చేసే స్థలం శుభ్రంగా ఉండకపోతే కుటుంబ సంబంధాల్లో కలతలు వస్తాయి. నూనె, మసి పట్టిన పాత్రలు ప్రతికూల భావాలను కలిగిస్తాయి. వంటగది చక్కగా, శుభ్రంగా ఉంటే అక్కడ నుంచి సానుకూల శక్తి వెలువడుతుంది. ఇది ఇంట్లో ఆనందకరమైన వాతావరణాన్ని తీసుకువస్తుంది. ఆహారం తయారు చేసేటప్పుడు మనసు ప్రశాంతంగా ఉండాలి. వంట చేసే సమయంలో మన భావనలు ఆహారంలో కలుస్తాయి. మనసు కోపంగా ఉంటే.. ఆ ఆహారం తినే వాళ్లపై దుష్ప్రభావం చూపుతుంది. ప్రేమగా, శాంతిగా వంట చేస్తే ఆ ఆహారం కుటుంబానికి ఆనందాన్ని ఇస్తుంది. వాస్తు ప్రకారం వోక్ లేదా పెనాన్ని తప్పుడు దిశలో ఉంచడం, మురికిగా వాడడం లేదా కోపంతో వాడటం సంసార జీవితం మీద ప్రభావం చూపుతుంది. ఇది భార్యాభర్తల మధ్య వాదనలు, ఉద్రిక్తత తీసుకురాగలదు. కానీ వాస్తు నియమాల ప్రకారం వాడితే అదే వోక్ ఆనందానికి మార్గం అవుతుంది. ఇలా చిన్న చిన్న వాస్తు మార్గదర్శకాలను పాటించడం వల్ల కుటుంబంలో శాంతిని తీసుకురాగలదు.

# ఓర్పుకు నిదర్శనం ఈ జంతువు.. దీని జీవిత రహస్యం మీకు తెలుసా..?



మన జీవితం సహనంతో ఒక పద్ధతి ప్రకారం సాగాలంటే కొన్ని జంతువుల నుంచి మనం నేర్చుకోవాల్సింది చాలా ఉంది. గాడిద ను మనం చిన్న చూపు చూసినా .. దాని జీవించే విధానం, దాని ప్రవర్తన మనకు ఎన్నో విషయాలను తెలియజేస్తుంది. గాడిద అనే మాటను కొందరు ఎగతాళి చేయడానికి వాడుతుంటారు. గాడిదకు కర్పూరం వాసన తెలుసా..? లాంటి సామెతలు అందుకే పుట్టాయి. కానీ నిజానికి ఇవన్నీ గాడిద నిజమైన స్వభావానికి చాలా దూరంగా ఉంటాయి. మనం గాడిదను ఎంత తక్కువగా మాట్లాడినా.. దాని గొప్ప లక్షణాల గురించి మనకు చాలా తక్కువ తెలుసు. గాడిదలు కష్టపడే జంతువులు. ఇవి తెలివిగలవిగా కూడా ఉంటాయి. వాటికి ఓపిక ఎక్కువగా ఉంటుంది. అవి తమ దారిలో అడ్డంకులు గుర్తించగలవు. అవసరమైతే మార్గాన్ని మార్చుకుని సమస్యను పరిష్కరించగలవు. ఇవి ప్రయాణంలో సమస్యలపై స్వతహాగా పరిష్కారం కనుగొనగలవు. గాడిదలు మానవ అభివృద్ధికి తోడుగా పనిచేసే జంతువులలో ఒకటి. ఇవి బలమైన కాళ్లతో భారాన్ని మోయగలవు. ఇవి చిన్నగా కనిపించినా చాలా బలం ఉంటుంది. గాడిదలు ఎక్కువ తినకపోయినా.. ఎక్కువ పని చేస్తాయి. వీటిపై ఎక్కువ బరువును మోపవచ్చు. గాడిద శాస్త్రీయ నామం ఈక్వస్ అసినస్. ప్రపంచంలో దాదాపు 40 రకాల గాడిదలు ఉన్నాయి. వాటి ముఖం మీద ముక్కు దగ్గర తెల్లగా ఉంటుంది. గాడిదలు సుమారు 90 నుంచి 140 సెంటీమీటర్ల వరకు పెరుగుతాయి. ఇవి దాదాపు 27 నుంచి 40 సంవత్సరాల వరకు బతకగలవు. ఇవి చేసే హీ హా అనే శబ్దం చాలా ప్రత్యేకమైనది. గాడిదలు బాగా ఎక్కువ శబ్దం చేసే జంతువుల్లో ఒకటి. యంత్రాలు లేని రోజుల్లో గాడిదలను ప్రయాణించడానికి, బరువులు మోయడానికి ఉపయోగించేవారు. పొలం పనులకు, బండ్లు లాగడానికి, నీళ్లు తీసుకురావడానికి, ఇటుకలు లాంటి నిర్మాణ సామాగ్రిని ఒక చోటు నుంచి ఇంకో చోటుకు తరలించడానికి ఇవి చాలా ఉపయోగపడేవి. రోమన్లు గాడిద పాలను మందుగా వాడేవారు. ఇంగ్లాండ్‌లో కొన్ని ప్రాంతాల్లో అయితే చిన్న పిల్లలకు తల్లి పాల బదులుగా గాడిద పాలను ఇచ్చేవారు. గాడిద తన ముందున్న నేలను వెనకున్న బరువును సరిగ్గా చూసుకొని తాను కింద పడకుండా బ్యాలెన్స్ చేసుకుంటుంది. ఇవి చాలా బలంగా ఉంటాయి. మన దేశంలో చేసిన ఒక పరిశోధన ప్రకారం గాడిదలు తమ బరువు కంటే రెండు రెట్లు ఎక్కువ బరువును కూడా మోయగలవు. బండ్లు లాగడంలో కూడా ఇవి చాలా బాగా ఆరితేరినవి. గాడిద పాలు పోషకాలు కలిగి ఉంటాయి. ఆరోగ్యానికి కూడా మంచిది. కొన్ని రోగాలను తగ్గించడంలో కూడా సహాయపడతాయి. అందుకే వాటిని ఎక్కువ ధరకు అమ్ముతారు. గాడిదలు మనకు ఓర్పు, శాంతి, క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం వంటి విలువలను నేర్పిస్తాయి.

# ఈ 10 వస్తువులు ఇతరులకు అస్సలు ఇవ్వకండి.. ఇస్తే ఏమౌతుందో తెలుసా..?

మన జీవితంలో కొన్ని వస్తువులు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. ఇవి శక్తిని, అదృష్టాన్ని సూచిస్తాయి. అలాంటి వస్తువులను వేరొకరికి ఇవ్వడం వల్ల ఆ శక్తి మన నుండి పోతుందని నమ్మకం ఉంది. ఇది సంప్రదాయం మాత్రమే కాదు.. అనుభవంతో కూడిన జీవన జ్ఞానం. ఇప్పుడు అలాంటి 10 ముఖ్యమైన వస్తువుల గురించి తెలుసుకుందాం.

సింధూరం

సింధూరం ఒక వివాహిత స్త్రీకి గుర్తు. ఇది ఆమె సంసారానికి రక్షణగా భావించబడుతుంది. సింధూరాన్ని వేరొకరికి ఇవ్వడం వల్ల ఆమె వైవాహిక జీవితంలో కలహాలు లేదా దురదృష్టం వచ్చేందుకు అవకాశం ఉందని నమ్మకం ఉంది.

**మిగిలిపోయిన ఆహారం**

తినకుండా మిగిలిన ఆహారాన్ని వేరొకరికి ఇవ్వడం అనాగరికంగా భావించబడుతుంది. ఇది ఆరోగ్య సమస్యలతో పాటు ప్రతికూల శక్తులు ఇంట్లోకి రావడానికి కారణమవుతుందని చెప్పబడుతుంది.

**చీపుర్లు, శుభ్రత వస్తువులు**

చీపురును లక్ష్మిని సూచించే వస్తువుగా పరిగణిస్తారు. దానిని వేరొకరికి ఇవ్వడం డబ్బు నష్టానికి దారి తీస్తుంది. అలాగే ఇంట్లో శాంతి తగ్గిపోవచ్చు.

**చిరిగిన బట్టలు**

వాడిన, పాడైపోయిన బట్టలను ఇతరులకు ఇవ్వడం మంచిది కాదు. ముఖ్యంగా లోదుస్తులు, నైట్ డ్రెస్ వంటివి పూర్తిగా వ్యక్తిగతమైనవి. ఇవి ఇవ్వడం వల్ల మన శక్తి బదిలీ అవుతుందని నమ్మకం ఉంది.

**వాచ్, కర్చీఫ్**

వాచ్ సమయాన్ని తెలియజేస్తుంది. దాన్ని వేరే వాళ్లకు ఇస్తే మన జీవిత గమనంలో మార్పులు వస్తాయని నమ్ముతారు. కర్చీఫ్ మనలోని బాధలు, సంతోషాలను సూచిస్తుంది. వీటిని ఇతరులకు ఇవ్వడం వల్ల బంధాలు బలహీనపడే అవకాశం ఉందని భావిస్తారు.

**బూట్లు, చెప్పులు, కాలి మెట్టలు**

బూట్లు, చెప్పులు అపవిత్రంగా భావిస్తారు. ఇవి పంచడం శుభకరం కాదు. అలాగే కాలి మెట్టలు స్త్రీకి గృహస్త జీవితం గుర్తు. ఇవి పంచడం చెడ్డ ఫలితాలకు దారి తీయవచ్చు.

**గాజులుజి**

గాజులు కూడా ఒక వివాహిత జీవితంలో శక్తికి సంకేతం. విరిగిన గాజులను వేరొకరికి ఇవ్వడం వల్ల దాంపత్య సంబంధాలలో విభేదాలు రావచ్చు.

**నవజాత శిశువు బట్టలు**

పుట్టిన బిడ్డ బట్టలు చాలా పవిత్రంగా భావిస్తారు. ఇవి సున్నితమైన శక్తిని కలిగి ఉంటాయి. వీటిని వేరొకరికి ఇవ్వడం వల్ల ఆ శిశువు ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది.



**వివాహ దుస్తులు**

పెళ్లి వేళ ధరించే దుస్తులు జీవితంలో ఎంతో ముఖ్యమైనవి. ఇవి శుభ శక్తిని కలిగి ఉంటాయని నమ్మకం. ఇవి పంచడం వల్ల ఆ శక్తి ఇతరులకు బదిలీ అయ్యే అవకాశం ఉంది.

**మంగళసూత్రం**

మంగళసూత్రం ఒక మహిళకు వివాహ బంధాన్ని సూచించే పవిత్ర చిహ్నం. ఇది ఆమె జీవితంలో భద్రత, శాంతి, ఆనందానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ మంగళసూత్రాన్ని ఇతరులకు ఇవ్వడం అశుభంగా పరిగణించబడుతుంది. ఇది దాంపత్య జీవితంలో కలతలు తెచ్చే అవకాశం ఉంది. ఇలాంటి విషయాల్లో జాగ్రత్త వహించడం వల్ల మన జీవితంలో శాంతి, ఆనందం నిలుస్తాయి.

# ఈ మూడు తప్పులను వదిలితేనే మనిషికి మోక్షం దొరుకుతుందట..!



శ్రీమద్ భగవద్గీతను కేవలం మత గ్రంథంగా కాదు.. మన జీవన విధానాన్ని మార్గనిర్దేశం చేసే అమూల్య గ్రంథంగా కూడా పరిగణిస్తారు. ఇందులో శ్రీకృష్ణుడు ఇచ్చిన బోధనలు ఈనాటి జీవితానికి కూడా అత్యంత ప్రాముఖ్యంగా వర్తిస్తాయి. గీతలో ఆయన మూడు ముఖ్యమైన దోషాలను పేర్కొన్నారు. ఇవి మన ఆత్మబలాన్ని తగ్గించి.. మనల్ని నరక మార్గంలోకి నడిపించే ప్రమాదం ఉందని చెప్పారు. భగవద్గీతలో కామం, కోపం, దురాశ అనే మూడు దోషాలు మనిషిని దిగజార్చే ద్వారాలుగా పేర్కొనబడ్డాయి. వీటి గురించి భగవద్గీత శ్లోకం (అధ్యాయం 16, శ్లోకం 21) ఇలా చెబుతుంది

**త్రివిధం నరకస్యేదం ద్వారం**

**నాశనమాత్మనః**

కామః క్రోధస్త లోభస్తస్మాదేతత్రయం త్యజేత్

అంటే ఈ మూడు దోషాలు (కామం, కోపం, దురాశ) నరకానికి తెరవబడే ద్వారాలే. కాబట్టి వీటిని వెంటనే వదిలేయాలి.

**కామం**

కామం అంటే సాధారణ కోరికలు ఎక్కువై, వాటిని ఎలాగైనా తీర్చుకోవాలనే బలమైన ఆలోచన కలగడం. ఈ కోరిక నెరవేరకపోతే మనసు లోతుల్లో అసంతృప్తి పెరుగుతుంది. ఆ అసంతృప్తి నుంచి మనిషి ఆత్మవిశ్వాసం కోల్పోతాడు. ఎప్పటికీ తీరని కోరికలు మనిషిని స్వార్థంతో నడిపిస్తాయి. స్వార్థం వల్ల ఇతరులకు హాని చేసే దిశగా అడుగులు వేస్తాడు. ఈ విధంగా కామం ఆత్మను కలుషితం చేస్తుంది.

**కోపం**

కోపం అనేది అంతరంగాన్ని కాల్చే అగ్ని. ఇది మొదట మనలోనే నాశనాన్ని ప్రారంభిస్తుంది. కోపంలో ఉన్న మనిషి సరైన నిర్ణయం తీసుకోలేడు. అతనికి నిజం, తప్పు మధ్య తేడా స్పష్టంగా కనిపించదు. కోపం వల్ల మన మాటల్లో కఠినత్వం, ద్వేషం పెరుగుతుంది. ఇది మన ఆధ్యాత్మిక జీవనంలో క్షీణతకు కారణమవుతుంది.

**దురాశజి**

దురాశతో ఉండే వ్యక్తికి ధనం ఎంత ఉన్నా సరిపోదు. అతనికి ఎప్పటికీ తృప్తి ఉండదు. ఇతరుల కంటే ధనం ఎక్కువగా కావాలని కోరుకుంటాడు. కొన్ని సందర్భాల్లో ధనం కోసం ధార్మిక పరిమితుల్ని దాటి పోతాడు. ఇది నెమ్మదిగా అతన్ని తప్పుడు మార్గాల్లోకి నడిపిస్తుంది. దురాశ వల్ల అతను పాపానికి లోనవుతాడు. శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పింది ఏంటంటే.. ఈ మూడు దోషాలను పూర్తిగా వదిలినపుడు మాత్రమే మనిషి మోక్షానికి చేరుకోగలడు. కామం, కోపం, దురాశను నియంత్రించడమే ఆత్మరక్షణకు మొదటి అడుగు. వీటిని నియంత్రించడం ద్వారా శాంతిని, లోతైన ఆనందాన్ని పొందవచ్చు. మన జీవితంలో భగవద్గీత బోధనలు పాటించడమే మన ఆత్మ అభివృద్ధికి సహాయపడుతుంది. ఈ మూడు దోషాల్ని పూర్తిగా వదిలి, ఆత్మ నియంత్రణతో జీవించాలంటే చక్కటి ఆలోచనలు, మంచి చర్యలు అవసరం. మనం ఈ మార్గంలో నడిచినప్పుడు జీవితం మంచి దిశలో నడుస్తుంది.

# దోమల సమస్యతో ఇబ్బంది పడుతున్నారా.. ఈ మొక్కలతో చెక్ పెట్టవచ్చు అని తెలుసా..

ఏ సీజన్‌లో నైనా దోమల బెడద తప్పని సరి. ఈ దోమలు డెంగ్యూతో సహా ఇతర వ్యాధులను త్వరగా వ్యాపింపజేస్తాయి. దీంతో ఈ దోమల నుంచి రక్షించుకోవడానికి ఇంటి కిటికీలకు మేస్ లు వేసుకుంటారు. ఇంట్లో సాయత్రం అయితే చాలు గుడ్ నైట్ వంటి వాటిని ఉపయోగిస్తారు. అయితే దోమలు ఇంట్లో అడుగు పెట్టకుండా కొన్ని రకాల మొక్కలు పెంచుకోవచ్చు అని తెలుసా.. మీ ఇంటి చుట్టూ ఈ మొక్కలను నాటడం ద్వారా సహజంగా దోమలను వదిలించుకోవచ్చు. వర్షాకాలంలోనే కాదు..ప్రతి సీజన్‌లోనూ దోమల బెడద ఉంటుంది. ముఖ్యంగా సాయంత్రం వేళల అయితే చాలు దోమలు ఇళ్లలోకి ప్రవేశిస్తాయి. అవికుడితే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులబారిన పడాల్సి ఉంటుంది. ఇంట్లోకి వచ్చే ఈ దోమలను నియంత్రించడానికి కొంతమంది కాయిల్స్ , స్ప్రేలను కూడా ఉపయోగిస్తారు. అయితే ఈ రసాయనాలతో నిండిన ఉత్పత్తులు మన ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. కనుక ఇంట్లో కొన్ని రకాల మొక్కలను పెంచుకోవడం వలన దోమల సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది . ఆ మొక్కలు ఏమిటో తెలుసుకుందాం..

**దోమలను వదిలించుకోవడానికి ఇంట్లో ఏ మొక్కలు పెంచాలంటే**

తులసి మొక్క: మీ ఇంటి చుట్టూ తులసి మొక్కలను పెంచుకోవడం వలన దోమల బెడద నుండి బయటపడవచ్చు. తులసి మొక్కకు ఆధ్యాత్మిక పరంగా ప్రాముఖ్యత కలిగినా దీనిలో అనేక ఔషధ గుణాలున్నాయి. తులసి మొక్క ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. అంతే కాదు తులసి మొక్క స్వచ్ఛమైన గాలిని కూడా ఇస్తుంది. దోమల ప్రమాదాల నుంచి కూడా మనల్ని రక్షిస్తాయి.

**ఇంట్లో ఎరుపురంగు పువ్వుల మొక్కలు పెంచడానికి వాస్తు నియమాలున్నాయి**



బంతి పువ్వుల మొక్కలు: బంతి పువ్వుల మొక్కలు , పువ్వులు చూడటానికి చాలా ఆకర్షణీయంగా ఉంటాయి. వీటిని ఇంట్లో పెంచుకోవడం వలన ఇంటి అందాన్ని పెంచడమే కాకుండా, దోమల బెడదను కూడా నియంత్రిస్తుంది. అవును దోమలు బంతి పువ్వుల వాసనను ఇష్టపడవు . టికి దూరంగా ఉండాలని కోరుకుంటాయి. అందువల్ల ఈ మొక్కలను మీ ఇంటి దగ్గర పెంచుకోవడం వల్ల దోమలను సులభంగా వదిలించుకోవచ్చు. రోజ్మేరీ మొక్క: రోజ్మేరీ మొక్కలను సహజ దోమల నివారిణిగా పరిగణిస్తారు. దోమలు వీటి ఘాటు వాసనను ఇష్టపడవు. కనుక ఈ మొక్కలను ఇంటి చుట్టూ పెంచుకోవడం వలన మీరు దోమల బెడద నుండి సులభంగా బయటపడవచ్చు. నిమ్మ గడ్డి: దోమలను తరిమికొట్టడంలో నిమ్మ గడ్డి కూడా చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. అవును, దోమలకు ఈ మొక్క వాసన నచ్చదు. దాని వాసన దోమలను చికాకుపెడుతుంది. కనుక ఈ మొక్కను మీ ఇంటి ముందు లేదా మీ బాల్కనీలో పెంచుకుంటే మీరు దోమల ముప్పును తగ్గించవచ్చు. పుదీనా మొక్క: పుదీనా ఆకులు అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. అదేవిధంగా ఈ పుదీనా మొక్కలను ఇంట్లో పెంచుకుంటే దోమల బెడద నుంచి కూడా బయటపడవచ్చు. ఈ మొక్క సువాసన దోమలు, కీటకాలు , సాలెపురుగులను దూరంగా ఉంచుతుంది. మీకు కావాలంటే ఇంట్లో పుదీనా నూనెను కూడా స్ప్రే చేసుకోవచ్చు. లావెండర్ మొక్క: లావెండర్ ముఖ్యమైన నూనె మానసిక ఆరోగ్యానికి చాలా మంచిదని భావిస్తారు. అదేవిధంగా లావెండర్ మొక్క సువాసన కూడా దోమలను తరిమికొట్టడంలో సహాయపడుతుంది. మీ ఇంటి ప్రాంగణంలో, బాల్కనీలో లేదా కిటికీ దగ్గర లావెండర్ మొక్కను ఉంచడం ద్వారా దోమలు మీ ఇంట్లోకి రాకుండా నిరోధించవచ్చు.

# మలబద్ధకం సమస్యతో ఇబ్బంది పడుతున్నారా.. ఆయుర్వేదంలో బెస్ట్ మెడిసిన్ ఉందని తెలుసా..



ప్రస్తుతం చాలా మంది మలబద్ధకంతో బాధపడుతున్నారు. చెడు జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా మలబద్ధకం ప్రజలను ఇబ్బంది పెడుతుంది. ఒకసారి మలబద్ధకం బారిన పడితే అది ఎక్కువ కాలం తగ్గదు. మలబద్ధకం విషయంలో.. కొన్ని ఆయుర్వేద మందులను తీసుకోవచ్చు. వీటిని ఉపయోగించడం వలన మలబద్ధక సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ప్రస్తుతం ఎక్కువ మంది ప్రజలు చెడు జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా మలబద్ధకంతో బాధపడుతున్నారు. కడుపు శుభ్రం కాకపోతే రోజంతా నీరసం, సోమరితనం, చిరాకు ఉంటాయి. మలబద్ధకం వల్ల అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా ఉంది. దీనితో మలబద్ధకంతో బాధపడేవారు తరచుగా వైద్య చికిత్స తీసుకుంటున్నారు. మందు తీసుకున్న సమయంలో ఈ సమస్య కొంతవరకు తగ్గుతుంది. మందులు ఆపివేసినప్పుడు మళ్ళీ మొదలవుతుంది. అయితే ఈ మలబద్ధకం సమస్యకు బెస్ట్ సొల్యూషన్ ఆయుర్వేదం అని నిపుణులు చెబుతున్నారు. ఎవరైనా మలబద్ధకంతో బాధపడుతుంటే ఈ ఆయుర్వేద మందులు తీసుకోవచ్చు. మలబద్ధకం ఒక తీవ్రమైన సమస్య. అయితే ఎక్కువ మందికి ఈ సమస్య తప్పుడు ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా వస్తుంది. ఆలస్యంగా నిద్రపోవడం, ఆలస్యంగా మేల్కొనడం ఈ సమస్యకు మూల కారణం. మలబద్ధకంలో అనేక రకాలు ఉన్నాయి. సాధారణంగా మనకు దానిలో ఒక రకం మాత్రమే తెలుసు. టాయిలెట్ నుంచి వచ్చిన తర్వాత కూడా కడుపు శుభ్రంగా లేదు. ఒకటి కంటే ఎక్కువసార్లు ఫ్రెష్ అప్ అవ్వాల్సి ఉన్నా%ొ% టాయిలెట్‌లో ఎక్కువ సమయం గడపడం కూడా మలబద్ధకానికి సంకేతం. ఇలాంటి ఆరోగ్య సమస్యకు చక్కటి పరిష్కరం ఆయుర్వేద మేదిసిన్స్. అవి మలబద్దకం సమస్యకు చక్కటి ఉపశమనం కలిగిస్తాయి.

**ఆయుర్వేద వైద్యం**

ఎలాంటి మలబద్ధకం నుంచి అయినా ఉపశమనం పొందడానికైనా ఆయుర్వేద మందులను తీసుకోవచ్చు. వీటిలో త్రిఫల, ఇసబ్‌గోల్, అలోవెరా జ్యూస్, అభయారిష్ట కూడా ఉన్నాయి. త్రిఫల చూర్ణంని ఉసిరి, కరక్కాయ, తానికాయల వంటి మూలికల మిశ్రమం. ఇసబ్‌గోల్ ఒక సహజ ఫైబర్ మూలం. ఇది జీర్ణ ప్రక్రియ సజావుగా పనిచేయడానికి సహాయపడుతుంది. కలబంద రసంలో ఫైబర్, ఎంజైములు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అభయారిష్ట దీర్ఘకాలిక మలబద్ధకం చికిత్సకు ఉపయోగిస్తారు.

**రానున్న 25 ఏళ్లలో 44 కోట్ల మంది ఈ వ్యాధిన పడే ఛాన్స్..**

దాబా స్టైల్‌లో కాజు పనీర్ కర్రీని ఇంట్లోనే చేసుకోండి.. రెసిపీ

ఇంట్లో ఎరుపురంగు పువ్వుల మొక్కలు పెంచడానికి వాస్తు నియమాలున్నాయి

స్త్రీ, పురుషులలో కుడి కన్ను అదిరితే శుభమా? అశుభమా.. తెలుసుకోండి

**ఈ మందు ఎలా తీసుకోవాలి**

రాత్రి సమయంలో ఒక చెంచా త్రిఫల పొడిని గోరువెచ్చని నీటితో కలిపి తీసుకోవడం వల్ల మలబద్ధకం తగ్గుతుంది. ఇసాబ్‌గోల్‌ను రాత్రిపూట గోరువెచ్చని నీరు లేదా పాలతో కలిపి ఒకటి లేదా అర టీస్పూన్ కూడా తీసుకోవచ్చు. ఉదయం పరగడుపున కలబంద రసం తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. అభ్యరిష్టను డాక్టర్ సలహా మేరకు తీసుకోవాలి. దీనితో పాటు, క్యారెట్, బీట్‌రూట్, సొరకాయ, దానిమ్మ , ఆపిల్ మిశ్రమ రసం తాగడం వల్ల కూడా మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. దీన్ని రోజులో ఎప్పుడైనా తీసుకోవచ్చు, అయితే ఉదయం తీసుకోవడం మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.

# మారిన అలవాట్లు, జీవన శైలితో పొంచి ఉన్న ముప్పు.. రానున్న 25 ఏళ్లలో 44 కోట్ల మంది ఈ వ్యాధిన పడే ఛాన్స్



చెడు జీవనశైలి కారణంగా.. దేశంలో ఒక వ్యాధి చాలా వేగంగా వ్యాపిస్తోంది. దీనిని ఇప్పుడు ఆపకపోతే రానున్న రెండు దశాబ్దాలలో దేశ పౌరులలో మూడింట ఒక వంతు మంది ఈ వ్యాధికి బలైపోవచ్చు. ఇది కేవలం ఒక వ్యాధి మాత్రమే కాదు.. అనేక వ్యాధులకు తల్లి కూడా. నిపుణులు ఈ వ్యాధిని సునామీ లాంటిదని అభివర్ణించారు. ఈ వ్యాధిని ఇప్పుడే నియంత్రించకపోతే.. భవిష్యత్తులో దేశ ఆరోగ్య నిర్మాణం, ఆర్థిక ఉత్పాదకత తీవ్రంగా ప్రభావితమవుతాయని హెచ్చరిస్తున్నారు. భారతదేశంలో ఒక వ్యాధి చాలా వేగంగా వ్యాపిస్తోంది. మారిన జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా.. పిల్లలు కూడా దీనికి బలైపోతున్నారు. ఈ వ్యాధి కారణంగా అనేక ఇతర తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ వ్యాధి సునామీగా మారి రాబోయే 25 సంవత్సరాలలో భారతదేశాన్ని తాకవచ్చు. భారతదేశంలో నివసిస్తున్న 35 శాతం కంటే ఎక్కువ మంది ఈ వ్యాధికి బలైపోయే అవకాశం ఉంది. ఈ వ్యాధి ఏమిటి? ఇది ఎందుకు అంత వేగంగా వ్యాపిస్తోంది? ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే ఏం చేయాలి? నిపుణుల సలహా ఏమిటో తెలుసుకుందాం.. ఈ వ్యాధి అనేక ఇతర వ్యాధులకు మూలకారణంగా చెప్పబడింది. ఈ వ్యాధి టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బులు, కొవ్వు కాలేయం, హార్మోన్ల రుగ్మతలు, పిల్లలను కనలేకపోవడం, కొన్ని క్యాన్సర్లు వంటి వ్యాధుల పెరుగుదలకు నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. ఈ వ్యాధి దేశంలో ఒక సంక్షోభంగా మారుతోంది. ఈ వ్యాధికి ప్రధాన కారణం చెడు జీవనశైలి, మారిన దినచర్య, ఆహారపు అలవాట్లు. ఈ వ్యాధి పిల్లలను కూడా ప్రభావితం చేస్తుంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com